

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
17-12-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 317, పేజీలు : 10+4 వెల : 8.00

కేరళలో మళ్లీ పెరుగుతున్న కరోనా 5లో

భద్రతా వైఫల్యం కేసు: ఆరోనిందితుడు అరెస్టు

## వ్యవసాయ మహిళా కూలీల ఆరోగ్యానికి ప్రత్యేక చర్యలు

### ●కేన్సర్ బాధితులకు అపరిమిత వైద్య సేవలు ●మహిళల్లో రక్తహీనత నివారణ కార్యక్రమం ●ప్రతి గ్రామంలో 'విలేజ్ క్లినిక్'లు: సిఎం జగన్



**విజయవాడ, డిసెంబరు16, ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయకూలీ మహిళల ఆరోగ్యం కోసం ప్రత్యేక శ్రద్ధను తీసుకుంటున్నట్లు సిఎం జగన్ తెలిపారు. ఆ దిశలో అమలు చేస్తున్న ప్రతి కార్యక్రమం ప్రయోజనాలు వారికి అందాలని అధికార యంత్రాంగానికి సిఎం జగన్ కీలకాదేశాలు జారీ చేసారు.స్త్రీలల్లో,శిశువుల్లో ఉన్న కీలక ఆరోగ్యసమస్యలను పరిష్కరించే దిశలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. గ్రామాల్లో వ్యవసాయ మహిళా కార్మికుల ఆరోగ్య సమస్యలను గుర్తించి అందుకు తగినట్లు వైద్యం సహాయక చర్యలను అందించేందుకు సిఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగా చర్యలు చేపట్టింది. వీరిలో కేన్సర్ వంటి సమస్యలున్న వారిని గుర్తించడానికి గ్రామ స్థాయి నుంచే స్క్రినింగ్ పరీక్షలను అందుబాటులోకి తెస్తోంది.వారికి పరిమిత లేకుండా ఉచితసేవలు అందిస్తోంది.ప్రస్తుతం ఆరోగ్యశ్రీ పరిధిలో అందరికి రూ.25లక్షల వరకు ఉచిత సేవలు అందించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.ఈ క్రమంలో అంతకు మించిన వైద్యసేవలను అందించాలన్న లక్ష్యం ప్రభుత్వానిది.ఇప్పటికే క్యాన్సరును గుర్తించిన వారికి రూ.27లక్షల వరకు వైద్యసేవలను ప్రభుత్వం అందించిన పరిస్థితులున్నాయి. ఉచిత వైద్యసేవలకు పరిమితిని పెంచినప్పటికి అంతకు మించి కేన్సర్ వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం వైద్యసేవలు ఉచితంగా అందిస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయరంగంలోను, పాడిరంగంలోను మహిళల పాత్ర కీలకంగా ఉంటుంది.

ఆరోగ్యపరంగా గమనించినప్పుడు వ్యవసాయ కార్మిక మహిళల్లో అనారోగ్య సమస్యలను గుర్తించారు. వారిని దృష్టిలో ఉంచుకుని సిఎం జగన్ ప్రతి గ్రామంలో విలేజీ క్లినిక్‌లను అందుబాటులోకి తీసుకుని వచ్చారు.వారికి పోలిక్‌యాసిడ్‌తో కూడిన మందులు అందజేస్తున్నారు.ఆరోగ్యకార్యకర్తలు ప్రతి ఇంటికి విధిగా వెళ్లి వైద్యసేవలు పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈ అంశానికి సంబంధించి గ్రామీణ వైద్యసేవలు, మహిళలకు అందుతున్న వైద్య సర్వీసులు ఆరోగ్య పరీక్షలపై ఎప్పటి కప్పుడు తాజాగా నివేదికలను రూపొందించాలన్నారు,గత నివేదికల నాటికి,నేటి పరిస్థితులపై అవగాహన ఉండాలన్నారు.ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో స్త్రీల్లో అత్యధికంగా కన్పించే రక్తహీనత పరిస్థితిని అధిగమించేందుకు చర్యలు చేపట్టింది.ఏడాదిలోగా రక్తహీనత అనే సమస్య ఉండకూడదని సిఎం జగన్మోహనరెడ్డి అధికారుల గడువును నిర్దేశిస్తూ కీలకాదేశాలు జారీ చేసారు.స్త్రీల్లో రక్తహీనత్తో పాటుగా ఎక్కవగానే కన్పిస్తున్న సర్వేకల్ కేన్సర్ నియంత్రణకు అన్ని విధాలుగా ≫2


ఆందోళన చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

## ప్రభుత్వంతో అంగన్‌వాడీల చర్చలు విఫలం

**విజయవాడ,డిసెంబరు 16,ప్రభాతవార్తప్రతినిధి:** కనీస వేతనం కోసం అంగన్‌వాడీ కార్యకర్తలు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఆందోళన శనివారం అయిదువ రోజు కొనసాగింది. అంగన్‌వాడీ కార్యకర్తల సంఘాల నాయకులతో ప్రభుత్వ మంత్రివర్గ ఉప సంఘం మరో పర్యాయం చర్చలు నిర్వహించింది. ఈ సందర్భంగా తమ వేతనాలు పెంచాలని, గ్రాట్యుటీపై అంగన్వాడీ నాయకులు తేల్చి చెప్పారు. ఎట్టి పరిస్థితుల్లోను వేతనాలను పెంచేది లేదని, సమీపంలో ఉన్న అంగన్‌వాడీలను

**కొనసాగుతున్న ఆందోళన**

ఒకే కేంద్రంగా విలీనం చేసి, కొత్తవారిని నియమించి నిర్వహిస్తామన్నారు. సమ్మె విరమించి విధుల్లో చేరాలని మంత్రుల బృందం స్పష్టం చేసింది. అంగన్‌వాడీలు సమ్మె విరమిస్తే సోమ, మంగళవారాల్లో మరో పర్యాయం చర్చలకు పిలుస్తుస్తామని,లేని పక్షంలో చర్చలు కుడా ఉండవని ప్రభుత్వం తెల్చిచెప్పింది. ≫2


శనివారం మీడియాతో మాట్లాడుతున్న మంత్రి అమర్‌నాథ్. చిత్రంలో మంత్రి ముత్యాలనాయుడు, వైవి సుబ్బారెడ్డి

## 2025 డిసెంబరుకు 'భోగాపురం' సిద్ధం

### వేగంగా సాగుతున్న పనులు

ఈ విమానాశ్రయం ఉత్తరాంధ్రకే తలమానికం

రూ. 4750 కోట్లతో నిర్మాణం

మీడియాతో మంత్రులు అమర్నాథ్, ముత్యాలనాయుడు, ఉత్తరాంధ్ర ఇన్‌చార్జి సుబ్బారెడ్డి

**విజయనగరం డిసెంబరు 16 ప్రభాతవార్త ప్రతినిధి :** భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఉత్తరాంధ్రకు తలమానికమని రాష్ట్ర ఐటి, పరిశ్రమలశాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి కృత నిశ్చయంతో ఉన్నారన్నారు. విజయనగరం జిల్లా ఇన్‌చార్జి మంత్రి బూడి ముత్యాలనాయుడు, ఉత్తరాంధ్ర నేతలు ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన శనివారం భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ నిర్మాణ పనులను పరిశీలించారు. రన్‌వే, టెర్మినల్, అప్రోచ్ రోడ్డు తదితర నిర్మాణ పనుల ప్రగతిపై జీఎంఆర్ ప్రతినిధులు మంత్రులకు వివరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మంత్రి గుడివాడ మాట్లాడుతూ విమానాశ్రయ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని 2025 డిసెంబరు నాటికి విమానాశ్రయం సిద్ధమవుతుందన్నారు. ఎయిర్‌పోర్టుకు భూమి పూజ చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి విమానాశ్రయాన్ని ప్రారంభిస్తారని స్పష్టం చేశారు. ఈ ఎయిర్‌పోర్టు నిర్మాణానికి సుమారు 2,203 ఎకరాలను జీఎంఆర్ సంస్థకు అప్పగించడం జరిగిందని 3.8 కిలోమీటర్ల రన్‌వేతో సుమారు 4,750 కోట్లతో నిర్మించడం జరుగుతుం ≫2

## అన్ని గ్రామాలలో 'సంకల్ప'యాత్రలు

### కేంద్ర పథకాలు లబ్ధిదారులకు అందడానికే ఈ కార్యక్రమం

### ప్రధాని మోడీ నాయకత్వంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు: కేంద్ర మంత్రి దేవుసిన్హ్ చౌహాన్


శనివారం కోడుమూరులో వికసిత భారత్ సంకల్పయాత్రలో పాల్గొన్న కేంద్రమంత్రి దేవుసిన్హ్ చౌహాన్

**కోడుమూరు,డిసెంబరు 16, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కేంద్ర కమ్యూనికేషన్ శాఖా మంత్రి దేవుసిన్హ్ చౌహాన్ అన్నారు. కోడుమూరులో భారీ స్థాయిలో నిర్వహించిన బిజెపి సంకల్ప యాత్రకు స్థానిక సర్పంచ్ భాగ్యరత్నకు పిలుపు లేక పోవడం గమనార్హం. దీంతో ఈ సమావేశంకు వచ్చిన సాక్షాత్ జాయింట్ కలెక్టర్ ఉన్నపటికీ తనకు ప్రొటోకాల్ కల్పించలేదని మండిపడ్డారు. శనివారం స్థానిక జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో నిర్వహించిన బిజెపి పార్టీ వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమంలో కేంద్ర మంత్రి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రిప్రసంగించారు. కేంద్ర ప్రభుత్వం అందించే పథకాలను వంద శాతం లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలనే సంకల్పంతోనే తాము ఈ పర్యటనలు చేపట్టామన్నారు. గత నెల 25వ తేది నుంచి ఈ నెల 26వ తేది వరకు అన్ని గ్రామ పంచాయితీలలో జరిగే విధంగా తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ద్వారా ప్రజలు మంచి లబ్దిచేకూరాలనే బిజెపి ప్రభుత్వ ధ్యేయమన్నారు. గ్రామాలలో ప్రతి ఇంటికి నీరు ,విద్యుత్,రోడ్ల వంటి మౌళిక సదుపాయాలు కల్పనతో పాటు ఆయుస్మాన్ భారత్ వంటి సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లబ్దిదారునికి అందే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య మాట్లాడుతూ జిల్లాలో 484 గ్రామ పంచాయితీల్లో నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం తగిన చర్యలు తీసుకుంటుందన్నారు. అయితే ఇప్పటి వరకు 149 గ్రామ పంచాయితీలో నిర్వహించి అర్హులైన లబ్దిదారులను గుర్తించి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్దిని అందజేయడం జరిగిందన్నారు. జన్ ఔషద దుఖాణాలు ఏర్పాటు చేయడంద్వారా పేదలకు నాణ్యమైన మందలు అందజేస్తున్నామన్నారు. ఇందులో భాగమే ఆయుస్మాన్ భారత్ పథకం ద్వారా 5 లక్షల మందికి ఆరోగ్య రక్ష భీమాను అందజేశామన్నారు. ఈ కార్య క్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి,జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ బెల్లం మహేశ్వరరెడ్డి,సిఈవో నాసర్‌రెడ్డి,కర్నూలు ఆర్డీవో హరిప్రసాద్,సిపివో హిమప్రభాకర్,డిపివో నగరాజునాయుడు, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.


శనివారం యలమంచిలి నియోజకవర్గంలో లోకేష్ యువగళం యాత్ర

## చెరకు రైతులను ఆదుకుంటాం

### ప్రజల ఆకాంక్షలు నెరవేరుస్తామని లోకేష్ హామీ

విశాఖ ఉమ్మడి జిల్లాలో సాగుతున్న 'యువగళం'

**విశాఖపట్నం, డిసెంబరు 16, ప్రభాతవార్త ప్రతినిధి:** సిఎం జగన్మోహన్ రెడ్డి అవినీతి, ఆరాచకపాలనలో బాధితులుగా మారిన ప్రజలకు నేనున్నానని భరోసా ఇచ్చేందుకు యువనేత లోకేష్ చేపట్టిన యువగళం జైత్రయాత్ర, విశాఖ ఉమ్మడి జిల్లాల్లో విజయవంతంగా ఎంతో ఉత్సాహంగా సాగుతోంది. శనివారం యలమంచలి, అనకాపల్లి నియోజకవర్గాల్లో లోకేష్ పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. యలమంచలి నియోజకవర్గం తిమ్మరాజుపేట క్యాంప్ స్థలం నుంచి 224 రోజు యువగళం పాదయాత్ర నారా లోకేష్ ప్రారంభించారు. నాయకులు అంచనాలకు తలకిందులు చేస్తూ భారీగా ప్రజలు తరలివచ్చారు. అనకాపల్లిలో జనప్రభంజనంగా మారిన యువగళం, యువనేత వేలాది మంది ప్రజలు, అభిమాన్లు, టిడిపి, జనసేన కార్యకర్తలు తరలి వచ్చారు. యలమంచలి నియోజకవర్గానికి చెందిన అరబుపాలెం బీసీలు కలిశారు. వారి సమస్యలను లోకేష్‌కు చెప్పుకున్నారు. నల్లబెల్లంపై ప్రభుత్వం ఆంక్షలు వేధించి, వ్యాపారులను వేధిస్తుండటంతో బెల్లం కొనుగోళ్లు తగ్గిపోయా యని రైతులు ఆవేదన వ్యక్తంచేశారు. టిడిపి ప్రభుత్వం రాగానే బెల్లం వ్యాపారులపై ఆంక్షలను తొలగించి స్వేచ్ఛగా విక్రయాలకు వెంటనే చర్యలు తీసుకుంటామని లోకేష్ హామీ ఇచ్చారు. అనంతరం ఆయన పాదయాత్ర అనకాపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలోకి ప్రవేశించింది. టిడిపి ఇన్‌ఛార్జి పీలా గోవింద్, జనసేన ఇన్‌ఛార్జి పరుచూరి భాస్కర్‌లు యువనేతకు స్వాగతం పలికారు. అనంతరం లోకేష్‌ను ప్రైవేటు టీచర్స్, లెక్చరర్స్ ఫెడరేషన్ ప్రతినిధులు, కాపు సంక్షేమ సంఘం ప్రతినిధులు, అనకాపల్లి చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు కలిసి వినతి పత్రాలు అందజేశారు. వారి సమస్యలు విని, టిడిపి ప్రభుత్వం ఏర్పడగానే సమస్యలు పరిష్కరిస్తానని భరోసా ఇచ్చారు. అనంతరం అనకాపల్లి నుంచి టిడిపిలోకి భారీగా ప్రజలు చేరారు. పార్టీలోకి సర్పంచ్ చంద్రశేఖర్, ఎంపిటీసీ అక్కిరెడ్డి వెంకటరమణ, పలు వార్డు మెంబర్లు కందువాకప్పి పార్టీలోకి లోకేష్ ఆహ్వానించారు.రానున్న ఎన్నికల్లో టిడిపిని అత్యధికమెజార్టీతో గెలిపించాలని లోకేష్ కోరారు. ఇదీ ఇలా ఉండగా, అనకాపల్లి రింగ్ రోడ్డులో లోకేష్‌ను బెల్లం రైతులు, వ్యాపారులు కలిసి తమ గోడును వినిపించారు. టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే ఆంక్షలు ఎత్తివేస్తామని రైతులు లోకేష్ హామీ ఇచ్చారు. డ్యామ్‌కు మరమ్మత్తులు చేయించి, గేట్లును బాగుచేయిస్తామని, ప్రకృతి విపత్తుల వల్ల నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకుంటామని, అన్నదాత పథకం కింద ప్రతి రైతుకు ఏడాదికి 20 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందిస్తామని లోకేష్ చెప్పారు.

## కారుణ్య నియామకానికి అన్న, అక్క అర్హులే

### జిఓను సవరించిన రాష్ట్ర ప్రభుత్వం

**కర్నూలు, డిసెంబరు 16, ప్రభాతవార్త :** అవివాహితుడైన ప్రభుత్వ ఉద్యోగి సర్వీసులో ఉన్న సమయంలో చనిపోతే మృతుని అన్న, తమ్ముడు మరియు అక్క, చెల్లెలు కారుణ్య నియామకం కింద ఉద్యోగం పొందేందుకు అర్హులని లోకాయుక్త జస్టిస్ పి.లక్ష్మణ్ రెడ్డి అభిప్రాయపడినారు. మృతుడి తమ్ముడు లేదా చెల్లెలు మాత్రమే అర్హులంటూ గతంలో ప్రభుత్వం జారీచేసిన జీవో సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధం అని స్పష్టం చేశారు. మృతుడి అన్నలేదా అక్కకూడా ఉద్యోగం పొందేందుకు అర్హులు అని లోకాయుక్త చైర్మన్ అభిప్రాయపడ్డారు. సదరు అభిప్రాయంతో ఏకీభవించిన ప్రభుత్వం జిఓలో తమ్ముడు (యంగర్ బ్రదర్), చెల్లెలు (యంగర్ సిస్టర్) అనే పదాలను తొలగించి... ప్రభుత్వం తాజాగా జిఓలో మార్పులు చేసి, హోంశాఖ నివేదికను లోకాయుక్తకు సమర్పించినట్లు లోకాయుక్త రిజిస్ట్రార్ శుక్రవారం మీడియాకు తెలియజేశారు. లోకాయుక్త ఆదేశాలతో ఓ బాధిత కానిస్టేబుల్ కుటుంబానికి న్యాయం జరిగింది. వివరాలలోకి వెళ్తే... తన చిన్నకుమారుడు ఎస్. మహేష్ పోలీసు శాఖలోని గ్రేహౌండ్స్ విభాగంలో పనిచేస్తున్న సమయంలో చనిపోయారని, కారుణ్య నియామకం క్రింద తన పెద్ద కుమారుడు ఎస్. అప్పలరాజుకు ఉద్యోగం ఇవ్వాలని కోరినా అధికారుల స్పందన లేదని, విశాఖపట్నం జిల్లా కొయ్యూర్యు ప్రాంతానికి చెందిన సోమల కాంతమ్మ 2021వ సంవత్సరంలో లోకాయుక్తలో ఫిర్యాదు దాఖలు చేసినది. అయితే జీవో 612 ప్రకారం అవివాహితుడైన పెద్ద కుమారుడు చనిపోయినప్పుడు చిన్న కుమారుడు లేదా కుమార్తెకు ఉద్యోగం ఇవ్వాల్సి ఉంటుందని హోం శాఖ ఉన్నతాధికారులు లోకాయుక్తవారికి నివేధించారు. అయితే లోకాయుక్త... మానవతా ధ్రుక్పథంతో పరిశీలించి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు.



డిజిపి చేతుల మీదుగా డిజిపి డిస్క్ అవార్డును అందుకున్న సిపి క్రాంతిరాణా టాటా

## సిపికి డిజిపి డిస్క్ అవార్డు

### రెండోసారి అందుకున్న వైనం

**విజయవాడ క్రైం,డిసెంబరు 16,ప్రభాతవార్త:** వరుసగా రెండవ సారి విజయవాడ పోలీస్ కమిషనర్ క్రాంతి రాణా టాటా డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డి చేతుల మీదుగా డిజిపి డిస్క్ అవార్డును స్వీకరించారు. ఎన్టీఆర్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో కన్విక్షన్ బేస్ట్ పోలీసింగ్ విధానం,నగరంలో,దసరా,దీపావళి,బందోబస్తులు,నేరాలకట్టడికి ప్రత్యేక చర్యలు, మహిళలు,చిన్న పిల్లలపై నేరాలకు పాల్పడే వారిపైన కఠిన చర్యలు,సైబర్ నేరాలు, గంజాయి అక్రమ రవాణా అరికట్టడం,చెడు నడత కల్గిన వారిపై నగర బహిష్కరణలు, రోడ్డు ప్రమాదాల నియంత్రణ,ధర్నాలు,రాస్తారోకోలు తదితర అంశాలలో సిపి క్రాంతి రాణా టాటా ప్రతి ఒక్క అంశంపై తీసుకున్న ప్రత్యేక కార్యాచరణల వలన నగరంలో చోరీ కేసులు, కొట్లాట కేసులు, రోడ్డు ప్రమాదాలు, మహిళలపై జరుగు నేరాలు ఘణనీయంగా తగ్గాయి. నగరంలో చోరీ కేసులు త్వరగా ఛేధించి, చోరీ సొత్తును రికవరీ చేయడం,ఛేధించిన కేసుల్లో కన్విక్షన్ బేస్ట్ పోలీసింగ్ విధానం ద్వారా అధిక సంఖ్యలో శిక్షలు పడేలా చేయడం,రౌడీషీటర్లు,చెడు నడత కల్గిన వ్యక్తులపై నగర బహిష్కరణ,పిడి యాక్ట్‌లను అమలు చేయడంలో ఉక్కుపాదం మోపడం, చెడు నడత కల్గిన వారికి ప్రముఖులతో కౌన్సిలింగ్ ఏర్పాటు చేసి వారిని మంచి మార్గంలోకి తీసుకురావడంలో కీలకపాత్ర పోషించినందుకు గాను వివిధ విఐపి కార్యక్రమాలు, బందోబస్తులో ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ముందస్తు ప్రణాళికలను వేయడంలో కీలక పాత్ర వహించిన సిపి క్రాంతి రాణాటాటాను వరుసగా రెండవ సారి డిజిపి డిస్క్ అవార్డుతో రాష్ట్ర డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డి అభినందించారు. అంతేకాక ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమీషనరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న అధికారులైన డిసిపి విశాల్‌గున్ని,మోకా సత్తిబాబు,పశ్చిమ డివిజన్ ఎసిపి డాక్టక్ కె.హనుమంతరావు, ఉత్తర డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ సిహెచ్ రవికాంత్,సెంట్రల్ డివిజన్ ఎసిపి పి.భాస్కరరావు,దక్షిణ డివిజన్ ఎసిపి డాక్టర్ బి.రవికిరణ్,పటమట పోలీస్‌స్టేషన్ సిఐ కాశీ విశ్వనాథ్,ఒన్‌టౌన్ సిఐ సురేష్‌రెడ్డిలకు డిజిపి తన చేతుల మీదుగా డిజిపి డిస్క్ అవార్డును ప్రదానం చేశారు.

## అధ్యక్ష ఎన్నికల బరిలో స్వతంత్ర అభ్యర్థిగా పుతిన్ 5లో



శనివారం న్యూఢిల్లీలో ప్రధాని మోదీతో భేటీ అయిన ఒమన్ సుల్తాన్ హైతం బిన్ తారిక్

# అమెరికాను మించనున్న భారత్

## 2047 నాటికి అన్నిరంగాల్లో అగ్రస్థానం

### వికసిత్ భారత్ సంకల్పయాత్రలో కేంద్రమంత్రి మహేంద్రభాయ్

**రేణిగుంట, డిసెంబరు 16 ప్రభాతవార్త:** ప్రధాని మోడీ నాయకత్వంలో భారతదేశం 2047 సంవత్సరానికి అభివృద్ధిలో అమెరికాను దాటిపోతుందని కేంద్ర మహిళా శిశు సంక్షేమ సహాయ మంత్రి ముంజుపర మహేంద్రభాయ్ ధీమా వ్యక్తం చేశారు. రేణిగుంట పంచాయతీలో రైల్వే కల్యాణ మండపం వద్ద వికసిత భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమానికి విచ్చేసిన కేంద్ర సహాయమంత్రికి రాష్ట్ర బిజెపి కార్యదర్శి కోలా ఆనంద్‌కుమార్, రాష్ట్ర బిజెపి నాయకులు సామంచి శ్రీనివాసులు, జిల్లా బిజెపి అధ్యక్షుడు చంద్రప్ప, జిల్లా ప్రధాన కార్యదర్శి బీడీ బాలాజీ, సన్నారెడ్డి దయాకర్‌రెడ్డి, జిల్లా జాయింట్ కలెక్టర్ పెంచల కిషోర్, జిల్లా ఆరోగ్య వైద్యశాఖ అధికారి శ్రీహరి, తదితరులు ఘనంగా స్వాగతం పలికారు. కేంద్ర సహాయ మంత్రి వికసిత్ భారత్ సంకల్ప యాత్ర రథాన్నిజెండా ఊపి ప్రారంభించారు. వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ని సందర్శించారు. అనంతరం కళ్యాణ మండపం వేదికపై రేణిగుంట సర్పంచ్ నాగేషం అధ్యక్షతన జరిగిన సమావేశాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. సమావేశంలో సంకల్ప ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా కేంద్ర సహాయ మంత్రి మాట్లాడుతూ మోడీ నాయకత్వంలోనికేంద్ర ప్రభుత్వం దేశ ప్రజల సంక్షేమం కోసం ఎన్నో అభివృద్ధి పథకాలను అమలు చేస్తున్నదన్నారు. పేద ప్రజలకు వైద్య సేవలు అందించడానికి ఆయుష్మాన్ భవ కార్డులు కేంద్రం ఇస్తున్నదన్నారు. ఈ కార్డు వల్ల దేశంలో ఎక్కడైనా కార్డు ఉన్న వాళ్లు ఉచితంగా వైద్య సేవలు పొందవచ్చన్నారు. ప్రధాన మంత్రి జన ఔషధి కేంద్రాల ద్వారా తక్కువ ధరలకు మందులు లభిస్తాయన్నారు. ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ యోజన వల్ల దేశంలోని పేదలందరికి ఉచితంగా బియ్యం అందుతుందన్నారు. ఈ పథకాన్ని మరోఐదు సంవత్సరాలు కొనసాగిస్తామన్నారు. దీనదయాళ్ అంత్యోదయ యోజన ద్వారా చిన్న చిన్న ఉత్పత్తులు చేసే వారిని ప్రోత్సహిస్తున్నామన్నారు. ప్రధాన మంత్రి మాతృ వందన యోజన ద్వారా లబ్ధిదారులకు 5 వేలు, బేటీ బచావో, బేటీ పడావో కింద ఆడ పిల్లలను కాపాడడం, చదివించడం కోసం 6 వేలు ఇస్తున్నామన్నారు. ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన ద్వారా చేతి వృత్తులకు ప్రాధాన్యతనిచ్చి వారికి 15 రోజుల శిక్షణ తరువాత 15 వేలు విలువచేసే కిట్లు, మూడు లక్షల రూపాయల రుణాలను సమకూరుస్తున్నామన్నారు. ప్రధాన మంత్రి పోషణ అభియాన్ ద్వారా అర్హులకు పోషకాహారాన్ని సమకూరుస్తున్నామన్నారు. పీఎం స్వనిధి పథకం ద్వారా రుణాలు మంజూరు చేస్తున్నామన్నారు. 60 సంవత్సరాలు దాటిన తరువాత పింఛన్ ఇస్తున్నట్లు తెలిపారు. మోడీ నాయకత్వంలో దేశం 2047 సంవత్సరం నాటికి అభివృద్ధి విషయంలో అమెరికాను మించిపోతుందన్నారు. ఉపన్యా సానంతరం మంత్రి కర సేవకులు పగడాల జనార్ధన్, రుతు పర్ణయ్య, కృష్ణారెడ్డి, సంస్కృత ప్రదర్శనలు చేసిన విద్యారిథనులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ కమిషనర్ విజయకృష్ణన్, జడ్పీటీసీసంధ్యారాణి, ఎంపీటీసీ కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక చర్యలు

≫చర్యలు చేపట్టింది. పిల్లల ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. నవజాత శిశువుల మరణాన్ని నియంత్రించేందుకు చర్యలు చేపట్టింది. వారిలో అనారోగ్య సమస్యలకు ప్రధాన కారణంగా వున్న పౌష్టికాహారలోపాన్ని నియంత్రించేందుకు చర్యలుచేపట్టింది. ఈ దిశలో సీఎం జగన్మోహనరెడ్డి ఎప్పటికప్పుడు స్త్రీశిశు సంక్షేమశాఖ, వైద్య ఆరోగ్యశాఖను అప్రమత్తం చేస్తున్నారు. ఆరోగ్య వంతమైన మంచి సమాజాన్ని నిర్మించే క్రమంలో తల్లులు, వారి పిల్లలకు నిరంతరాయంగా పోషకాహారం అందిస్తున్నట్లు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. పిల్లలు, తల్లుల్లో ఆహారలేమి కారణంగా బలహీనత, రక్తహీనత వంటి అనారోగ్య సమస్యలున్నాయన్నారు. గర్భిణీల్లో 53%మందికి రక్తహీనతఉండని, తక్కువ బరువున్న పిల్లలు 31.9శాతం ఉన్నారన్నారు. 17.9శాతం మంది పిల్లలు ఎత్తుకు తగిన బరువులేరన్నారు. మరో 31శాతం మంది పిల్లలు బరువుకు తగిన ఎత్తులో లేరన్నారు. రాష్ట్రంలో పిల్లలు, తల్లుల ఎలాంటి అనారోగ్యకర పరిస్థితుల్లో వున్నారో గణాంకాలు, నివేదికలు చెప్పినా అప్పటి ప్రభుత్వాలు కనీసం స్పందించలేదన్నారు. ఇంట్లో తినడానికి తగిన పోషక విలువలతో కూడిన ఆహారంలేకపోతే, అది పిల్లలు మేదస్సు, ఎదుగుదలలో కనిపిస్తోందన్నారు. తల్లిదండ్రులకు తగ్గట్లుగా పిల్లలు ఎదుగదల లేకుండా ఉన్నారన్నారు. ఇవన్నీ తెలిసినా కూడా ఎవ్వరు పట్టించుకోలేదన్నారు. అందుకే మన ప్రభుత్వం ముందుకు అడుగు వేసిందన్నారు. ఆ దిశలోనే పిల్లలు, గర్భిణీలు, బాలింతల కోసం పథకాలను అమలులోకి తీసుకుని వచ్చిందన్నారు. వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం, వైఎస్సార్ సంపూర్ణ పోషణ ప్లస్ పథకాల ద్వారా దాదాపు 30.16లక్షల మంది అక్కచెల్లెమ్మలకు లబ్ది అన్నారు. మొత్తంగా ఏటా రూ.1863.11కోట్లు వ్యయంతో పౌష్టికాహారం సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. గతంలో బాలింతలు, చూలింతల విషయంలోగాని, నవజాత శిశువుల ఆరోగ్య విషయంలోగాని ఎటువంటి ప్రమాణాలు పాటించలేదన్నారు. ఆ ప్రభుత్వాలు అనుసరించిన విధానాలు కారణంగా బాలింతలు, చూలింతలు, నవజాత శిశువుల ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా, ప్రాణాంతక పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. తమ ప్రభుత్వం పిల్లలకు, తల్లులకు పౌష్టికాహారాన్ని అందించడాన్ని కీలక లక్ష్యంగా తీసుకుందన్నారు. రక్తహీనత, పౌష్టికాహార లోపంతో బాధపడుతున్న గర్భిణీలు, బాలింతలు 6 నుండి 72 నెలలలోపు పిల్లలకు పౌష్టికాహారం అందిస్తామని, చదువు, ఆరోపనల్లో బలహీనులుగా ఉండకూడదనే ఈ పథకాలు తీసుకువచ్చామన్నారు. గర్భిణీలు, బాలింతలకు నెలలో 25రోజులపాటు వేడిపాలు, అన్నం, పప్పు, కూరగాయలు, ఆకుకూరలు, గుడ్లు అందజేస్తారు. టేక్‌హోమ్ న్యూట్రిషన్ కిట్ క్రింద నెలకు 2కిలోల మల్టీగ్రెయిన్ ఆటా, అరకిలో వేరుశెనగ చిక్కీ, అరకిలో రాగి పిండి, అరకిలో బెల్లం, అరకిలో ఎండు ఖర్జూరం పంపిణీ చేయనున్నారు. ఒక్కో లబ్ధిదారులపైన నెలకు రు.1,100 చొప్పున మొత్తం రు.87.12కోట్లు ఖర్చుచేయనున్నారన్నారు. అంగన్‌వాడీల ద్వారా వారి కోసం నిర్దేశించిన సంపూర్ణ పోషణ, పోషణ+లను ద్వారా వారికి అందాల్సిన పోషకాహారం అందిస్తున్న విషయంలో అలసత్వం ఉండకూడదని తెలిపారు. రక్తహీనత(అనీమియా) సమస్యను గుర్తించిన స్త్రీలకు కచ్చితంగా ఆరోగ్య కార్యకర్తల పర్యవేక్షణ ఉండాలని సూచించారు.

# 700 కోట్ల విలువైన డ్రగ్స్ స్వాధీనం

**న్యూఢిల్లీ, డిసెంబరు 16:** పంజాబ్‌లోని తరన్‌తరన్‌జిల్లాకు చెందిన డ్రగ్స్ స్మగ్లర్ అమృత్‌పాల్‌సింగ్‌ను ఎన్ఐఎ అధికారులు అరెస్టుచేసారు. భారత్ పాకిస్తాన్ సరిహద్దుల్లోని అట్టారి వాఘా సరిహద్దులనుంచి డ్రగ్స్ స్మగ్లింగ్‌కు పాల్పడుతున్నట్లు తేలింది. అంతేకాకుండా నగదుచెలామణీని కూడా హవాలా మార్గంలో చేస్తున్నట్లు తేలింది. కస్టమ్స్ విభాగం అధికారులు మొత్తం 102.78 కిలోల హెరాయిన్‌ను స్వాధీనం చేసుకుంది. వీటి విలువ మార్కెట్‌లో 700 కోట్లు ఉంటుందని వెల్లడించారు. ఏప్రిల్‌నెల 24,26 తేదీల్లో తమకు అందిన సమాచారాన్ని అనుసరించి కస్టమ్స్ అధికారులు భారీగా స్వాధీనం చేసుకున్నారు. అమృతసర్‌లోని అట్టారి చెక్‌పోస్టు ద్వారా ఆఫ్ఘనిస్తాన్‌నుంచి ఈ డ్రగ్స్ సరఫరా అవుతున్నట్లు ఎన్ఐఎ అధికారులు గుర్తించారు. ఇమ్మిగ్రేషన్ అధికారులు ఈనెల 12వ తేదీన సింగ్‌ను అదుపులోకి తీసుకున్నారు. అమృతసర్ విమానాశ్రయంనుంచి దుబాయికి పరారయ్యేందుకు యత్నిస్తున్న తరుణంలో అధికారులు అదుపులోకి తీసుకున్నారు. అప్పటికే అమృత్‌పాల్‌సింగ్‌పై లుకౌట్ నోటీసులు జారీ అయి ఉన్నాయి. ఈసందర్భంగా అమృత్‌పాల్ నిర్వహించిన అనేక లావాదేవీలు, బ్యాంకు ఖాతాలను కూడా పరిశీలించి వాటిని కూడా స్తంభింపచేసారు. గ్లోబల్ సిండికేట్‌తో సింగ్‌కు సంబంధాలున్నాయని, అందుకే భారీ మొత్తంలో కుట్రలుచేస్తుంటాడని ఎన్ఐఎ వెల్లడించింది. డ్రగ్ నెట్‌వర్క్‌తోపాటు ఈ డ్రగ్ వానయపారంద్వారా వచ్చిన సొమ్మును వివిధ పంపిణీదారులకు, విదేశాల్లో ఉన్న ప్రధాన నిందితులకు పంపిస్తుంటాడు. సింగ్ ఇందుకోసం ఆతని ట్రావెల్ ఏజెన్సీని వినియోగించి మనీ ట్రాన్స్‌ఫర్‌చేసేవాడు.



శనివారం విజయ్ దివస్ సందర్భంగా నేషనల్ వార్ మెమోరియల్‌వద్ద నివాళులర్పిస్తున్న రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

# ప్రజలకు మంచి జరగాలంటే బిఎస్‌పి అధికారంలోకి రావాలి

## పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పరంజ్యోతి

**జగ్గయ్యపేట, డిసెంబరు 16, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ప్రజలకు మంచి జరుగాలన్నా, అభివృద్ధి చెందాలన్నా బహుజన సమాజ్ పార్టీ అధికారంలోకి రావాలని, ఆదిశగా రానున్న రోజుల్లో బిఎస్‌పి ప్రభుత్వం వచ్చి తీరుతుందని ఆపార్టీ రాష్ట్ర అధ్యక్షులు పరంజ్యోతి అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని విశాఖ ఉక్కు కళాభవన్‌లో శనివారం పార్టీ రాష్ట్ర కర్యవర్గ సభ్యులు కొదమల ప్రభుదాసు ఆధ్వర్యంలో జరిగిన రాజ్యాధికార చైతన్య సభలో రాష్ట్ర అధ్యక్షులు పరంజ్యోతి, రాష్ట్ర, జిల్లాస్థాయి నాయకులు పాల్గొన్నారు. తొలుత పట్టణ ప్రధాన వీధుల్లో పార్టీ జెండాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో పరంజ్యోతి మాట్లాడుతూ అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించటంలో విఫలమైందని విమర్శించారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను ఎండగట్టటంలో ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ కూడా విఫలమైందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో బహుజన సమాజ్ పార్టీ ప్రతిపక్ష పార్టీ పాత్రను సమర్థవంతంగా నిర్వహిస్తుందన్నారు. తమ పార్టీ ప్రభుత్వం రావటంతోనే భూమిలేని నిరుపేదలకు భూమిని పంపిణీచేస్తామన్నారు. ప్రతి నియోజక వర్గంలో ఒక మల్టీ స్పెషాల్టీ ఆసుపత్రి నిర్మించి అందరికి ఉచిత వైద్యసదుపాయాలు కల్పిస్తామని, మండల స్థాయిలో అంతర్జాతీయస్థాయి కలిగిన ప్రభుత్వ పాఠశాలలను ఏర్పాటుచేసి అందరికి నాణ్యమైన ఉచిత విద్యను అందిస్తామన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బచ్చలకూర పుష్పరాజ్ మాట్లాడుతూ నిరుపేదలైన ఎస్‌సి, ఎస్‌టి, బిసి మైనార్టీల పక్షాన పోరాటం చేస్తున్నామన్నారు. జగ్గయ్యపేట అసెంబ్లీ అభ్యర్థి కొదమల ప్రభుదాస్‌ను ఎన్నికల్లో గెలిపించేందుకు ప్రతిఒక్క కార్యకర్త కృషిచెయ్యాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర అధికార ప్రతినిధి లక్కెపోగు వందన్‌కుమార్ మాట్లాడుతూ బహుజన రాజ్యాధికార సభను జగ్గయ్యపేటలో సమర్థవంతంగా ఏర్పాటుచేశారని నిర్వాహకులను అభినందించారు.

# చర్చలు విఫలం

≫ఇప్పటికే ప్రభుత్వం గ్రామవాలంటీర్లతో ఈ కేంద్రాలను తెరిపిస్తోంది. ప్రభుత్వం గతంలో చేసిన వాగ్దానానికి అనుగుణంగా తమ వేతనాలు పెంచాలంటూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మెను చేపట్టారు. తమకు కనీసవేతనం రూ.26వేలు ఇవ్వాలని, గ్రాట్యూటీతో పాటు తమ డిమాండులన్నింటిని పరిష్కరించాలని వారు కోరుతున్నారు. ఈ క్రమంలో వారితో ఉన్నత అధికార యంత్రాంగం చర్చలు జరిపింది. ఇవి విఫలం కావడంతో ముందుగా ప్రకటించినట్లుగానే అంగన్‌వాడీ కార్యకర్తలు ఆందోళనకు కొనసాగిస్తున్నారు, రాష్ట్రంలో అంగన్‌వాడీ కార్యాలయాలు మూతపడ్డాయి. రాష్ట్రవ్యాప్తంగా సిడిపిఒ, మండల రెవెన్యూ కార్యాలయాల సమీపంలో అంగన్‌వాడీ కార్యకర్తలు నిరహరదీక్షలు నిర్వహిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 55,607 అంగన్‌వాడీ కేంద్రాలకు చెందిన దాదాపు లక్షమంది అంగన్‌వాడీ, కార్యకర్తలు ఆందోళనలో పాల్గొంటున్నారు. తాజాగా వారితో ప్రభుత్వం జరిపినచర్చలు విఫలం కావడంతో కార్యకర్తలు సమ్మెను కొనసాగిస్తున్నారు.

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:16/12/23

DAY - SINGAM SERIES Dr No:217
1st Prize Rs.100000/- 517841
2nd Prize Rs.7000/- 94284
3rd Prize Rs.3500/-
01792 10203 26086 40215 56402
62359 68571 82181 96047 96681
4th Prize Rs.200/-
0899 0905 1656 3123 3444 5706 6009
8964 8976 9863
5th Prize Rs.100/-
0001 1657 2597 4993 5194 5893 6185
7989 8134 9432
6th Prize Rs.50/-
0012 2042 3193 4854 6599 7905 9006
0139 2090 3442 5102 6614 8115 9045
0175 2199 3461 5155 6708 8170 9091
0412 2271 3613 5268 6745 8181 9118
0513 2357 3791 5282 6762 8227 9290
0595 2490 3804 5362 6820 8263 9609
0608 2558 3996 5370 7008 8384 9678
1270 2580 4125 5649 7061 8404 9698
1501 2707 4172 5804 7069 8589 9714
1555 2949 4353 5838 7105 8645 9840
1564 2954 4523 5861 7150 8692
1610 2975 4607 6068 7385 8722
1651 3031 4672 6146 7416 8818
1908 3047 4697 6160 7511 8865
1987 3054 4736 6373 7630 8992

DAY - KUIL SERIES Dr No:217
1st Prize Rs.100000/- 735656
2nd Prize Rs.7000/- 17048
3rd Prize Rs.3500/-
05115 31252 47077 48419 54390
59950 63991 65218 69009 92606
4th Prize Rs.200/-
0887 0908 2116 3530 3615 6120 6135
6154 7001 9466
5th Prize Rs.100/-
3962 5306 5447 6377 7032 7155 7414
8232 9192 9789
6th Prize Rs.50/-
0176 2099 4028 5585 6979 8301 9606
0356 2204 4070 5798 7097 8352 9669
0811 2209 4226 5944 7262 8493 9722
0816 2366 4270 5946 7340 8632 9771
0826 2444 4529 6030 7496 8667 9780
1084 2509 4738 6248 7562 8751 9802
1132 2645 4749 6250 7567 8878 9812
1324 2716 5054 6316 7588 8979 9831
1516 2802 5061 6464 7661 9027 9900
1668 2845 5151 6475 7823 9112 9927
1754 2910 5161 6494 8055 9147
1776 3341 5225 6733 8115 9207
1850 3508 5237 6779 8183 9276
1857 3755 5298 6916 8240 9512
2040 3929 5378 6931 8251 9567

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:16/12/23

DAY - ROSA SERIES Dr No:217
1st Prize Rs.100000/- 473552
2nd Prize Rs.7000/- 45671
3rd Prize Rs.3500/-
01240 37825 40713 41297 46882
55976 60011 85606 88001 88821
4th Prize Rs.200/-
0541 1261 2897 3035 3081 3306 3999
4410 6272 9901
5th Prize Rs.100/-
1084 2261 2708 2901 2951 3738 4493
6056 7269 9763
6th Prize Rs.50/-
0208 1416 3257 4344 5436 6921 8962
0220 1418 3543 4365 5450 7039 9088
0222 1550 3549 4424 5503 7131 9453
0233 1695 3622 4596 5880 7236 9485
0366 1824 3647 4748 6327 7464 9526
0470 1851 3763 4828 6352 7550 9579
0529 2031 3787 4882 6363 7565 9602
0612 2112 3840 4914 6446 7581 9651
0865 2119 3850 5111 6447 7589 9827
0905 2129 3902 5132 6688 7688 9911
1036 2148 3910 5203 6726 8184
1235 2495 4074 5204 6775 8196
1268 2517 4226 5348 6794 8349
1285 2610 4231 5374 6831 8487
1341 2968 4262 5411 6899 8854

DAY - DEAR SERIES Dr No:217
1st Prize Rs.100000/- 345488
2nd Prize Rs.7000/- 29490
3rd Prize Rs.3500/-
23318 23708 33417 52664 59393
61180 67406 73805 77483 97338
4th Prize Rs.200/-
0285 2428 3389 3412 3847 3849 3917
4347 5982 7990
5th Prize Rs.100/-
0689 0740 2210 2332 4598 5251 6104
6692 7113 7719
6th Prize Rs.50/-
0057 1697 3690 4824 6285 7631 9223
0101 1751 3692 4887 6420 7669 9353
0102 1927 3759 4969 6468 7869 9411
0228 1930 3769 5056 6503 7985 9519
0259 2335 3788 5237 6646 8142 9558
0583 2673 3804 5399 6857 8183 9659
0647 2749 3837 5467 6883 8191 9751
0707 2799 3991 5742 7254 8302 9821
0725 2954 4054 5769 7405 8381 9973
0974 3177 4100 5886 7450 8525 9989
1002 3238 4215 5950 7464 8748
1150 3242 4216 5953 7528 8756
1461 3351 4735 6038 7549 8793
1534 3362 4787 6189 7619 8899
1553 3654 4790 6219 7628 9139

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:16/12/23

DAY - THANGAM SERIES Dr No:217
1st Prize Rs.100000/- 156306
2nd Prize Rs.7000/- 50659
3rd Prize Rs.3500/-
17132 32268 36551 61827 63653
65559 77027 82591 84437 86079
4th Prize Rs.200/-
0414 0534 1746 1873 2657 3921 5113
6462 7586 8680
5th Prize Rs.100/-
1132 1581 2080 3057 5707 6587 6909
9123 9393 9691
6th Prize Rs.50/-
0116 1323 2573 3660 5290 7461 8663
0121 1389 2687 3724 5332 7498 8717
0159 1441 2741 4024 5603 7559 8908
0219 1454 2782 4453 5715 7864 9072
0224 1475 2900 4562 5763 8240 9386
0299 1516 2929 4579 6022 8290 9392
0428 1586 3125 4620 6111 8296 9456
0469 1613 3187 4624 6114 8318 9508
0704 1634 3229 4715 6243 8425 9772
0764 1831 3273 4748 6245 8440 9917
0956 2016 3291 4750 6343 8452
1032 2137 3341 4836 6555 8500
1130 2143 3358 4880 6570 8503
1245 2232 3367 4891 6948 8585
1251 2380 3575 5102 7289 8622

DAY - VAIRAM SERIES Dr No:76
1st Prize Rs.50000/- 824109
2nd Prize Rs.7000/- 63937
3rd Prize Rs.3500/-
01786 19546 28050 31071 36048
41338 45172 50732 58959 72705
4th Prize Rs.200/-
0408 1203 3313 3544 3654 4140 4871
5907 7862 9817
5th Prize Rs.100/-
2461 3147 3948 4657 4957 6137 6385
7139 8788 9338
6th Prize Rs.50/-
0071 1891 3357 4415 5571 6939 9265
0097 1928 3359 4580 5643 7182 9383
0123 1973 3414 4726 5787 7357 9387
0447 1982 3443 4733 5809 7840 9554
0579 1987 3500 4981 5892 7844 9622
0654 2104 3504 5022 5944 7951 9647
0669 2170 3536 5104 6029 8069 9772
0924 2343 3630 5139 6060 8449 9921
1032 2780 3735 5162 6191 8543 9946
1309 2890 3766 5245 6354 8698 9962
1351 2940 3804 5345 6415 8743
1429 3131 4062 5369 6521 8764
1482 3213 4170 5395 6601 8773
1496 3221 4179 5477 6742 8843
1722 3345 4311 5547 6839 9252

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:16/12/23

DAY - NALLANERAM SERIES Dr No:217
1st Prize Rs.50000/- 956167
2nd Prize Rs.7000/- 33695
3rd Prize Rs.3500/-
03757 26048 27729 29618 46287
54722 57980 63584 70875 81093
4th Prize Rs.200/-
0307 0973 1096 1421 2531 3121 3242
4888 7609 8466
5th Prize Rs.100/-
0986 1377 2159 3592 4138 4635 6073
6903 8140 8909
6th Prize Rs.50/-
0007 1720 3410 4616 6422 7741 9010
0037 1776 3468 4621 6534 7983 9032
0266 1860 3536 5088 6560 8040 9069
0407 1919 3686 5257 6633 8178 9455
0470 1997 3783 5679 6782 8232 9523
0486 2018 3793 5877 6984 8471 9722
0737 2081 3799 5957 7008 8538 9798
0815 2082 3819 6044 7020 8556 9908
0850 2089 3860 6080 7067 8559 9927
0866 2577 3864 6087 7141 8657 9966
0920 2834 4072 6090 7250 8687
1551 3075 4162 6098 7359 8890
1621 3093 4403 6148 7401 8912
1660 3275 4418 6204 7499 8991
1711 3371 4446 6417 7607 9009

DAY - MANI SERIES Dr No:76
1st Prize Rs.50000/- 276384
2nd Prize Rs.7000/- 93683
3rd Prize Rs.3500/-
18183 20911 22465 39513 39813
43558 44734 49371 78441 87268
4th Prize Rs.200/-
1026 2334 2563 2688 4969 5607 6287
7882 9211 9314
5th Prize Rs.100/-
0436 2215 2767 3006 3121 3598 3658
6846 6855 9193
6th Prize Rs.50/-
0088 1603 3188 4758 6572 8010 8965
0330 1664 3211 4836 6600 8022 9119
0406 1801 3306 5291 6605 8050 9169
0774 2079 3369 5303 6607 8087 9395
0823 2375 3403 5595 6856 8210 9407
0878 2450 3427 5714 7134 8297 9498
1047 2586 3612 5823 7247 8308 9540
1075 2922 3736 5895 7431 8495 9601
1122 2936 3913 5931 7433 8612 9614
1271 2978 3958 6005 7583 8613 9700
1415 2980 4092 6037 7824 8616
1416 2983 4114 6181 7891 8756
1531 2999 4384 6183 7912 8873
1539 3075 4509 6261 7926 8932
1601 3138 4543 6263 7984 8933

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:16/12/23

DAY - KUMARAN SERIES Dr No:217
1st Prize Rs.50000/- 678741
2nd Prize Rs.7000/- 64307
3rd Prize Rs.3500/-
24418 34108 37795 40219 62527
66761 76952 77086 88028 90629
4th Prize Rs.200/-
0293 0712 2188 3062 5033 5465 6895
7933 9677 9961
5th Prize Rs.100/-
0286 2008 2223 3145 3421 4037 4367
6383 8462 9913
6th Prize Rs.50/-
0111 1309 2715 4132 5748 7228 8751
0173 1406 2929 4179 5805 7336 8842
0179 1504 2982 4417 5834 7537 9034
0321 1517 3080 4436 5970 7614 9048
0415 1526 3108 4501 6184 7760 9143
0440 1536 3435 4559 6256 7831 9310
0470 1581 3516 4666 6377 7917 9411
0489 1629 3549 4684 6565 7931 9707
0580 1726 3594 4831 6604 7937 9858
0627 2225 3735 4833 6657 7943 9876
0716 2227 3753 4854 6712 7984
0747 2422 3824 4913 6716 8065
0840 2508 3936 5268 6810 8112
1030 2569 3995 5642 6917 8453
1112 2677 4076 5687 7026 8674

DAY - VISHNU SERIES Dr No:217
1st Prize Rs.50000/- 954275
2nd Prize Rs.7000/- 68934
3rd Prize Rs.3500/-
01498 14785 26553 33323 42937
51210 53094 72295 79553 98088
4th Prize Rs.200/-
2237 2979 3379 3613 3704 4622 5140
7551 9504 9547
5th Prize Rs.100/-
0173 0442 1036 1735 2523 3340 3839
4333 4795 5621
6th Prize Rs.50/-
0197 2668 4125 5174 6801 7469 8296
0303 2778 4293 5235 6860 7481 8306
0381 2865 4310 5327 7020 7553 8536
0578 2879 4311 5334 7055 7565 8657
0722 2911 4364 5361 7123 7648 8727
0743 2948 4439 5732 7133 7790 8967
0791 2989 4457 5995 7145 7845 9013
1443 3309 4503 6032 7218 7946 9386
1444 3510 4590 6063 7281 7951 9391
1506 3532 4682 6074 7287 7954 9450
1549 3669 4730 6198 7352 8037
1611 3703 4988 6358 7355 8123
2074 3766 5044 6590 7358 8177
2474 3768 5071 6712 7410 8213
2563 4120 5104 6728 7461 8237

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:16/12/23

SWARNALAXMI SERIES Dr No:217
1st Prize Rs.50000/- 782346
2nd Prize Rs.7000/- 58935
3rd Prize Rs.3500/-
14487 25765 36312 47140 58114
58488 69969 71849 82815 93406
4th Prize Rs.200/-
0474 0535 1311 2484 2918 4354 4697
6138 9185 9837
5th Prize Rs.100/-
0896 2157 2705 3241 3313 3874 6550
6577 8857 9542
6th Prize Rs.50/-
0008 1378 3011 4193 5599 7041 8967
0238 1435 3040 4212 5677 7098 8990
0315 1545 3146 4258 5694 7130 9046
0367 1606 3173 4443 5732 7274 9073
0566 1623 3215 4614 5901 7543 9261
0587 1653 3629 4631 6122 7688 9534
0761 1868 3646 4665 6211 7696 9620
0829 1967 3695 4701 6278 7819 9692
0833 2167 3818 5152 6367 7829 9801
0957 2186 3820 5244 6420 8052 9830
1023 2320 3942 5331 6480 8287
1087 2394 3953 5338 6825 8561
1105 2398 4000 5431 6885 8567
1261 2617 4066 5464 6911 8680
1347 2618 4098 5488 6950 8738

DAY - LION SERIES Dr No:76
1st Prize Rs.50000/- 824146
2nd Prize Rs.7000/- 92500
3rd Prize Rs.3500/-
13356 13755 24330 35542 46723
57348 68273 68881 79928 81164
4th Prize Rs.200/-
0130 0957 2478 2579 5264 5762 5821
6291 6843 8299
5th Prize Rs.100/-
1305 1365 3975 4279 5142 5321 7415
8522 8916 9929
6th Prize Rs.50/-
0029 1541 2511 3583 5578 7262 9225
0060 1564 2566 3633 5621 7402 9267
0205 1637 2615 3735 5739 7422 9375
0483 1665 2828 3904 5811 7488 9417
0592 1763 2864 4082 5959 7668 9578
0674 1834 2869 4166 5971 7840 9644
0887 1839 2874 4353 6080 8089 9682
0897 1909 2907 4524 6254 8181 9718
0928 2045 2984 4742 6272 8213 9777
0952 2050 3038 4927 6557 8349 9813
1121 2068 3158 5007 6623 8668
1143 2112 3263 5015 6885 8820
1275 2340 3499 5451 6888 8877
1408 2422 3544 5460 6894 9082
1465 2464 3549 5576 7033 9201

## వచ్చే ఎన్నికల్లో అన్ని స్థానాల్లో గెలుపొందాలనే

# సిఎం జగన్ లక్ష్యం నెరవేరుతుంది

## ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి



**విజయవాడ,డిసెంబరు16,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలోని అన్ని స్థానాల్లో గెలుపొందాలనే కీలక లక్ష్యం సీఎం జగన్‌దని ఏపీ ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు..అన్ని నియోజకవర్గాల్లో అభ్యర్థులు విజయం సాధించాలనే ఆలోచనలో భాగంగానే మంత్రులతో సహా పలువురిని ఇతర స్థానాలనుంచి పోటీ చేసే అవకాశం కల్పించారన్నారు. శనివారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో ఏపీలో గత ఎన్నికల్లో 29 ఎస్సీ రిజర్వుడు స్థానాల్లో 28 తాము గెలిచిందన్నారు. గతంలో గెలువని కొండెపి నుంచి మంత్రి ఆదిమూలపు సురేష్‌ను అభ్యర్థి పెట్టామన్నారు. అక్కడ నుంచి ఆయన అత్యధిక మేజార్టీతో గెలుస్తామన్నారు. ఈ మార్పుపై ఎవ్వరిలో అసంతృప్తి లేదన్నారు. ఇదంతా కొన్ని ప్రసార మాధ్యమాల సృష్టి అన్నారు. తాము ఇప్పుడు అన్ని ఎస్సీ స్థానాలు గెలుస్తామనా న్నరు. నియోజకవర్గాల అభ్యర్థుల మార్పులో సీఎం జగన్ నిర్ణయాన్ని అక్కడ నుంచి పోటీ చేయనున్న అభ్యర్థులంతా గౌరవిస్తారన్నారు. చంద్రబాబు గత ఎన్నికల్లో తన పార్టీకి 23 స్థానాలు తెచ్చుకోలేని పరిస్థితి అనా న్నరు. ఈ ఎన్నికల్లో టీడీపీ పరిస్థితి మరింత దారుణంగా ఉంటుందన్నారు. చంద్రబాబు ఆయన అవినీతిలో భాగస్వాములైన కొన్ని మీడియా సంస్థలను అడ్డంపెట్టుకుని లబ్ది పొందాలని చూస్తు న్నారని అభియోగించారు.

తమ పార్టీ అభ్యర్థుల నియోజకవర్గాలను మారిస్తే, అక్కడ చెల్లని వాళ్ళకు మరోక చోట సీట్లు అంటూ పనికి మాలిన మాటలు చంద్రబాబు మాట్లాడుతున్నారన్నారు. ఆయన ఎందుకు చంద్రగిరి నుంచి కుప్పంకు అభ్యర్థిగా మారారన్నారు. వచ్చే ఎన్నికల్లో ఎందుకు రెండుచోట్ల పోటీ చేయాలను కుంటున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ కోసం హైదారాబాద్‌ను అభివృద్ధి చేసానని చెప్పుకుని తన వర్గీయుల ద్వారా ప్రచారం చేసిన చంద్రబాబు ఆ సమీప ప్రాంతంలో ఎన్నిసీట్లు గెలిపించారో చెప్పాలన్నారు. చంద్రబాబు మాటలకు, చేతలకు పొంతన ఉండదనా న్నరు. చంద్రబాబుకు 175 స్థానాల్లో పోటీలో నిలిపేందుకు అభ్యర్థులు లేరన్నారు.

# 'భోగాపురం' సిద్ధం

≫ దన్నారు. సుమారు 23 కిలోమీటర్ల ప్రహారీగోడలో ఇప్పటికే దాదాపు 16 కిలోమీటర్లు పూర్తయిందన్నారు. ఎయిర్‌పోర్టుగురించి ప్రతిపక్షాలు దుష్ప్రాచారం చేస్తున్నాయని జరుగుతున్న అభివృద్ధి పనులను చూడాలని సూచించారు. కేవలం 18 నెలల్లోనే రామయపట్నం పూర్తి చేస్తున్న ఘనత తమ ప్రభుత్వానికి దక్కిందన్నారు. సుమారు 500 కోట్లుతో బందరు పోర్టు నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. శ్రీకాకుళం జిల్లా మూలపేట పనులు కూడా ఎంతో వేగంగా జరుగుతున్నాయన్నారు. ఉద్దాన ప్రజలు దశాబ్దాలు పాటు ఎదుర్కొంటున్న కిడ్నీ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించిన ఘనత జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఇవన్నీ అభివృద్ధి కాదా అని ప్రశ్నించారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి కృతనిశ్చయంతో ఉన్నారన్నారు. విజయనగరం జిల్లాలో భోగాపురం ఎయిర్ పోర్టు, ప్రభుత్వ వైద్యశాల, పార్వతీపురం మన్యంజిల్లాలో సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రి, వైద్య కళాశాల, కురుపాం ఇంజనీరింగ్, శ్రీకాకుళం జిల్లాలో మూలపేట పోర్టు, కిడ్నీ రీసెర్చ్ సెంటర్, విశాఖలో బీచ్ క్యాడర్, డేటా సెంటర్, త్వరలో ఏర్పాటు కానున్న ఇంటర్నేషనల్ స్కూల్ తదితర అభివృద్ధి పనులను ప్రస్తావించారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఈ ప్రాంతంలో ఇంత అభివృద్ధి ఎన్నడూ జరగలేదని మంత్రి గుడివాడ అన్నారు.

జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర అభివృద్ధికి దోహదం చేసే భోగాపురం ఎయిర్‌పోర్టు నిర్మాణాన్ని ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని చెప్పారు. అన్ని అనుమతులు తీసుకుని భూ సేకరణ పూర్తి చేసిన తరువాతే ఈ ఏడాది మే 3న సిఎం జగన్మోహన్‌రెడి ఎయిర్‌పోర్టుకు భూమి పూజ చేశారన్నారు. వైఎస్సార్సీ ఉత్తరాంధ్ర సమన్వయ కర్త వై.వి సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఉత్తరాంధ్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామని చెప్పారు. భోగాపురం ఎయిర్‌పోర్టు పూర్తి అయితే ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ పర్యటనలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, ఎంపిలు బెల్లాన చంద్రశేఖర్, ఎం.వి.వి.సత్యనారాయణ, ఎమ్మెల్యేలు బడ్డుకొండ అప్పలనాయుడు, బొత్స అప్పలనర్సయ్య, అలజంగి జోగారావు, కంబాల జోగులు, కళావతి, దర్మాన కృష్ణదాసు, తిప్పల నాగిరెడ్డి, అదిప్‌రాజ్, ఉమాశంకర్ గణేష్, గొల్ల బాబూరావు, అనకాపల్లి విశాఖ పార్టీ అధ్యక్షుడు బొడ్డేటి ప్రసాద్, కోలా గురువులు, నెడ్‌క్యాప్ చైర్మన్ కెకెరాజు, శ్రీకాకుళం జడ్పీ వైస్ చైర్మన్ సిరిపురపు జగన్మోహన్‌రావు తదితర నాయకులు జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, ఆర్డీఒ ఎం.వి సూర్యకళ, తహాశీల్దార సి.హెచ్.బంగార్రాజు, ఇతర అధికారులు జీఎంఆర్ ప్రతినిధులు రామరాజు, కోటేశ్వరరావు తదతరులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 17-12-2023, ఆదివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మార్గశిర మాసం, దక్షిణాయనం
హేమంత ఋతువు, శుక్లపక్షం
పంచమి సా.5.33, శ్రవణం ఉ.10.19
వ.ఉ.8.19-9.49,
దు.సా.4.07-4.52
శుభసమయం ఉ.6.05-6.40, మూల కార్తె
రాహుకాలం సా.4.30-6.00 వరకు

## వారఫలం

**మేషం :** చిన్న విషయాలపైన కూడా శ్రద్ధను కనబరుస్తారు. టెండర్స్ అనుకూలిస్తాయి.

**వృషభం :** క్రయవిక్రయాలలో మధ్యవర్తులను ఆశ్రయిస్తారు. కొత్తదనాన్ని కోరుకుంటారు.

**మిథునం :** సన్నిహితుల సహాయ సహకారాలను సంపూర్ణంగా అందుకుంటారు. వాహన యోగం.

**కర్కాటకం :** ఎలక్ట్రానిక్ మీడియాపట్ల అమితంగా ఆకర్షితులవుతారు. ఆరంభశూరత్వం కలిగి ఉంటారు.

**సింహం :** విదేశీయాన ప్రయత్నాలు కలిసి వస్తాయి. భూముల కొనుగోలు చర్చలు సాగిస్తారు.

**కన్య :** భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రతి అడుగును జాగ్రత్తగా వేస్తారు. దైవదర్శనం.

**తుల :** ముఖ్యమైన వ్యవహారాలను సాఫీగా పూర్తి చేస్తారు. కుటుంబ సమస్యలు తీరి ఊరట చెందుతారు.

**వృశ్చికం :** ఊహించని అతిథుల రాక మీకు ఆనందాన్ని కలిగిస్తుంది. ఆత్మసాక్షికి విరుద్ధంగా ఏపనీ చేయరు.

**ధనుస్సు :** ఆరోగ్య పరంగా తగు జాగ్రత్తలు పాటించడం చెప్పదగినది. వాహన యోగం.

**మకరం :** ముఖ్యమైన వారు అందుబాటులో ఉండరు. ఖర్చులు అంచనాలకు మించి ఉంటాయి.

**కుంభం :** వ్యతిరేక వర్గం వారితోటి తాత్కాలిక చెలిమి ఏర్పడుతుంది. ఋణాలు కొంతవరకు వసూలవుతాయి.

**మీనం :** వృత్తి, ఉద్యోగ వ్యాపారాల పరంగా అనుకూలంగా ఉంటుంది. ఉద్యోగ ప్రయత్నాలు కలిసి వస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోం, హైదరాబాద్

## బాయిలర్ అటెండెంట్ తరగతుల పరీక్షలకు దరఖాస్తు చేసుకోండి

**విజయవాడ డిసెంబర్ 16 ప్రభాతవార్త ప్రతినిధి:** బాయిలర్ అటెండెంట్ తరగతుల పరీక్షలకు బోర్డు ఆఫ్ ఎగ్జామినర్స్ అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. బోర్డు రూల్స్ 2011 ప్రకారం 2024 మార్చి/ఏప్రిల్‌లో నిర్వహించబడే బాయిలర్ అటెండెంట్ మొదటి, రెండవ తరగతి పరీక్షల కోసం అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నామని బోర్డు ఆఫ్ ఎగ్జామినర్స్ ఛైర్మన్, బాయిలర్ల డైరెక్టర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షలకు సంబంధించిన తేదీలు, పరీక్షల సెంటర్ తదితర అంశాలు త్వరలో ప్రకటిస్తామన్నారు. అర్హత,అనుభవం, వయస్సు, ఇతర సమాచారం కోసం వెబ్ సైట్ సందర్శించాలని తెలిపారు. దరఖాస్తులు, ఇతర వివరాలు సంబంధిత వెబ్ సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చన్నారు. పూర్తి చేసిన దరఖాస్తులను 8 జనవరి 2024సాయంత్రం 5గంటల వరకు స్వీకరించబడతాయని ప్రకటనలో వివరించారు. అదే విధంగా దరఖాస్తుదారులు ఎవరైనా 12 ఫిబ్రవరి 2021న జారీచేసిన బి3/502/2021 ప్రకటనకు అనుగుణంగా దరఖాస్తు చేసుకున్నట్లైతే మళ్లీ ఇప్పుడు దరఖాస్తు చేయాల్సిన అవసరంలేదని బోర్డు ఆఫ్ ఎగ్జామినర్స్ ఛైర్మన్,బాయిలర్ల డైరెక్టర్ స్పష్టం చేశారు.ఈ తరగతుల పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు పూర్తి సమాచారం కోసం కచ్చితంగా సంబంధిత వెబ్‌సైట్‌ను పరిశీలించాలని సూచించారు.

## వసుధకు స్ఫూర్తి శిఖరం సాహితీ పురస్కారం

### 24న కరీంనగర్‌లో ప్రదానం



**గుడివాడ డిసెంబర్ 16 ప్రభాత వార్త :** సాహిత్య రంగంలో సుదీర్ఘ కాలంగా కృషి చేస్తున్న గుడివాడకు చెందిన కవి, రచయిత బహుగ్రంథ కర్త వసుధ బసవేశ్వరరావు ను కరీంనగర్ జిల్లా ఆర్యాణి సకల కళా వేదిక అందించే స్ఫూర్తి శిఖరం జాతీయ పురస్కారానికి ఎంపిక చేసినట్టు వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు డి.శ్రీధర్ తెలిపారు. సామాజికసేవ, విద్య, సాహితీ, నృత్యం, గానం, సంగీత కళా పాత్రికేయ, తదితర 15 సేవారంగాల్లోని ప్రసిద్ధులకు కరీంనగర్‌లో ఆర్యాణి సకల కళా వేదిక 13 ఏళ్ళగా స్ఫూర్తి శిఖరం పురస్కారాలను అందిస్తోంది.ఈ నెల24న వసుధ ఈ పురస్కారాన్ని అందుకుంటారు. స్ఫూర్తి శిఖరం పురస్కారానికి ఎంపికైన వసుధకు గుడివాడకు చెందిన సాహితవేత్తలు,పాత్రికేయులు అభినందనలు తెలిపారు. వసుధ బసవేశ్వరరావు తెలుగుమిని కవితోద్యమంలో తనకంటూ గుర్తింపును పొందారు. 30ఏళ్ళకుపైగా ఆయన ఒక పక్క ఆంధ్రాబ్యాంకు ఉద్యోగిగా పనిచేస్తునే సాహిత్య రంగంలోను, పాత్రికేయరంగంలోను సేవలు అందిస్తున్నారు.

## గుంతకల్లు రైల్వే స్టేషన్‌లో భారీగా గంజాయి పట్టివేత

### ఒడిశా నుంచి గోవాకు రవాణా చేస్తుండగా పట్టుకున్న రైల్వే పోలీసులు



గంజాయిని రవాణా చేస్తున్న నిందితుడిని అరెస్టు చేసిన రైల్వే పోలీసులు

**గుంతకల్లు రైల్వే, డిసెంబర్ 16 ప్రభాతవార్త:** ఒరిస్సా నుంచి గోవాకు అక్రమంగా రవాణా చేస్తున్న నిషేధిత గంజాయిని అనంతపురం జిల్లా గుంతకల్లు రైల్వే స్టేషన్‌లో జిఆర్‌పి, ఆర్‌పిఎఫ్ పోలీసులు పక్కా సమాచారంతో అనుమానాస్పద వ్యక్తిని అదుపులో తీసుకొని విచారించి ఒకరిని అరెస్టు చేశారు. గుంతకల్లు రైల్వే ఎస్పీ చౌడేశ్వరి ఆదేశాల మేరకు, రైల్వే డిఎస్పీ షేక్ అబ్దుల్ అజీజ్ స్వీయ పర్యవేక్షణలో స్థానిక జిఆర్‌పిసిఐ బివి.నాగేష్‌బాబు ఆధ్వర్యంలో జిఆర్‌పి ఎస్ఐ మహేంద్ర, ఆర్‌పిఎఫ్ ఏఎస్ఐ సూరి నాయుడు రైల్వే స్టేషన్‌లో ఒకటవ నెంబర్ ప్లాట్ ఫారంలోని వెయిటింగ్ రూంలో ఉన్న ఒరిస్సాకు చెందిన గంజాం జిల్లా, గంటపాడు రాయపల్లి గ్రామానికి చెందిన శిభరాం ప్రధామ్ అనే వ్యక్తి కదలిక అనుమానాస్పదంగా ఉండటంతో అతని ప్రవర్థనపై గట్టి నిఘా ఉంచి, పరిశీలించి, మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో అదుపులోకి తీసుకుని విచారించగా 32 బ్యాగులలో రూ.08.96 లక్షల విలువగల 64 కిలోల అక్రమంగా గంజాయి గోవాకు తరలిస్తున్నట్లు నింధితుడు తెలపడంతో అరెస్టు చేసి నిషేధిత గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఇదిలా ఉండగా, గంజాయి కేసుకు సంబంధించిన వివరాలను మీడియా సమావేశంలో జిఆర్‌పి సిఐ నగేష్‌బాబు మీడియాకు వెల్లడించారు. అక్రమ గంజాయిని ఒరిస్సాకు చెందిన శిభిరాం ప్రదాన్ మరొక వ్యక్తి కలిసి ఒరిస్సాలోని బరంపూర్ నుంచి గోవాకు తీసుకెళ్లడానికి గుంతకల్లు రైల్వే స్టేషన్‌లో గోవా రైలు ఎక్కేందుకు చేస్తున్న యత్నంలో పోలీసులను చూసి శివభరాం ప్రదాన్ అతనితోపాటు ఉన్న మరో వ్యక్తి పారిపోవడానికి ప్రయత్నించారన్నారు. అయితే శిభిరం ప్రధాన్‌ను అదుపులోకి తీసుకొని విచారించి అరెస్టు చేసి సుమారు 8 .96 లక్షల రూపాయలు విలువచేసే గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. మరొకరు పరారీలో ఉన్నారని, కిలో గంజాయి రూ.14వేలకు వక్రయిస్తారని, ఒరిస్సా నుంచి గోవాకు రవాణా చేస్తే (తీసుకెళ్తే )15వేల రూపాయలు ఇస్తారని అందుకు తీసుకెళుతున్నట్లు విచారణలో నిందితుడు వెల్లడించారన్నారు. మీడియా సమావేశంలో జిఆర్‌పి ఎస్ఐ మహేంద్ర, ఆర్‌పిఎఫ్ ఎస్ఐ సూరినాయుడు, సిబ్బంది సాయి సర్వేశ్వరరావు, గాది లింగ, ప్రకాష్, అలీ నబీ, పుల్లయ్య, వీరేష్, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## శాంతి కోసం శివయ్య ..సంపద కోసం వెంకటేశ్వరునికి పూజలు

### ఎటుచూసినా భక్త జన సందోహామే

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 16 ప్రభాతవార్త:** సమాజంలో రోజు రోజుకు పెరుగుతున్న రుగ్మతలతో దేవాలయాలు కిట కిట లాడుతున్నాయి.ముఖ్యంగా తిరుపతిజిల్లాలోని కలియుగ దైవం వెలసిన తిరుమల,పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన శ్రీకాళహస్తీశ్వరాలయం భక్తులతో కిట కిట లాడుతున్నాయి. శనివారం ఓ వైపు ముసారపట్టుకున్నా,తుఫాను హెచ్చరికలు వెలువడినా లెక్క చేయకుండా భక్తులు కదలిత రంగాల్లా కదలి వచ్చారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల కాలుమోపటానికి వీలు లేని విధంగా కదలి వచ్చారు.శాంతికోసం భోళాశంకరుని, సంపద కోసం ఎదురుగా వెలసిన అభయవెంకటేశ్వరుని తమ జోలికి రావద్దని శనీశ్వరుని వేడుకున్నారు. అయితే వచ్చిన భక్తులకు ఇబ్బంది లేకుండా ఆలయాధికారులు,దర్మకర్తల మండలి పర్యవేక్షించారు.

**శివనామస్మరణతో పునీతమైన దివ్యక్షేత్రం:** శ్రీకాళహస్తీశ్వరాలయం శనివారం భక్తులతో కిట కిట లాడింది. ఉదయం నుంచి ఆలయంలో ఎటు చూసినా భక్తుల శివనామస్మరణతో పునీతమైంది.



అంతేకాక ముక్కోటి దేవతలకు నిలయంగా ఉన్న శ్రీకాళహస్తీశ్వరాలయంలో స్వామి అమ్మవార్ల దర్శనానికి భక్తులు నిరీక్షించారు. ఇక్కడకు వచ్చిన భక్తులకు దర్శనాలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆలయ ఇఓ రామారావు, ఛైర్మన్ అంజూరుతా రక శ్రీనివాసులు పర్యవేక్షించారు. సమయ పాలనను పాటిస్తూదర్శనాలు కల్పించారు.సుమారు 20వేల మంది భక్తులు దర్శనం చేసుకున్నట్లు అంచనా.

**అభయవెంకటేశ్వరునికి విశేషాలంకారం:** కాగా స్వామి దర్శనం తరువాత అభయవెంకటేశ్వరునికి నిర్వాహకులు ఆభరణాలతో విశేష అలంకారాలు జరిపారు. పక్కనేశనీశ్వరుని ఆలయం వద్ద భక్తులు విశేషసంఖ్యలో పాల్గొన్నారు. వేదపండి తులు, అర్చకులు స్వామి సన్నిధిలో వేద మంత్రాలను పఠిస్తూ షోడషాభిషేకాలు జరిపారు. ఇక రాహుకేతుదోష నివారణ పూజలు కూడా రికార్డు స్థాయిలో జరిగాయి. ముఖ్యంగా రాహుకేతుదోష నివారణ పూజలుజరిపించుకుంటున్న వారిసంఖ్య గణనీయంగా పెరిగింది.శనివారం ఓ వైపు సామాన్యభక్తుల తాకిడి మరోవైపు అతిధులతో కళ కళ లాడింది.

**శనీశ్వరునికి షోడషాభిషేకాలు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన శనీశ్వరునికి విశేషంగాషోఢషాభిషేకాలు నిర్వహించారు. దక్షిణభారత దేశంలో ఎక్కడా లేని విధంగా వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసినదివ్యక్షేత్రంలో శనీశ్వరుడు విగ్రహ రూపంలో వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. ఈ నేపధ్యంలో శనీశ్వరునికి షోఢషాభిషేకాలు అందించారు. ఈ ఆలయం వద్ద భక్తుల తాకిడి అధికంగా కనబడింది. అయితే దళారుల అట కట్టించుటకు అధికారులుసిసి కెమెరాలను పరిగణలోకి తీసుకున్నారు.



## రాష్ట్ర వ్యాప్తంగా 65మంది పోలీసు సిబ్బంది, అధికార యంత్రాంగానికి అవార్డులు

### బంగారు, రజతం,కాంస్యం డీజీపీ డిస్క్ అవార్డులను ప్రదానం చేసిన డైరెక్టర్ జనరల్ ఆఫ్‌పోలీసు రాజేంద్రనాథ్‌రెడ్డి

**విజయవాడ,డిసెంబరు16,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిభావంతమైన రీతిలో సేవలను అందిస్తున్న కానిస్టేబుల్ స్థాయి నుంచి డీజీ స్థాయి వరకు డీజీపీడిస్క్ అవార్డుల ప్రధానం చేసారు. రాష్ట్రవ్యాప్తంగా క్షేత్రస్థాయిలో శాంతిభద్రతల విభాగంతో పాటు దిశ,కన్విక్షన్ బేస్ట్ పోలిసింగ్‌లో ఉత్తమ ప్రతిభను చూపించిన డైరెక్టర్ జనరల్ ఆఫ్‌పోలీసు అవార్డులను ఇచ్చి ప్రోత్సహిస్తుంది. డీజీపీ డిస్క్ అవార్డుల పేరిట స్వర్ణ,రజత,కాంస్య పతకాలతో పాటు,జ్ఞాపికలను వీటిని అందజేస్తారు.2022వ సంవత్సరానికి 65మందికి ఈ అవార్డులు లభించాయి. డైరెక్టర్ జనరల్ ఆఫ్‌పోలీసు కార్యాలయంలో శనివారం అవార్డీలకు ఈ డీజీపీ డిస్క్ పురస్కారాలను అందించారు.. వారిలో 15మంది ఎస్పీలు బంగారు పతకాలను,56 మంది కానిస్టేబుల్‌నుంచి ఐపిఎస్ అధికారులకు రజత పతకాలు, 5మంది డీఎస్పీలు, ఏఎస్ఐలు కాంశ్యపత కాలను, అవార్డులు అందుకున్న వారు ఉన్నారు. వారందరిని డీజీపీ కెవి రాజేంద్రనాథ్ అవార్డుల ప్రధానం సందర్భంగా కన్విక్షన్ పోలీసింగ్ కార్యక్రమం మంచి ఫలితాలను అందిస్తోందన్నారు. గత ఏడాది జూన్ నుండి రాష్ట్ర వ్యాప్తంగా ఈ విధానం అమలులోకి వచ్చిన తరువాత తీవ్రమైన నేరాలకు సంబంధించిన కేసుల్లో మంచిఫలితాలను సాధిస్తున్నామన్నారు.

165కేసుల్లో న్యాయస్థానాల లో విచారణ ప్రక్రియ పూర్తి చేసుకొని నూటికి నూరుశాతం ఫలితాలను సాధించామన్నారు.ఈ కేసులో నేర నిరూపణ చేయడం ద్వారా నిందితు లకు న్యాయస్థానాలు శిక్షణను విధించాయన్నారు. ఏసీబీ, సీఐడీ, గ్రేహౌండ్స్,ఆక్టోపస్, విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్, స్పెషల్‌ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో (ఎస్ఈబీ) విభాగాల్లో కుడా ఉత్తమ ప్రతిభను చూపించిన వారి వివరాలు సేకరించి డీజీపీ డిస్క్ అవార్డులను ఇస్తామన్నారు. అవార్డీలందరితో కలిసి డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి గ్రూప్‌ఫోటోను దిగారు.

## నేటి నుంచి శ్రీకాళహస్తీశ్వరుని దర్శన వేళల్లో మార్పు

**శ్రీకాళహస్తి, డిసెంబర్ 16 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ధనుర్మాసం సందర్భంగా దర్శన వేళలను మార్పు చేసినట్లు ఇఓ కె.యస్. రామారావు శనివారం తెలిపారు. ఆదివారం నుంచి ధనుర్మాసం ప్రారంభం అవుతుందన్నారు.ఈ నేపథ్యంలో ఈ నెల 17 నుంచి వచ్చే నెల 15 వరకు దర్శన వేళలను ఉత్సవాల వివరాల్ని ఆయన ప్రకటించారు. నెల రోజుల పాటు దర్శన వేళలకు సంబంధించి వివరిస్తూ వేకువ జాము 3గంటలకు పురవీదుల్లో జేగంట పంపుట. 4గంటలకు మంగళవాయిద్యాలు,, 4.15 గంటలకు తిరుమంజనం 4.30గంటలకు గోపూజ, పళ్ళియార, తేవారం ఉంది. 5గంటలకు ప్రధమ కాలభికేం, (సేవ లుండవు) 6గంటలకు ద్వితీయకాలాభికం, (సేవల్లేదు), 7గంటలకు పరివార దేవతలకు నైవేద్యం, 7.30గంటలకు గొబ్బి ఉత్సవం (గ్రామోత్సవం), 10.30గంటలకు ఉచ్చికాల అభిషేకం, సాయంత్రం 5గంటలకు ప్రదో కాలాభిషేకం,రాత్రి మంగళవారం, బుధవారం, గురువారం రాత్రి 8.30గంటలకు పళ్ళియార, శుక్ర, శని,ఆది,సోమవారం రాత్రి 9గంటలకు పళ్ళియార కార్యక్రమాలు ఉంటాయని వివరించారు.

**స్థానిక సంప్రదాయాలకు పెద్ద పీట:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో స్థానిక ఆచార వ్యవహారాలకు,



సంప్రదాయ పద్దతులకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఇఓ వివరించారు.ముఖ్యంగా ఇటీవల నదీ హారతులకు ఎంతో ప్రాధాన్యత వచ్చిందన్నారు. రాబోవు శవరాత్రికి సంబంధించి ఏర్పాట్లు చేపట్టుటకు సన్నాహాలు చేస్తున్నామని వివరించారు.ఈ నెల 27న శివయ్య జన్మదిన సందర్భంగా అరుద్ర నక్షత్రం సందర్భంగా ప్రత్యేక పూజలు అభిషేకాలను నిర్వహించనున్నట్లు తెలిపారు.ఆ రోజు స్వామి వారికి వేడి నీళ్ళతో అభిషేకించనున్నారని ఇఓ రామారావు తెలిపారు.

## ఆస్తికోసం తండ్రిని చంపి తగులబెట్టిన కసాయి

**విజయవాడ,డిసెంబరు16,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణా జిల్లాలోని నాగాయలంక మండలం బావదేవరపల్లిలో దారుణం చోటు చేసుకుంది.స్దలం వివాదంలో కన్న తండ్రిని చంపి తగులబెట్టాడో కసాయి కొడుకు. ఇళ్ల స్థలం అమ్మమంటే అంగీకరించ లేదని తండ్రి బండి హరిమోహనరావును కుమారుడు పవన్ కల్యాణ్ కొట్టిపడేసాడు,తీవ్రంగా గాయపడిన తండ్రి అక్కడికక్కడే చనిపోవడంతో ఇంటిలోనే మంచంపై పడేసి తగులబెట్టేశాడు, మృతుడు బండి హరిమోహనరావు భార్య చనిపోవడంతో ఒంటరిగా ఉంటున్నాడు,అతని కుమారుడు పవన్ కల్యాణ్ తాపి పనిచేసుకుంటూ వేరుగా ఉంటున్నాడు. హరిమోహనరావుకు ఇళ్ల స్దలం ఉంది. దానిని అమ్మి డబ్బు ఇవ్వాలని పవన్ కల్యాణ్ తండ్రిపై వత్తిడి చేస్తున్నాడు.అందుకు అతను అంగీకరించకపోవడంతో వాళ్ల మధ్య తరచు వాగ్వాదాలే జరుగుతున్నాయి.ఈ అంశం పెద్ద మనుషుల పంచాయతీలోను నలిగింది,స్దలంపై హక్కులు తనదనంతరమేని హరిమోహనరావు స్పష్టం చేసాడు.ఇప్పుడు స్దలం అమ్మి డబ్బు ఇస్తే కొడుకు వాటిని దుబారా చేస్తాడని అతను పంచాయతీల్లో వాపోయేవాడు.ఈ నేపథ్యంలో శుక్రవారం రాత్రి సమయంలో పవన్ కలా ్యణ్ తండ్రి వద్దకు వెళ్ళి స్దలంఅమ్మాలని కోరాడు.అందుకు హరిమోహనరావు అంగీకరించలేదు.దాంతో అతని తలపగులగొట్టాడు పవన్ కల్యాణ్,అయితే ఈ దెబ్బకు హరిమోహనరావు తీవ్రంగాగాయపడి చని పోయాడు. భయంతో మంచంపైనే తం డ్రిని తగు లబెట్టి పవన్ కల్యాణ్ పారిపోయాడు.ఈ సమా చారం తెలియడంతోనే అవనిగడ్డ సీఐ రమేష్, నాగా యలంక ఎస్ఐ సుబ్రహ్మణ్యం ఘటనా స్దలా నికి చేరుకుని కేసునమోదు చేసి,విచారణ జరుపుతున్నారు.

## తెలంగాణ ప్రభుత్వం సిపిఎస్ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయడం హర్షించదగ్గ పరిణామం: ఆర్జెయుపి గౌరవ అధ్యక్షుడు గోపాల్

**తిరుపతి (మహిళావర్శిటీ), డిసెంబర్ 16, ప్రభాతవార్త:** 2004 సెప్టెంబర్ 1 తర్వాత నియామకం పొందిన ఉద్యోగులు, ఉపాధ్యాయులకు తెలం గాణలోని రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం ఏర్పడిన వెంటనే తొలి అసెంబ్లీ సమావేశాల్లోనే సిపిఎస్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ సిస్టం రద్దు చేస్తూ లక్షలాది మంది ఉద్యోగులు ఉపాధ్యాయులకు శుభవార్తలాగా పాత పెన్షన్ విధానాన్ని అమలుపరచుటకు నిర్ణయించడం సంతోషకరమైన విషయమని రాష్ట్ర జాతీయ ఉపాధ్యాయ పరిషత్ గౌరవ అధ్యక్షుడు టి.గోపాల్ హర్షం వ్యక్తం చేసారు.ఇదే విధంగా ఆంధ్రప్రదేశ్‌లో కూడా రాబోయే ప్రభుత్వం సిపిఎస్ రద్దు చేస్తూ పాత పెన్షన్ విధానాన్ని అమలుపరిచే వారికే ఉద్యోగుల మద్దతు తెలుపుతారని అలాగే ఉద్యోగులకు పెన్షనర్లకు పెండింగ్‌లోనున్న ఎనిమిది డిఏలు విడుదల చేయాలని 2022 పిఆర్‌సి బకాయిలు చెల్లించాలని ఉద్యోగులు ఉపాధ్యాయులు తమ జీవితాల నుండి దాచుకున్న ప్రావిడెంట్ ఫండ్ సొమ్మును రుణం కోసం దరఖాస్తు చేసుకున్న వారికి వేలాది మందికి కోట్లు రూపాయిలు చెల్లించకుండా ప్రభుత్వాలు పెండింగ్‌లో పెడుతున్నారని వెంటనే ఉద్యోగులు పిఎఫ్ రుణలు, అర్జిత సెలవులను నగదుగా మార్చుకునే అవకాశాన్ని కల్పించాలని గోపాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

## వచ్చే మార్చినెల సేవా టిక్కెట్లు అందుబాటులోకి

### 18న ఎలక్ట్రానిక్ డిప్‌లో

### 21న ఆర్జితసేవా టిక్కెట్లు

**తిరుమల,డిసెంబర్ 16ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనాలకు సంబంధించి తిరుమల తిరుపతి దేవస్థానం రానున్న 2024 మార్చినెలకు సంబంధించి ప్రత్యేక ప్రవేశ దర్శనాలు, ఆర్జితసేవలకు సంబంధించిన టిక్కెట్లను ఆన్‌లైన్‌లో విడుదల చేస్తోంది. మార్చినెల ఆర్జిత సేవాటిక్కెట్లు ఎలక్ట్రానిక్ డిప్‌లో 18వతేదీ ఉదయం 10గంటలకు విడుదల చేస్తుండగా 20వతేదీ వరకు బుక్‌చేసుకునే సదుపాయం ఉంది. ఇక ఆర్జితసేవా కల్యాణం, ఊంజల్‌సేవ, ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపాలం కరణ సేవల టిక్కెట్లు తిరుమల తిరుపతి దేవస్థానం ఈనెల 21వతేదీ ఉదయం 10గంటలకు విడుదల చేస్తోంది. ఈ సేవా టిక్కెట్లు ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ డిప్ విధానంలో,కొన్నిసేవలు ముందువచ్చిన భక్తులకు ముందు అనే ప్రాతిపదికన భక్తులు నేరుగా బుక్‌చేసుకునే సదుపాయం కల్పించారు. అంగప్రదక్షణ టోకెన్లను



23వ తేదీ శనివారం ఉదయం 10గంటలకు విడుదల చేస్తోంది. రోజువారీగా (శుక్రవారం తప్ప)750 టోకెన్లను ఆన్‌లైన్‌లోనే విడుదల చేస్తున్న విషయం విదితమే. 300 రూపాయలు ఎస్ఇడి టిక్కెట్లు కోటా 25వతేదీ ఉదయం 10గంటలకు, వసతి కల్పన అదేరోజు విడుదల చేస్తారు. ఇదిలా ఉండగా శ్రీవాణి టిక్కెట్లు ఆన్‌లైన్‌లో 23వతేదీ విడుదల చేస్తారు. మార్చిలో జరిగే శ్రీవారి తెప్పోత్సవాలకు సంబంధించి ఈనెల 21వతేదీ ఉదయం 10గంటలకు టిక్కెట్లు విడుదల చేయనున్నారు.

# తిరుమల సమాచారం

## పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలకు ఏర్పాట్లు ముమ్మరం

### ఆ రోజుల్లో భక్తులు తిరుపతిలోనూ గదులు పొందాలి

### పరిమితంగానే ప్రోటోకాల్ విఐపిలకు బ్రేక్ దర్శనం

**తిరుమల,డిసెంబర్ 16ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకొండల్లో కొలువైన శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠద్వార దర్శనం ఈ ఏడాది పదిరోజులపాటు తెరచిఉంచి భక్తులకు మోక్షమార్గం ప్రవేశం కల్పించేలా తిరుమల తిరుపతి దేవస్థానం ఏర్పాట్లు చేస్తోంది. 22వతేదీ శుక్రవారం అర్ధరాత్రి 12.30గంటలు దాటిన తరువాత ఆనందనిలయంలో బంగారువాకిలికి ఆనుకునే ఉన్న వైకుంఠద్వారాన్ని ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించి తెరుస్తారు. అనంతరం వైకుంఠ ద్వారాన్ని పూర్తిస్థాయిలో విద్యుత్‌దీపాలు, పుష్పాలంకరణలు చేసి ప్రోటోకాల్ విఐపిలకు దర్శనం కల్పిస్తారు. ఆ తరువాత సామాన్య భక్తుల వైకుంఠద్వార దర్శనం మొదలవుతుంది. వైష్ణవాలయాల సాంప్రదాయాలను పాటిస్తూ సాక్షాత్తు శ్రీమహావిష్ణువు కలియుగంలో వేంకటేశ్వరస్వామిగా ఆవిర్భవించడంతో తిరుమల ఆలయంలో ఈనెల 23వతేదీ నుంచి జనవరి 1వతేదీ వరకు పదిరోజులు వైకుంఠద్వారం తెరచి ఉంచుతున్నారు. పురాణాల ప్రకారం వైకుంఠద్వార దర్శనం విశిష్టత కలిగింది. వైకుంఠంలో శ్రీమహావిష్ణువుకు ఒకరోజు అంటే భూలోకంలో ఒక సంవత్సరం అని ,అలాగే అక్కడ పగలు 12గంటలు ఇక్కడ 6నెలలు ఉత్తరాయణంగా,రాత్రి 12గంటలు ఇక్కడ 6నెలలు దక్షిణాయణంగా పరిగణిస్తారు. వైకుంఠంలో తెల్లవారుజామున 120 నిమిషాలు భూలోకంలో 30రోజులతో సమానం. దీన్ని ధనుర్మాసంగా పిలుస్తారు. తెల్లవారు





జామున బ్రహ్మముహూర్తంలో 40నిమిషాలు శ్రీమహావిష్ణువు దేవతలకు, ఋషులకు దర్శనమిస్తారు. ఇది వైకుంఠంలో ఆ కాలమానం ప్రకారం ప్రతిరోజూ జరిగే ప్రక్రియ. భూలోకం కాలమానం ప్రకారం సంవత్సరంలో ఒకసారి జరిగే ప్రక్రియ.ఈ 40నిమిషాలు భూలోకంలో 10రోజులకు సమానం కాబట్టి వైష్ణవాలయాలలో ఈ పదిరోజుల వైకుంఠద్వార దర్శనం చేసుకుంటే మహావిష్ణువును ప్రత్యక్షంగా దర్శనం చేసుకున్న భాగ్యం కలుగుతుంది. డిసెంబర్ 22వతేదీ నుండి జనవరి 1వతేదీ వరకు తిరుమలకు వచ్చే భక్తులు తిరుపతిలోనూ గదులుపొంది వసతి సౌకర్యం కల్పించుకోవాలని, పదిరోజులు ప్రోటోకాల్ విఐపిలకు పరి మితంగా మాత్రమే బ్రేక్‌దర్శనం ఇవ్వబడు తుందని, సిఫార్సులు చెల్లవని టిటిడి పేర్కొంది.

## 22నుండి 26వరకు కపిలేశ్వరుని తెప్పోత్సవాలు



**తిరుమల,డిసెంబర్ 16ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానానికి అనుబంధంగా ఉన్న తిరుపతిలోని ప్రసిద్ధ శైవాలయలం కపిలేశ్వరస్వామికి ఈనెల 22వతేదీ శుక్రవారం నుండి 26 మంగళవారం వరకు సాలకట్ల తెప్పోత్సవాలు వేడుకగా జరిపించనున్నారు. ఐదురోజులు జరిగే తెప్పోత్సవాల్లో తొలిరోజు 22వతేదీ వినాయకస్వామి పుష్కరిణిలో ఐదుచుట్లు విహరిస్తారు. రెండవరోజు 23వతేదీ సుబ్రమణ్యస్వామి ఐదుచుట్లు, మూడవరోజు 24వతేదీ సోమస్కంధస్వామి ఐదుచుట్లు, నాల్గవరోజు 25న కామాక్షి అమ్మవారు ఏడుచుట్లు, చివరగా ఐదవరోజు 26న చండికేశ్వరస్వామి, చంద్రశేఖరస్వామి తెప్పలపై భక్తులకు దర్శనమివ్వనున్నారు. ప్రతిరోజూ సాయంత్రం 6.30గంటల నుండి రాత్రి 8గంటల వరకు తెప్పోత్సవాలు జరుగుతాయి. ఈనెల 27వ తేదీ ఆరుద్రనక్షత్రం పురస్కరించుకుని ఉదయం 6గంటల నుండి 9గంటల వరకు నటరాజ స్వామి,శివగామి అమ్మ, మాణిక్యవాసగస్వామి ఉత్సవవిగ్రహాలను పురవీధులల్లో ఊరేగిస్తారు.

## మొదటిఘాట్‌లో అదుపుతప్పిన కారు

**తిరుమల,డిసెంబర్ 16ప్రభాతవార్తప్రతినిధి:** యాత్రికులను తీసుకుని తిరుమల నుండి తిరుపతికి వస్తున్న కారు టైర్ పంక్చర్ కావడంతో మొదటిఘాట్‌లో అదుపుతప్పి చెట్టును ఢీకొంది. ఈ సంఘటనలో తెలంగాణా యాత్రికులు స్వల్పగాయాలకు గురయ్యారు. మొదటిఘాట్‌లో 34వ మలుపువద్ద జరిగిన సంఘటనలో కారు డ్రైవర్ జాగ్రత్త వహించడంతో ప్రమాదం తప్పింది. సమాచారం అందుకున్న విజిలెన్స్ సిబ్బంది అక్కడకు చేరుకుని కారును తొలగించడంతో ట్రాఫిక్ సమస్య పరిష్కారమైంది.



## హిమగిరులుగా ఏడుకొండలు

### పొంగమంచు ముసుగులో వెంకన్న ఆలయం





**తిరుమల,డిసెంబర్ 16ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలంకొండల్లోని సప్తగిరులపై సహజంగానే భిన్న వాతావరణం కనిపిస్తుంది. వేసవి కాలంలోనూ కొంత చల్లదనంతో ఉంటుంది. అలాంటిది గత పదిరోజుల క్రిందట కురిసిన తుఫాన్ భారీ వర్షాలకు తోడు మారిన పూర్తి వాతావరణంలో సప్తగిరులు మంచుతో కప్పేస్తున్నాయి. శనివారం తెల్లవారుజామున 2గంటల నుండి ఉదయం 7గంటల వరకు తిరుమల ఆలయం,పరిసరాలు,జిఎన్‌సి టోల్‌గేట్, దేవుని ఆలయం పూర్తిగా మంచుతో కప్పేసింది. ఆలయంలోపల మహాద్వారం ప్రవేశ ద్వారం, ధ్వజస్తంభం ఆవరణ పూర్తిగా మంచుతెరలు అలముకున్నాయి. భక్తులు దగ్గరగా వస్తేగానీ కనిపించలేని పరిస్థితి .మొత్తంమీద ఊటీ, కొడైకెనాల్, హార్సిలీహిల్స్‌లో చలికాలంలో మంచుతో కప్పేసినట్లు ఉందని పలువురు భక్తులు ఆనందం వ్యక్తం చేశారు.



## వెంకన్న ఆశీస్సులతో అందరికి మంచి జరగాలి

### శ్రీవారిసేవలో హైకోర్టు జడ్జి శ్యామ్‌సుందర్

**తిరుమల,డిసెంబర్ 16ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలకు శుభాలు కలగాలని స్వామివారిని ప్రార్థించినట్లు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్యామ్ సుందర్ తెలిపారు.కుటుంబంతో కలసి శనివారం ఉదయం ఆయన తిరుమలకు చేరుకుని విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో వెంకన్నను దర్శించుకున్నారు.

రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు.

తెలంగాణలో టెన్త్‌కు సంబంధించి 6 పరీక్షలను నిర్వహి స్తుండగా.. ఏపీలో మాత్రం 11 పరీక్షలను నిర్వహిస్తారు.గత ఏడాది నుంచే తెలంగాణలో ఎస్ఎస్‌సీ పరీక్షలను ఆరు పేర్లకు నిర్వహించాలని నిర్ణయించారు. దాంతో ఈ ఏడాది కూడా 6 పరీక్షలనే నిర్వహించనున్నారు.కానీ ఏపీలో మాత్రం ఎస్ఎస్‌సీలో ఇప్పటికీ 11 పరీక్షలను నిర్వహించనున్నారు. ఇంట ర్మీడియట్‌లో తెలంగాణలో ఈ ఏడాది ఇంగ్లీష్ సబ్జెక్టుకు సంబంధించి 20మార్కులు ప్రాక్టికల్స్‌కి.. 80మార్కులు రాత పరీక్షకు కొనసాగించాలని ఇప్పటికే ఇంటర్ బోర్డు ప్రకటించింది. అయితే అది ఈ ఏడాది నుంచే కొనసాగిస్తారా? లేకపోతే వచ్చే ఏడాది నుంచి కొనసాగిస్తారా? అనేది సందిగ్ధంలో ఉంది. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఉండగా..అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించడంతో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పడిన నేపథ్యంలో కొత్తప్రభుత్వం అదే విధానాన్ని కొనసాగిస్తుందా? లేదా? అని చూడాలి. ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు సంబంధించి గురువారం తేదీలను ప్రకటించింది. మార్చి 1 నుంచి ప్రారంభిస్తున్నట్టు ప్రకటించింది. రెండు రాష్ట్రాల్లోనూ ఇంటర్మీడియట్‌కు ఒకటే సిలబస్ ఉన్నందున వేరు వేరు తేదీల్లో ఇంటర్ పరీక్షలను నిర్వహిస్తే పేపర్ లీకేజీలంటూ ప్రచారం కావడంతోపాటు.. వేరే రాష్ట్రం విద్యార్థులకు అది లబ్ధిజరిగే అవకాశం ఉంటుందని అభిప్రాయం ఉన్న నేపథ్యంలో రెండు రాష్ట్రాల్లోనూ ఒకేసారి పరీక్షలను నిర్వహిస్తున్నారు.ఈ నేపథ్యంలో ఇంటర్ బోర్డు ప్రభుత్వానికి పంపిన మార్చి 1నుంచి 15వరకు తేదీలనే ఫైనల్ చేసే అవకాశం ఉంటుందని అధికారులు భావిస్తున్నారు.ఇంటర్‌లో సుమారు 9.60లక్షల మంది పరీక్షలకు హాజరయ్యే అవకాశం ఉంటుంది. వార్షిక పరీక్షలు అనగానే విద్యార్థులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతారు. ప్రభుత్వాలు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నప్పటికీ ఆత్మహత్యలను నివారించలేకపోతున్నాయి. ఒత్తిడి నుంచి తట్టుకోవడానికి ప్రభుత్వాలు కౌన్సిలింగ్‌ను నిర్వహిస్తున్నాయి.

# దగ్గర పడుతున్న పరీక్షలు, సిద్ధమవుతున్న విద్యార్థులు!

**నాగమణీంద్ర పల్లాపు**

జనవరి వచ్చిందంటే చాలు విద్యార్థులకు పరీక్షల ఫీవర్ ప్రారంభం అవుతుంది. 10వ తరగతి విద్యార్థులతో పాటు.. ఇంటర్మీడియట్ విద్యార్థులకు మార్చిలో వార్షిక పరీక్షలు ఉంటాయి. పరీక్షలు ఇటు తెలంగాణతోపాటు అటు ఆంధ్రప్రదేశ్‌లోనూ పరీక్షలను నిర్వహించనున్నారు. టెన్త్, ఇంటర్ వార్షిక పరీక్షల కంటే ముందు.. ఎస్ఎస్‌సీ వారికి ఫిబ్రవరిలో ప్రీ ఫైనల్ పరీక్షలను నిర్వహించనుండగా.. ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలు ఉంటాయి. అవి ముగియగానే మార్చిలో వార్షిక పరీక్షలు బోర్డు ఎగ్జామ్స్ ఉంటాయి. అయితే ప్రతి ఏడాది లాగా ఈ ఏడాది కూడా పరీక్షలనగా విద్యార్థులు తీవ్ర ఒత్తిడికి గురవుతారు. టెన్షన్ పడుతూ పరీక్షలకు సిద్ధమవుతూ ఉంటారు. పరీక్షలను నిర్వహించడం ప్రభుత్వానికి సవాలుగా మారుతుంది. అయితే ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 10వ తరగతితోపాటు ఇంటర్మీడియట్ పరీక్షల తేదీలను ప్రకటించింది. మార్చి 1 నుంచి 15 వరకు ఇంటర్మీడియట్ పరీక్షలను నిర్వహిస్తుండగా.. మార్చి 18 నుంచి ఎస్ఎస్‌సీ పరీక్షలను నిర్వహించనున్నట్టు ప్రకటించింది. రాష్ట్రంలో టెన్త్ పరీక్షలకు 6.23 లక్షల మంది విద్యార్థులు హాజరు కానుండగా.. ఇంటర్మీడియట్‌కు సంబంధించి మొదటి సంవత్సరం విద్యార్థులు 5,29,457 మంది.. ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 4,76,198 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్టు ప్రకటించింది. ఇక తెలంగాణ రాష్ట్రంలో కూడా ఇంటర్మీడియట్ పరీక్షలను మార్చి 1 నుంచే ప్రారంభించే అవకాశం ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ పరీక్షలకు గత ఏడాది సుమారు 9.70 లక్షల మంది హాజరయ్యారు. ఈ ఏడాది కూడా దాదాపు 9.60 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యే అవకాశం ఉంటుంది. అలాగే టెన్త్ విద్యార్థులకు పరీక్షలు ఇంటర్మీడియట్ విద్యార్థుల పరీక్షలు ముగిసిన తరువాత టెన్త్ విద్యార్థులకు పరీక్షలను నిర్వహించనున్నారు. టెన్త్‌లో సుమారు 5.60 లక్షల మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యే అవకాశం ఉంటుంది. టెన్త్‌తోపాటు, ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ ప్రభుత్వాలకు టెన్షన్‌తో కూడుకున్న పని. పరీక్షలను నిర్వహించాలంటే వివిధ శాఖలను సమన్వయం చేసుకోవాల్సిన అవసరం ఉంటుంది. వివిధ శాఖలను సమన్వయం చేసుకోవడానికి జిల్లా కలెక్టర్లను సమన్వయం చేసుకోవడంతోపాటు పరీక్షల నిర్వహణలో ఇన్విజిలేటర్లను నియమించడం..పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం తదతర వాటిని పరిశీలించుకోవాల్సి ఉంటుంది.



పరీక్ష కేంద్రాల ఎంపిక నుంచి వాటిలో ఏర్పాట్ల వరకు అధికారులు సమన్వయంతో పనిచేసుకోవాల్సి ఉంటుంది. తెలంగాణలో టెన్త్‌కు సంబంధించి 6 పరీక్షలను నిర్వహిస్తుండగా.. ఏపీలో మాత్రం 11 పరీక్షలను నిర్వహిస్తారు. గత ఏడాది నుంచే తెలంగాణలో ఎస్ఎస్‌సీ పరీక్షలను ఆరు పేర్లకు నిర్వహించాలని నిర్ణయించారు. దాంతో ఈఏడాది కూడా 6 పరీక్షలనే నిర్వహించనున్నారు. కానీ ఏపీలో మాత్రం ఎస్ఎస్‌సీలో ఇప్పటికీ 11 పరీక్షలను నిర్వహించనున్నారు. ఇంటర్మీడియట్‌లో తెలంగాణలో ఈ ఏడాది ఇంగ్లీష్ సబ్జెక్టుకు సంబంధించి 20 మార్కులు ప్రాక్టికల్స్‌కి.. 80 మార్కులు రాత పరీక్షకు కొనసాగించాలని ఇప్పటికే ఇంటర్ బోర్డు ప్రకటించింది. అయితే అది ఈ ఏడాది నుంచే కొనసాగిస్తారా? లేకపోతే వచ్చే ఏడాది నుంచి కొనసాగిస్తారా? అనేది సందిగ్ధంలో ఉంది. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఉండగా.. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించడంతో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పడిన నేపథ్యంలో కొత్త ప్రభుత్వం అదే విధానాన్ని కొనసాగిస్తుందా? లేదా? అని చూడాలి. ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు సంబంధించి గురువారం తేదీలను ప్రకటించింది. మార్చి 1 నుంచి ప్రారంభిస్తున్నట్టు ప్రకటించింది. రెండు రాష్ట్రాల్లోనూ ఇంటర్మీడియట్‌కు ఒకటే సిలబస్ ఉన్నందున వేరు వేరు తేదీల్లో ఇంటర్ పరీక్షలను నిర్వహిస్తే పేపర్ లీకేజీలంటూ ప్రచారం కావడంతోపాటు.. వేరే రాష్ట్రం విద్యార్థులకు అది లబ్ధి జరిగే అవకాశం ఉంటుందని అభిప్రాయం ఉన్న నేపథ్యంలో రెండు రాష్ట్రాల్లోనూ ఒకేసారి పరీక్షలను నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇంటర్ బోర్డు ప్రభుత్వానికి పంపిన మార్చి 1నుంచి 15వరకు తేదీలనే ఫైనల్ చేసే అవకాశం ఉంటుందని అధికారులు భావిస్తున్నారు. ఇంటర్‌లో సుమారు 9.60లక్షల మంది పరీక్షలకు హాజరయ్యే అవకాశం ఉంటుంది. వార్షిక పరీక్షలు అనగానే విద్యార్థులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతారు. విద్యార్థులు ఒత్తిడికి గురికావడమే కాకుండా.. విద్యార్థులు తల్లిదండ్రులు సైతం ఒత్తిడికి గురై టెన్షన్ పడుతుంటారు. విద్యార్థులు పరీక్షల్లో ఫెయిలేతే ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితులను ప్రతి ఏడాది చూస్తూనే ఉన్నాము. ప్రభుత్వాలు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నప్పటికీ ఆత్మహత్యలను నివారించలేకపోతున్నాయి. ఒత్తిడి నుంచి తట్టుకోవడానికి ప్రభుత్వాలు కౌన్సిలింగ్‌ను నిర్వహిస్తున్నాయి. కౌన్సిలింగ్‌లో విద్యార్థులు వారు ఎందుకు ఒత్తిడికి గురవుతున్నారో తెలుసుకొని వారికి కౌన్సిలింగ్‌ను ఇస్తున్నారు. అయినప్పటికీ ఆత్మహత్యలు ఆగడం లేదు. ఈ ఏడాది వార్షిక పరీక్షలకు ఎన్నికలు గండంగా మారే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. వాస్తవంగా లోక్‌సభకు జరిగే సార్వత్రిక ఎన్నికలు ఏప్రిల్, మే నెలలో జరగాల్సి ఉన్నాయి. అయితే సార్వత్రిక ఎన్నికలను రెండు నెలల ముందుగానే నిర్వహించే అవకాశం ఉంటుందనే రాజకీయ పార్టీలు అభిప్రాయ పడుతున్నాయి. అంటే ఏప్రిల్, మే నెలలో జరగాల్సిన ఎన్నికలను కాస్త ఫిబ్రవరిలోనే నోటిఫికేషన్ ఇచ్చి మార్చిలో నిర్వహించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ఏపీలో లోక్‌సభ ఎన్నికలతోపాటు అసెంబ్లీ ఎన్నికలు కూడా జరగనుండగా.. తెలంగాణలో మాత్రం కేవలం లోక్‌సభ ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికలు గనుక రెండు నెలలు ముందుగానేవస్తే పరీక్షల తేదీల్లో మార్పులు ఉండేఅవకాశంఉంటుంది. అపుడు మారిన తేదీల ప్రకారం ఏప్రిల్, మే నెలల్లో టెన్త్, ఇంటర్మీడియట్ పరీక్షలు ఉండేఅవకాశం కనపడుతోంది. ఎన్నికల తరువాత గనుక పరీక్షలు జరిగితే అపుడు ముందుగానే ఎస్ఎస్‌సీ పరీక్షలను నిర్వహించి ఆ తరువాత ఇంటర్మీడియట్ పరీక్షలను నిర్వహించే అవకాశం ఉంటుంది. అయితే జేఈఈ మెయిన్ రెండో విడత పరీక్షలను ఏప్రిల్ 1 నుంచి 15 వరకు నిర్వహించాలని ఇప్పటికే ఎన్‌టీఏ తేదీలను సైతం ప్రకటించింది. అయితే సార్వత్రిక ఎన్నికలు అంతకంటే ముందే జరిగితే మాత్రం వాటిల్లో తేడాఉండదు.కానీసార్వత్రిక ఎన్నికలుఏప్రిల్, మే నెలల్లో జరిగితే మాత్రం జేఈఈ మెయిన్ రెండో విడత పరీక్షల తేదీల్లోనూ మార్పులుఉండే అవకాశం ఉంటుంది. ●

# 'రాజ'యోగం!

రాజస్థాన్

**ఎ.వి.వి ప్రసాద్**

రాజయోగం పట్టడమంటే సాధారణ విషయంకాదు. అది కొందరికి తేలికగా పట్టవచ్చు. కొందరికి అసలే లేకపోవచ్చు.తాజాగా జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికల నుంచి చూస్తే అటువంటి 'రాజయోగం' రాజస్థాన్ ముఖ్యమంత్రిగా నియమితులైన భజన్‌లాల్ శర్మకు చాలా తేలికగా లభించిందనే చెప్పాలి. ఆయన కూడా ఊహించి ఉండకపోవచ్చు తనకు ఇంతతేలికగా రాజ యోగం పడుతుందని. అసలు సిఎం రేసులోనే పేరు వినిపించని వ్యక్తిని బిజెపి కొత్త సిఎంగా ఎంపిక చేసిందంటే దాని వెనుక బలమైన వ్యూహమే ఉందనుకోవాలి. భజన్‌లాల్ శర్మ అనేకసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై ఢక్కామొక్కీలు తిన్ననేత ఏమీకాదు. ఈ ఎన్ని కలలోనే మొదటిసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఆయన అప్పటికి అదే పదివేలని అనుకొని ఉండ వచ్చు. గతంలో రెండుసార్లు ముఖ్యమంత్రిగా ఉన్న బిజెపి సీనియర్ నేత వసుంధరా రాజె, రాజస్థాన్ యోగిగా పేరు పొందిన బాబా బాలక్‌నాథ్, ఇంకా కేంద్ర మంత్రులు గజేంద్రసింగ్ షెకావత్, అర్జున్ మేఘ్వాల్ పేర్లు కూడా సిఎం రేసులో ఎక్కువగా వినిపించాయి. డిసెంబరు 3వ తేదీన ఫలితాలు రాగా, తర్వాత రెండు వారాలపాటు సిఎం ఎవరనే సస్పెన్స్ కొనసాగింది. సీనియర్ నేతలను కాదని ఎవరో జూనియర్ ఎమ్మెల్యేకు ముఖ్యమంత్రి అవకాశం ఎందుకిస్తారనే అభిప్రాయమే అందరిలోను వినిపిం చింది. పైగా రాజస్థాన్ హిందీ బెల్ట్‌లోని చాలా కీలక మైన రాష్ట్రాలలో ఒకటి. అక్కడ అధికారంలో ఉన్న పార్టీ కేంద్రంలో కూడా అధికారంలోకి వస్తుందనే నమ్మకం వినిపిస్తూంటుంది. అందుకే కాంగ్రెస్, బిజెపి హోరాహోరీగా పోటీపడ్డాయి. గెహ్లోట్ నాయకత్వంలో అధికారంలో ఉన్నకాంగ్రెస్ ప్రభుత్వం ఎలాగైనా ఆ అధికారం నిలుపుకోవాలని శాయశక్తులా ప్రయత్నిం చింది. కానీ వరుసగా రెండోసారి ఏ పార్టీకి రాజస్థాన్ లో అధికారం రాదనే ఆనవాయితీయే మరోసారి నిజమైంది. గతంలోని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పక్కన పెడుతూ బిజెపి అధికారం చేజిక్కించుకొంది. ఫలి తాలు వచ్చిన తర్వాత పదిరోజుల దాకా వసుంధరా రాజె పేరే గట్టిగా వినిపించింది. కేంద్రం నుంచి అమిత్‌షా, నడ్డా, మరి కొందరు అధిష్ఠాన నేతలు జైపూర్ వచ్చి స్థానిక నేతలతో పలుమార్లు చర్చలు జరిపారు కూడా. బాలక్‌నాథ్‌ను బుజ్జగించడంలో కృతకృత్యులయ్యారు కానీ, వసుంధార రాజెను మాత్రం రేసు నుంచి తప్పించలేకపోయారు. ఆమెను గట్టిగా విభేదిస్తే పార్టీకి ఎంత నష్టమో అధిష్టానానికి బాగా తెలుసు. కానీ మూడోసారి ఆమెకు సిఎం పదవి ఇవ్వడానికి పార్టీలో చాలా మంది వ్యతిరేకించడంతో



భజన్‌లాల్ శర్మ

అధిష్టానం నాలుగైదు దఫాలుగా ఆమెతో చర్చలు జరిపింది గాని రెండువారాలకు కూడా ఎటువంటి ఫలితం లేక పోయింది. ఆ దశలో అమిత్‌షా ప్రతిపాదించిన ఒక రాజీ సూత్రంతో, ఆమె తనకు నచ్చిన వారిని ఎంపిక చేయవచ్చు నని చెప్పడం భజన్‌లాల్ శర్మకు అనూహ్యంగా రాజయోగాన్ని పట్టించింది. ఎల్‌పి సమావేశంలో ఆమె హఠాత్తుగా భజన్‌లాల్ పేరు చెప్పేసరికి మొదట అంతా ఆశ్చర్యపోయారు. అధిష్టానం కూడా ఆయన పేరు పైకి వస్తుందని ఊహించలేకపోయింది. కానీ ఇచ్చిన మాట ప్రకారం ఆమె ప్రతిపాదించిన పేరును ఆమోదించడంతో భజన్‌లాల్ మొన్న శుక్రవారం (15, డిసెంబరు) సింహాసనం అధిష్టించారు. ఉప ముఖ్య మంత్రులుగా ఇద్దరు నేతలను కూడా బిజెపి ప్రకటించింది. సిఎం రేసులో ప్రముఖంగా పేరు వినిపించిన దియా కుమారితోపాటు ప్రేమ్‌చంద్ బైర్వాలకు డిప్యూటీ సిఎం అవకాశం కల్పించింది. గత నెల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 199 స్థానాలకు గాను బిజెపి 115 సీట్లలో విజయం సాధించగా, అధికార కాంగ్రెస్ పార్టీ 69 సీట్లకు పరిమితమైంది. కాంగ్రెస్ ఇంత అధికంగా దెబ్బతినడం కూడా అనూహ్యమే. అశోక్ గెహ్లోట్ ఏడు గ్యారంటీలతో దాదాపు తిరిగి అధికారంలోకి తెస్తా నంటే పార్టీ అధిష్ఠానానికి హామీ ఇచ్చారు. రాహుల్ గాంధీ కూడా రాజస్థాన్‌పై ప్రత్యేకంగా దృష్టి నిలిపి పార్టీ విజ యానికి ఎనలేని కృషి చేశారు. అయితే ఫలి తంమాత్రం తారుమారైంది. 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ 99 సీట్లతో అధికారంలోకి రాగా, ఈసారి బిజెపి 115 సీట్లతో అధికారం చేపట్టడంతో సమీకరణాలు కూడా చాలా వేగంగా మారిపోయాయి. కాంగ్రెస్ అగ్రనేతలైన గెహ్లోట్, సచిన్ పైలట్ మధ్య గల విభేదాలు కూడా కొంతవరకు బిజెపికి అనుకూల ఫలితాలిచ్చాయనిపిస్తుంది. పైలట్ ప్రాతినిధ్యం వహించే గుజ్జర్ల ప్రాబల్యం ఉన్నతూర్పు రాజస్థాన్ నియోజకవర్గాలుపూర్తిగా బిజెపికే జైకొట్టాయి. వసుంధరా రాజె అనుచరులు దాదాపు 40సీట్లలో పోటీచేసి అన్నిచోట్లా గెలుపొందడంతో సిఎం ఎంపికలో ఆమె కీలకపాత్ర వహించవచ్చనీ,లేదా ఆమె సిఎం కావచ్చనీ అంతా భావించారు. కానీ 'సంఘ్' నేతలు ఆమెకు మూడోసారి అవకాశాన్ని తిరస్కరించడంతో చివరికి ఆమె కూడా ఒప్పుకోవలసి వచ్చిందనీ, ఆకారణంగానే తన అనుయాయి అయిన భజన్‌లాల్‌ను తెరపైకి తెచ్చారనీ తెలుస్తోంది. 2018 ఎన్నికల్లో 73 స్థానాలకే పరిమితమైన బిజెపి ఈసారి 115 సీట్లు సాధించిందంటే ఆ విజయంలో వసుంధర రాజె పెద్దవాటయే ఉందనీ, ఆమె అనుచరుడే సిఎం అయ్యారు గనుక ప్రభుత్వం సాఫీగానే సాగిపోతుందనీ చెప్పవచ్చు. నాలుగేళ్లలో 18 సార్లు పరీక్షపత్రాలు లీక్ కావడం వంటి ఘటనలు కాంగ్రెస్‌ను చాలావరకు దెబ్బతీశాయి. అటువంటివి పునరావృతం కాకుండా బిజెపి ప్రభుత్వం ముందుకు పయనించవలసి ఉంది. 2018లో వసుంధరా రాజె పట్లగల వ్యతిరేకత ఈ ఎన్నికల్లో తగ్గింది గనుక రాజ్‌పుత్‌లు, గుజ్జర్ల సమస్యలు కూడా ఉపశమించి బిజెపి ప్రభుత్వం ముందుకు వెళ్లగలదనే భావించాలి. ●

# దౌత్యబంధంపై 'ఖలిస్తానీ' క్రీనీడలు!

అమెరికా

**గన్ని మోహన్**

ఖలిస్తానీ ఉద్యమకారుల హత్యా సంఘటనలు ఇప్పుడు విదేశాల్లో మారుమోగుతున్నాయి. ఇటీవలే కెనడాలో హర్‌దీప్‌సింగ్ నిజ్జర్ హత్యోదంతం తీవ్రప్రకంపనలు సృష్టించింది. ఆ తర్వాత రేడియోజాకీగా ఉంటూ ఖలిస్తానీ కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొంటున్న సిక్‌ఫర్ జస్టిస్ విభాగంలో సలహాదారుగా ఉన్న గురుపర్వంత్‌సింగ్ పన్నుపై హత్యాయత్నం మరో సంచలనం కలిగించింది. న్యూయార్క్ కేంద్రంగా ఉన్న సిక్‌ఫర్‌జస్టిస్‌కు సలహాదారుగా వ్యవహరిస్తున్న పన్ను భారత్‌కు వ్యతిరేక కార్యకలాపాలు సాగిస్తున్నట్లు అభియోగాలున్నాయి.హర్‌పదీప్‌సింగ్ నిజ్జర్, మల్కిత్ సింగ్ ఫౌజీ ఇతర విదేశీ పంజాబ్ కేంద్రంగా ఉన్న ఖలిస్థానీ ఉగ్రవాదులతో లింకులున్నాయన్న అభియోగాలున్నాయి. ఖలిస్తాన్ స్వతంత్ర రాజ్యస్థాపనకు కలిసిరావాలని పంజాబ్‌కేంద్రంగా ఉన్న గ్యాంగ్‌స్టర్లకు సైతం పిలుపునిచ్చి మరింత వివాదాస్పదం అయ్యాడు. స్పెయిన్‌లోనికాటలోనియా రాష్ట్రం తరహాలో ప్రత్యేక ఖలిస్తానీ దేశం కావాలని డిమాండ్లు విస్తృత ప్రచారంచేసాడు.అంతేకాకుండా ఇతర పాశ్చాత్యదేశాల్లో పన్ను ఖలిస్తానీ వాదాన్ని విస్తృత ప్రచారంచేసాడు. అందువల్లనే భారతప్రభుత్వం పన్నున్‌ను చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధకచట్టం కింద ఉగ్రవాదిగా ప్రకటించింది. విదేశాల్లో రిఫరెండంకూడా నిర్వహించి ఖలిస్థానీ వాదానికి కీలకనేతగా మారడంతో భారత్‌కు సైతం తలనొప్పిగా ఉంది. వాస్తవానికి ఈ ఖలిస్తానీ వాదులు ఎక్కువగా కెనడానుంచే తమ కార్యకలాపాలను సాగిస్తున్నారన్నది భారతప్రభుత్వ వాదన. అంతేకాకుండా నిజ్జర్ హత్యకు సంబంధించి కెనడా ప్రధాని జస్టిన్ ట్రుడావు చేసిన వ్యాఖ్యలుకూడా మరింత సమస్యాత్మకంగా మారాయి.నిజ్జర్ హత్యలో భారతదర్యాప్తు ఏజెన్సీల హస్తం ఉండవచ్చన్న అనుమానాలు వ్యక్తం చేసారు. భారత్ తీవ్రంగా వ్యతిరేకించినా ట్రుడావు మాత్రం అదే బాటలో నడిచారు. ఇపుడు అమెరికాలో గురుపర్వంత్‌సింగ్ పన్నున్ హత్యాయత్నంపైనా ఇదే దుమారం రేగింది.ఇప్పుడు అమెరికా చట్టసభల్లో సైతం ఇదే అంశం కీలకంగా నడుస్తోంది. భారతీయ అమెరికన్‌ప్రజాప్రతినిధులు పన్నున్ హత్యకు ఒక భారతీయుడి హస్తం ఉందన్న అభియోగాలతో గుప్త అనే వ్యక్తిని ప్రాగ్వే ఎయిర్‌పోర్టులో అదుపులోకి తీసుకున్నారు. అమెరికా విజ్ఞప్తిపై చెక్ ప్రభుత్వం అదుపులోకి తీసుకోగా అమెరికా ప్రభుత్వం అతడిని తమకు అప్పగించాలన్న విజ్ఞప్తిచేసింది. అంతేకాకుండారేడియోజాకీగా ఉన్న హార్నెక్‌సింగ్‌పైనా ఖలిస్తానీ వేర్పాటువాదులు హత్యకు కుట్రలుచేసారు. అయితే పన్నున్‌పై హత్యాయత్నాన్ని మాత్రం అమెరికా తీవ్రంగా పరిగణించింది. ఈ సంఘటన భారత్ అమెరికా సంబంధాలపై ప్రభావంచూపించే ప్రమాదం లేకపోలేదని కూడా అక్కడి భారతీయ అమెరికన్‌ప్రజాప్రతినిధులు హెచ్చరించారు. దీనికితోడు అమెరికా ఎఫ్‌బిఐ డైరెక్టర్ క్రిస్‌రే ఈనెలలోనే భారత్‌లో పర్యటించి భారత సిబిఐ, ఎన్ఐఎ అధికారులతో కూడా చర్చలుజరిపి వెళ్లారు.



పన్నున్

ఈ హత్యాయత్నంకేసులో భారత ప్రభుత్వం లేదా భారత దర్యాప్తుసంస్థల హస్తం ఉండి ఉంటుందన్న అనుమానాలను కెనడాతరహాలోనే అమెరికా దర్యాప్తుసంస్థలు కూడా భావించాయి. అందువల్లనే ఈ కేసును అత్యంత తీవ్రంగాపరిగణించి ఇరుదేశాలమధ్య ఉన్న పరస్పరఒప్పందాలను మరోసారి సమీక్షించుకుంటున్నాయి.ఇటీవలికాలంలో ఖలిస్తానీ వేర్పాటు వాదుల హత్యలు లేదా వారిపై హత్యకు కుట్రలు వంటివి విదేశాలనుంచే ఎక్కువ వినిపిస్తున్నాయి. కెనడా, అమెరికాల్లోనే గణనీయంగా ఉన్న సిక్కుజనాభాలో ఖలిస్థానీ వేర్పాటువాదులు కూడా ఎక్కువమంది ఉన్నారన్నది భారత్ అనుమానాలు. అందువల్లనే కెనడాలోని ఖలిస్థానీ వాదాన్ని భారత్ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఇప్పుడు అగ్రరాజ్యం అమెరికాలో ఉంటున్న పన్నున్‌పై జరిగినహత్యాయత్నం మరోసారి భారత్‌కు దౌత్యపరంగా సమస్యలు తెచ్చిపెడుతోంది. ఈకేసులో ఇప్పుడు నిఖిల్‌గుప్తా అనే ప్రవాసభారతీయుడు భారతప్రభుత్వ ఉద్యోగితో కలిసి పన్నున్ హత్యకు కుట్రలుచేసాడని అమెరికా ప్రాసిక్యూటర్లు అభియోగాలునమోదుచేసారు. ఇందుకు సంబంధించి భారత సుప్రీంకోర్టులో గుప్తా పిటిషన్‌కూడా దాఖలుచేస్తూ తనప్రాథమిక హక్కులను హరిస్తున్నారని, తనకు తన కుటుంబానికి ప్రాణహాని బెదిరింపులు వస్తున్నాయని కోర్టుకునివేదించారు. పిటిషన్ విచారించిన సుప్రీం ఒకదశలో గుప్తానుచెక్‌కోర్టుకు వెళ్లాలనికూడా సూచిస్తూ కేసును వచ్చేనెల 4వ తేదీకి వాయిదా వేసింది. తనను అమెరికా ఏజెంట్లు ప్రాగ్ ఎయిర్‌పోర్టుకు వెళ్లగానే ఒక నల్ల ఎస్‌యువిలో తీసుకునివెళ్లారని,మూడు గంటలపాటు తననుఇంటరాగేషన్ చేసారని,విదేశీ నగరం చుట్టూ చక్కర్లు కొడుతూవ్యాన్‌లోనే తనను విచారించారని, వేధించారని, ఒత్తిళ్లకు గురిచేసారని, అంతేకాకుండా తనచేత బలవంతంగా గొడ్డు,పందిమాంసాలను తినాలను బలవంతంచేసారని,ఇన్నిరోజులు తాను జైలులో నరకం చూస్తున్నానని వాపోయాడు. ఆయన అభియోగాలు ఎలాఉన్నా విదేశీ హబ్‌లనుంచే భారత్‌పట్ల వేర్పాటువాదం ప్రబలిపోతున్నదన దానికి ఇటీవలికాలంలో చోటుచేసుకుంటున్న సంఘటనలే ఉదాహరణ అనిచెప్పాలి. భారత సార్వభౌమత్వానికి భంగం కలిగించే ఎలాంటి చర్యలనైనా కట్టడిచేసే రాజ్యాంగపరమైన హక్కు భారత్‌కు ఉంటుంది. దౌత్యపరంగాను, ఇరుదేశాలమధ్య జరిగిన పరస్పర ఒప్పందాల కారణంగానో ఇలాంటి వాటిని కట్టడిచేసుకునే అవకాశం ఉంది. అంతేకానీ కెనడా, అమెరికా దేశాలు ఆరోపిస్తున్నట్లుగా భారత దర్యాప్తు సంస్థల ఏజెంట్లు ఆదేశాలకు వెళ్లి ఈ వేర్పాటు వాదులను అంతమొందించే కుట్రలు చేస్తున్నారని ఆదేశ అత్యున్నతస్థాయిలో ఉన్న వ్యక్తులు, రాజ్యాంగ పదవుల్లో ఉన్న వ్యక్తుల ఆరోపణలు చేయడం ప్రపంచ వ్యాప్తంగా భారత్‌కు పెరుగుతున్న ప్రతిష్టపై బురద చల్లడమేనని నిష్కర్షగా చెప్పవచ్చు. ●

# అధికారం ఇచ్చేది, అధఃపాతాళానికి తొక్కేది ఓటరే!

**మేకిరి దామోదర్**

తెలంగాణ రాష్ట్రంలో మొన్న జరిగిన శాసనభ ఎన్నికల్లో ప్రజాతీర్పు పాలక బిఆర్.ఎస్‌ను ప్రతిపక్షానికే పరిమితం చేసింది.అధికార పీఠాన్నికాంగ్రెస్ పార్టీకి కట్టబెట్టడం జరిగింది. ఈ ప్రజాతీర్పు పరిణామాలను విశ్లేషిద్దాం.. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావంలో కీలక భూమిక పోషించి రాష్ట్రాన్ని తెచ్చిన పార్టీగా టిఆర్ఎస్‌కు రెండు పర్యాయాలు తెలంగాణ ప్రజలు అధికారం కట్టబెట్టారు. అలా పార్టీ రాష్ట్రసమితి పేరుతో ఉద్యమపార్టీగా ఆవిర్భవించిన రాష్ట్రసాధనలో ప్రముఖపాత్ర పోషించింది.ఆ తర్వాత ఉద్యమ పార్టీని, రాజకీయ పార్టీగా మార్చడం జరిగింది. పాలన చేపట్టిన తొలినాళ్లలోనే ప్రభుత్వ యంత్రాంగాన్ని రాష్ట్రస్థాయిలో పురమాయించి ఒకేరోజు సమగ్ర కుటుంబ సర్వే చేపట్టింది. ఆ సర్వేలో తెలంగాణలోని వివిధ సామాజిక వర్గాల వారీగా జనాభా వారీగా ఆర్థిక, సామాజిక స్థితిగతులు తదితర వివరాలను సేకరించింది.ఆ తర్వాత అనేకరకాల సంక్షేమపథకాలను ప్రవేశపెట్టి అభివృద్ధి, సంక్షేమం సమంగా కొనసాగిస్తూ ముందుకు సాగింది. ఆ తర్వాత వివిధ రాజకీయ పార్టీల నాయకులను అభివృద్ధి పేరుతో తమ పార్టీలో చేర్చుకోవడం జరిగింది. అలా ప్రధాన పార్టీ నాయకులను చేర్చుకొని రాజకీయ శూన్యతకు, ప్రత్యర్థి పార్టీలను బలహీనపరచడానికి పూనుకున్నాడు. రాష్ట్రంలోని అన్నిపార్టీలు అనైతిక విధానాలకు బలైనవే! ఆ తర్వాత అక్కడక్కడ అప్రజాస్వామిక చర్యలను విభేదించే, ప్రశ్నించే పత్రికలకు,ప్రజాసంఘాలకు నిర్బంధం విధించి ప్రశ్నించే స్వేచ్ఛకు విఘాతం కలిగించారు. పాలకవర్గం చర్యలను భరించలేని నాయకులు, కళాలు, గళాలు ఒక్కొక్కరుగా వెనక్కి తగ్గడం జరిగింది. రాష్ట్రంలో ధర్నాలు, నిరసనలు కనిపించకుండా, వినిపించరాదనే భావంతో ఇందిరాపార్క్ వద్ద చౌక్‌ను ఎత్తివేశారు. అలా కార్పొరేట్ ఎలక్ట్రానిక్ అండ్ ప్రింట్ మీడియాను నియంత్రిస్తూ అధికార దర్పంతో ప్రభుత్వ వ్యతిరేకత ఎక్కడికి అక్కడ కానరాకుండా నయానో, భయానో మేనేజ్ చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యమానికి పురికొల్పిన అంశాలను పరిశీలిద్దాం.నీరు,నిధులు, నియామకాలు ఈ మూడింటిలో తాగునీరు, సాగునీరు విషయంలో పురోగతి సాధించినప్పటికీ, ఎక్కువ నిధులు కాళేశ్వరం ప్రాజెక్టుకు ఖర్చుచేయడం జరిగింది. తీరా ఎన్నికల ముందు ఈప్రాజెక్టు కాళేశ్వరం ప్రాజెక్టు నుండి నిధులు అన్యాక్రాంతమైనట్లు ప్రజలు భావిస్తుండంతోనే ఈ వ్యతిరేకతకు దారితీసినట్లు విశ్లేషకుల అభిప్రాయం. నిధులు అనేక సంక్షేమ పథకాల పేరుతో ఓటు బ్యాంకుగా మార్చుకున్నారన్న అపవాదు నేడు నిజమని ప్రజలు భావించడం కనిపిస్తుంది. రైతుబంధు,బీసి బంధు, దళితబంధు, పెన్షన్లు, డబుల్ బెడ్ రూములు, మన ఊరు మనబడి ఇలా అనేక పథకాలు ఆరంభించి నిధుల కొరతతో కొద్ది మందికి అందివ్వడం అది కూడా వారి పార్టీ క్యాడర్‌కు ఇవ్వడంతో ప్రజల్లో వ్యతిరేకత పైకి కనిపించకుండా ఒక్కసారిగా ఓటు ద్వారా వ్యక్తమైంది. నాయకులు నియోజక వర్గంలో భూదందా చేయడం ధరణితో రైతుబంధు పొందుటకు ఒకరి భూమిని ఇంకొకరికి మార్చడంవల్ల లబ్ధిని పొందడం జరిగింది. రైతుబంధుకు నిర్దిష్టత లేకపోవడంతో ఈ పథకం ద్వారా పేదలకన్నా ధనవంతులే ఎక్కువ లబ్ధి పొందడం లాంటి వాస్తవాలను ప్రజలు ఆలస్యంగా గుర్తించారు. దీంతో ప్రభుత్వ వ్యతిరేకత ప్రజల్లో పెరిగిపోయింది. మద్యం విధానం మీద ఉన్న శ్రద్ధ విద్య, వైద్యం, వ్యవసాయం, నిరుద్యోగం, తదితర రంగాలపై లేకపోవడం గ్రహించారు. పరిశ్రమల పేరుతో ఎన్నోప్రభుత్వ భూములను ఉచితంగా ఇవ్వడం,ఆర్థికలోటును పూడ్చుకోవడానికి ప్రభుత్వ భూములు అమ్మడం లాంటి చర్యలు ప్రజలను పునరాలోచించేలా చేశాయి. ప్రచారానికి అక్కడికక్కడ కొన్ని వైద్య,విద్యా కళాశాలలను చూపి ప్రచారం పొందినప్పటికి,రాష్ట్రంలో చాలా చోట్ల విద్యా,వైద్య మౌలిక వసతులు లేక సిబ్బంది కొరత కనీసం పారిశుద్ధ్య కార్మికులు లేక దుర్భరస్థితిలో కొనసాగుతుందని తన మనుమడే స్పందించిన తీరుతో అర్థమవుతుంది. నియామకాలు తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే లక్షలాది ఉద్యోగాలు మన నిరుద్యోగులకు దక్కుతాయనే ఆశలు కల్పించడంతో ఉద్యమ కాలంలో నిరుద్యోగ యువత ఆకర్షితులై కాలేజీలను,యూనివర్సిటీలను వదిలి తెలంగాణ ఉద్యమంలో ప్రాణాన్ని పణంగా పెట్టి పాల్గొని ఉద్యమానికి స్ఫూర్తి నింపారు. ఆ క్రమంలో ఎన్నికల్లో ఇచ్చిన నిరుద్యోగ భృతిహామీని అమలు చేయకపోవడం చూసిన నిరుద్యోగుల్లో వ్యతిరేకత రోజురోజుకూ పెరిగిపోయింది. ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ రాకపోవడం, వచ్చినవి పరీక్షలు వాయిదా వేయడం లాంటి లేదా రద్దు చేయడం జరిగింది. ఇలా నిరుద్యోగ యువత విలువైన జీవితాలతో చెలగాట మాడడం ఆత్మగౌరవ పాలనలో జరిగింది. టీఎస్పీఎస్సీ పరీక్షలలో అవకతవకలు జరగడం చూసిన నిరుద్యోగుల్లో ప్రభుత్వ వ్యతిరేకత అకాశాన్నింటింది. తెలంగాణ రాష్ట్రం వస్తే మన నిధులు మనకే, మన నియామకాలు మనవే అన్న ఆశలు ఆవిరైపోవడంతో అమరుల త్యాగాలు రాజకీయ నాయకుల లబ్ధి కోసమో, ముఖ్యమంత్రి పదవుల కోసమే! అని ఆలోచనలో పడ్డారు యువత. రాజకీయ ఖాళీలను భర్తీ చేసినంత టైం బాండ్‌తో నిరుద్యోగుల నియామకాలు చేయకపోవడం చూసినారు.నిరుద్యోగుల ఆత్మహత్యలతో కూడా ఆత్మగౌరవపాలకుల్లో కదలికలేకపోవడంతో వ్యతిరేకత అంతకంతకు పెరిగిపోయింది. ఉద్యోగులు ఉద్యమ కాలంలో ఉద్యమ పార్టీ బలపడడానికి చేతనైన సహాయం చేశారు.సహాయ నిరాకరణ,సకల జనుల సమ్మె లాంటి అనేక ఉద్యమాలకు ఊపిరి పోశారు. మా ప్రభుత్వం వస్తే దేశంలోనే ఎక్కువగా వేతనాలు పెంచుతామని నమ్మబలికినారు. అధికారంలోకిరాగానే ప్రభుత్వ ఉద్యోగుల హక్కులను హరిస్తూ క్రమేపీ వారి సమస్యలు గుట్టలుగా పెరిగినాయి తప్ప ఏ ఒక్కటి ఈ ప్రభుత్వం పరిష్కరించిన పాపాన పోలేదు. పైగా ఫ్రెండ్లీ గవర్నమెంట్ పేరుతో కొద్దిమంది సంఘ నాయకులను చేరదీసుకొని వారికి పదవుల ఆశలు కలిపించి ఉద్యోగులను మోసంచేశారు. కనీసం కరవు భత్యంకూడా ఇవ్వలేని స్థితి. అధికార వికేంద్రీకరణ పేరుతో జిల్లాలు, మండలాలు పెంచి నియామకాలు లేకపోవడంతో ఒత్తిడిలో ఉద్యోగులు విధులు నిర్వహించాల్సి వస్తుంది వాస్తవం కాదా! అంతేకుకుండా గత ప్రభుత్వాల కాలంలో మొదటి తారీఖు వేతనాలు, ప్రతి ఆరు నెలలకోసారి డీఏ, ఐదేళ్లకోసారి పీఆర్‌సీ ఇచ్చే సంస్కృతికి విఘాతం కలిగించారు. ఆర్థికంగా ఉద్యోగులు నష్టపరచడం జరిగింది. ఒకటో తారీఖు కాదు కదా 15వతారీఖు కూడా వేతనాలు పడని దుర్భర స్థితికి నెట్టివేయబడింది మన ఆర్థికవ్యవస్థ. ప్రభుత్వ ఉద్యోగుల బ్యాంకు రుణాలు కట్టలేక వారి పరపతి దెబ్బతిని కుటుంబంలో సమాజంలో కక్కలేకమింగలేక జీవితాలను గడుపుతున్నారు. అలా వారిబాధను చెప్పడానికి ప్రగతి భవన్‌లో అవకాశం కల్పించకుండా తన ఏకాసామ్య పద్ధతిలో ప్రజా సమస్యలను కూడా పరిష్కరించకపోవడంతో ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ప్రయాణికులు, కార్మికులను ఎన్నో అవస్థలపాలు చేశారు. సమస్యలు పరిష్కరించకుండా ఎగతాళి చేసినారు. వారి అవసరం కోసం ప్రభుత్వంలో కలిపారు.అందుకు కూడా వాటి ఆస్తులపై కన్ను పడిందని ప్రతిపక్షాల వాదన కూడా ఉంది. తెలంగాణ రాష్ట్రాన్ని పాలిస్తూనే ఉద్యమ పార్టీ టిఆర్ఎస్‌ను ఆ తర్వాత జాతీయ స్థాయిలో బీఆర్ఎస్‌గా మర్చడం జాతీయ రాజకీయాలంటూ రాష్ట్ర పాలన గాలికి వదిలేసి దేశం చుట్టిరావడంచూశాం. గతంలో కొండగట్టు ప్రమాదంలో మరణించిన వారికి కనీసం మాన వీయ కోణంలో అయినా పరామర్శించకపోవడం, రాష్ట్ర ప్రజలను కలవకపోవడం,రైతు రుణమాఫీ చేయకపోవడంతో రైతు ఆత్మహత్యలు జరిగినా చలించలేదు. మిగులు రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చడం, టిఆర్ఎస్‌పార్టీ విస్తరణకు ప్రభుత్వ నిధులు ఖర్చుచేయడం ఇదంతా ప్రజలు గమనించడం జరిగింది.ప్రధాని అధికారిక పర్యటకు రాష్ట్రానికి వచ్చినప్పుడు ప్రోటోకాల్ మేరకు వారికి స్వాగతం పలకకపోవడం,దళిత ముఖ్యమంత్రిని చేస్తానన్న ఉద్యమకాలం నాటి మాట నిలుపుకోకపోవడం, లిక్కర్ స్కామ్‌లో కవితను అరెస్టు చేస్తారననే రాజకీయ పరిణామాలకు తలొగ్గిమళ్లీ ప్రధానిని ప్రాధేయపడడం, ఇలాం ఒక్కమాట మీద నిలబకుండా దంద్వ విధానాలు పాటించడాన్ని ప్రజలు లేటుగా గుర్తించడం జరిగింది. ఉద్యమ పార్టీలో కుటుంబ పౌరసత్వంపెరిగిపోయింది. వ్యక్తి ఆరాధన పెరిగిపోయింది. ఎంతటి వ్యక్తినైనా విమర్శించడం. అవసరంకోసం వెంటనే ప్రాధేయపడడం గమనార్హం. ప్రధానంగా ఉద్యమ కాలంలో పనిచేసిన నాయకులకు పొగబెట్టి బయటకు వెళ్లగొట్టడం,ఉద్యమాన్ని అణిచివేసిన నాయకులను మంత్రులుగా చేయడం, ఇలా అనేక తప్పుల మీద తప్పులు చేస్తూ అధికారం ఎల్లకాలం ఉండదనే వాస్తవాన్ని విస్మరించి వారి ఒక్కరి సొంతం అన్నట్లుగా వ్యవహరించారు. వారి చుట్టూ ఒక భజన సంఘం (కోటరి)ఆహా ఓహో అంటూ వ్యతిరేకత కనిపించకుండా చేశారు.ప్రజలు అన్ని పార్టీల సభలకు అధిక సంఖ్యలో హాజరైనట్టే. రాష్ట్రాన్ని తెచ్చిన మన్నపార్టీకి ఓటుతో పదేళ్ల అధికారం ఇచ్చాం. ఇక చాలు మీ వ్యవహారం బాగాలేదు. మార్పుకోసం ఇచ్చామంటున్న పార్టీ నాయకులకు ఒక్క అవకాశం ఇవ్వండని అభ్యర్థించిన కాంగ్రెస్‌కు మరోఅవకాశం ఇచ్చారు.అధికారం ఇచ్చేది. అహంకారం తలకెక్కుతే అధఃపాతాళానికి నొక్కేది ప్రజలే. ●

# అధ్యక్ష ఎన్నికల బరిలో స్వతంత్ర అభ్యర్థిగా పుతిన్



**మాస్కో, డిసెంబరు 16:** రెండుదశాబ్దాలుగా రష్యాపై ఏకఛ్ఛత్రాధిపత్యం వహిస్తున్న అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్ ఐదోసారి అధ్యక్ష ఎన్నికలకు సై అంటున్నారు. వచ్చే ఏడాదిజరిగే ఎన్నికల్లో ఆయన పోటీచేస్తానని ప్రకటించారు. గతంలోవలే ఈసారి ఆయన స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈమేరకు క్రెమ్లిన్ సీనియర్ చట్టసభ్యులను ఉటంకిస్తూ రష్యా అధికార మీడియాలో కథనాలు వచ్చాయి. అటు అధికార యునైటెడ్ రష్యా పార్టీప్రతినిధులు కూడా ఇదే అంశాన్ని ప్రకటించారు. ఐదోసారి అధ్యక్ష ఎన్నికల్లో పుతిన్ పోటీచేసేందుకు పార్టీ ఆయనకు పూర్తిమద్దతుప్రకటించింది. అయినా కూడా ఆయన స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేయాలనినిర్ణయించు కున్నట్లు పార్టీ సీనియర్ అధికారి ఆండ్రీ టర్చక్ చెప్పినట్లు రష్యా కథనాలు పేర్కొన్నాయి. అయితే ఇందుకు గలకారణం మాత్రం తెలియరాలేదు. స్వతంత్ర అభ్యర్థిగా పుతిన్‌కు మద్దతు కూడ గట్టేందుకు త్వరలోనే దేశవ్యాప్తంగా సంతకాల సేక రణ చేపట్టనున్నట్లు తెలుస్తోంది. 71 ఏళ్ల పుతిన్‌కు ఈ ఎన్నికలు నామమాత్రమే. కొత్తచట్టాలకారణంగా పుతిన్‌ను వ్యతిరేకించే విమర్శకులు, ప్రత్యర్థులు జైలుపాలు కావడం లేదా దేశం వీడి పారిపోవడం వంటివిజరిగాయి. మరోవైపుఉక్రెయిన్‌పై యుద్ధంతో ప్రజలనుంచి ఆయనకు మద్దతు లభించింది. సరైన ప్రత్యర్థిలేకపోవడం అధికారిక మీడియా మద్దతుతో వచ్చే ఎన్నికల్లో పుతిన్ ఎన్నిక లాంఛనప్రాయమే నని తెలుస్తోంది. 2024 మార్చి 17నరష్యాలో అధ్యక్ష ఎన్నికలు జరగనున్నాయి. ప్రధాని అధ్యక్షుడు పదవి ఏదైన రెండుదశాబ్దాలుగా పుతిన్ అధికారంలోకొనసాగుతున్నారు. సోవియట్ పాల కుడు జోసెఫ్ స్టాలిన్‌కంటే ఎక్కువకాలం పదవిలో కొనసాగారు. ఆయన ప్రస్తుతం ఆరేళ్లపదవీకాలం 2024లో ముగుస్తుంది. గతంలో అధ్యక్షుడు వరుసగా రెండుసార్లు మాత్రమే పోటీచేయాలన్న నిబంధన ఉండేది.అయితేరాజ్యాంగ సవరణ ద్వారా మరో రెండుసార్లు అధ్యక్షపదవికి పోటీచేసేందుకు వీలు కల్పించే ఒక చట్టాన్ని 2020లో తీసుకు వచ్చారు. ఇందుకుప్రజలు కూడా అనుకూలంగా ఓట్లువేసారు. దీనితో 2036 వరకూ పుతిన్ ఆపదవిలో కొనసాగేందుకు వీలు కలుగుతోంది.



# చొరబాటుకు సరిహద్దుల్లో 250-300 మంది ఉగ్రవాదులు

**శ్రీనగర్,డిసెంబరు16:** జమ్ముకశ్మీర్ సరిహద్దులో 300 వందల మంది ఉగ్రవాదులు నక్కి ఉన్నారని, వారంతా భారత్‌లోకి చొరబడేందుకు వేచి చూస్తున్నారని బీఎస్ఎఫ్ ఐజీ వెల్లడించారు. ఈ మేరకు నిఘా వర్గాలనుంచి సమాచారం వచ్చినట్లు తెలిపారు. జమ్మూకశ్మీర్‌లో అంతర్జాతీయ సరిహద్దు దాటుకుని దేశంలోకి చొరబడేందుకు ఉగ్రమూకలు చేసే ప్రయత్నాలను భారతసైన్యం ఎప్పటి కప్పుడు తిప్పి కొడుతూనే ఉంది. అయినప్పటికీ దాదాపు 300 మంది ఉగ్రవాదులు భారత్‌లోకి చొరబడేం దుకు సరిహద్దు వెంబడి వేచిచూస్తున్నారని సరి హద్దు దళ భద్రతా దళం ఉన్నతాధికారి ఒకరు వెల్లడించారు. ముష్కరులను అడ్డుకునేందుకు భద్రతా బలగాలు అప్రమత్తంగా ఉన్నాయని తెలిపారు. దక్షిణ కశ్మీర్‌లోని పుల్వామా జిల్లాలో బీఎస్ఎఫ్ ఐజీ అశోక్ యాదవ్ శనివారం మీడియాతో మాట్లాడారు. 'భారత్‌లోకి అక్రమంగా చొరబడేందుకు 250-300 మంది ఉగ్రవాదుల చొరబడగాని ప్రయత్నిస్తున్నారని నిఘా వర్గాల నుంచి సమాచారం అందింది. అయితే, బీఎస్ఎఫ్, సైన్యం అలర్ట్‌గా ఉందని దాన్ని భగ్నం చేస్తామని వెల్లడించారు. గత కొన్నేళ్లుగా కశ్మీరీ ప్రజలు, భద్రతా దళాల మధ్య అనుబంధం పెరిందని ఐజీ తెలిపారు. ప్రజల సహకారంతో ఈ ప్రాంతాల్లో అభివృద్ధి పనుల వేగంగా పూర్తిచేయగలుగు తామని అన్నారు.

జమ్మూ కశ్మీర్‌లో ఇటీవల కొన్నేళ్లలో ఉగ్రవాదుల చొరబాటు ఘటనలు తగ్గుముఖం పట్టి నప్పటికీ అడపాదడపా పర్వత ప్రాంతాలు, అడవుల గుండా ముష్కరులు సరిహద్దును దాటేందుకు యత్నిస్తునే ఉన్నారు. వారికి బీఎస్ఎఫ్ దళాలు ఎప్పటి కప్పుడు అడ్డుకుంటూనే ఉన్నారు. మరోవైపు జమ్మూ కశ్మీర్‌లో ఉగ్రవాద ఘటనలు కూడా తగ్గినట్లు ఇటీవల కేంద్రమంత్రి అమిత్ షా పార్లమెంట్‌కు వెల్లడించారు. పదేళ్ల క్రితంతో పోలిస్తే కశ్మీర్‌లో ఉగ్రదాడు ఘటనలు 70 శాతం, పౌర మరణాలు 72శాతం, భద్రతా దళాల మరణాలు 59శాతం తగ్గుముఖం పట్టాయని ఆయన తెలిపారు.

## భద్రతా వైఫల్యం కేసులో ఆరోనిందితుడు అరెస్టు

**న్యూఢిల్లీ, డిసెంబరు 16:** పార్లమెంటుభద్రతా వైఫల్యం కేసుకు సంబంధించి ఆరో నిందితుడు మహేష్‌కుమావత్‌ను అరెస్టుచేసిన ప్రత్యేక పోలీసులు నిందితుడిని పాటియాలా హౌస్ కోర్టుకు హాజరుపరచగా ఏడురోజుల పోలీస్ కస్టడీకి అనుమతించారు. ఈ ఘటనలో మాస్టర్‌మైండ్ లలిత్‌ఝా ఢిల్లీనుంచి తప్పించుకునేందుకు సహక రించాడని మహేష్‌పై అభియోగాలున్నాయి. లలిత్‌ఝాతోపాటే మహేష్‌కూడా స్వయంగా పోలీస్ స్టేషన్‌కు వచ్చాడు. వీరిద్దరినీ స్పెషల్‌సెల్‌కు అక్కడిపోలీసులు అప్పగించారు. ఆ తర్వాత ఇంటరాగేషన్‌చేసారు. నిందితులు రూపొందించిన భగత్‌సింగ్ ఫాన్‌క్లబ్ పేజిలో సభ్యుడుగా చేరాడు. కుమావత్‌పై సాక్ష్యాలను తారుమారుచేసి విధ్వంసంచేసేందుకు కృషిచేసాడని, నేరపూరిత కుట్రకు పాల్పడ్డాడని పోలీసులు చెప్పారు. 15 రోజులు కస్టడీ కోరిన పోలీసులకు న్యాయమూర్తి ఏడురోజుల కస్టడీకి అనుమతించారు. అలాగే పోలీ సులు పార్లమెంటులో జరిగిన సంఘటన సీన్‌ను రీక్రియేట్‌చేసేందుకు అనుమతికోరినట్లు తెలిసింది. పశ్చిమబెంగాల్‌నుంచి వచ్చిన లలిత్‌ఝా ఈ మొత్తం వ్యవహారానికి కీలక సూత్రధారి అని ఆతడే మాస్టర్‌మైండ్ అని పోలీసులు చెపుతున్నారు.

# ఆఫీసు, ఇంట్లో ఉంటా..దమ్ముంటే దాడిచేయండి

## ఉల్ఫా ఉగ్రవాదులకు అసోం డిజిపి ఛాలెంజ్



**గువాహతి, డిసెంబరు16:** ఉల్ఫా ఉగ్రవాదులు దమ్ముంటే తనను టార్గెట్‌చేయాలని, తాను కహిలి పారాలోని తన కార్యాలయంలోను, ఉలుబరిలోని తన నివాసంలోను ఉంటానని, ఎప్పుడైనా సరే తనను టార్గెట్‌చేసుకోవచ్చని అసోం డిజిపి జిపి సింగ్ సవాల్‌చేసారు. సామాన్య మానవులపై వారి ప్రతాపం దేనికని ఆయన ఆగ్రహం వ్యక్తంచేసారు. ఉల్ఫా ఉగ్రవాదులు నిరంతరం తనపైనే ఆరోపణలుచేస్తారని, తనపేరునే స్మరిస్తారని, తనను ఎప్పుడైనా సరే టార్గెట్‌చేసుకోవచ్చని ఉల్ఫా ఉగ్రవాదులకు డిజిపి సవాల్ విసిరారు. గడచిన కొన్ని నెలలుగా పోలీసులు కొన్ని ముఖ్యమైన కేసులు విచారణ చేస్తున్నారని, అసోం పబ్లిక్ సర్వీస్ కమిషన్ క్యాష్ ఫర్‌జాబ్స్ కుంభకోణం, కాల్‌సెంటర్‌కేసు వంటివి దర్యాప్తు వేగం అయ్యాయని, ఈలోపు కొన్ని మందుపాతరలు పేలాయని అందువల్ల పోలీసులు అటుగా వెళ్లాల్సి వచ్చిందన్నారు.

ఇలాంటి దుశ్చర్యల వల్ల సామాన్య మానవులు ఇబ్బందులు పడుతు న్నారన్నారు. జోర్హాట్‌లో జరిగిన పేలుడు తమదేనని ఉల్ఫా ఉగ్రవాదులు ప్రకటించిన సంగతి తెలిసిందే. జోర్హాట్‌లోని లిచుబరి ప్రాంతంలోని ఒక డస్ట్‌బిన్ సమీపంలో పేలుడు సపంభవించింది.

అయితే ఎలాంటి నష్టం లేదు. అయితే ఇందుకు సంబం ధించి పరిసర ప్రాంతాల్లో నిందితులను పట్టుకునేందుకు భారీ ఎత్తున గాలింపు జరుపు తున్నారు. అదేవిధంగా నవంబరులో కూడా టిన్ సుకియా ప్రాంతంలోని దిరక్‌లో గ్రేనేడ్ పేలింది. ఇందుకు సంబంధించి ఒక వ్యక్తిని అరెస్టుచేసారు. ఈనెల 9వ తేదీ సిఆర్‌పిఎఫ్ శిబిరం వద్ద పేలుడు సంభవించింది. అసోంలో మిగిలి ఉన్న ఉగ్రవా దులను ఏరివేసేందుకు తామంతా కట్టుబడి ఉన్నా మని రాష్ట్ర అభివృద్ధికి ప్రతిబంధకంగా మారిన వారిని ఉపేక్షించేదిలేదన్నారు.

ప్రాణత్యాగా నికి సైతం వెనుకంజవేసేది లేదని డిజిపి చెప్పారు. రాష్ట్ర అభివృద్ధి,ప్రగతికోసం కృషిచేసేవారికి వెన్నంటి నడుస్తుందని డిజిపి సింగ్ స్పష్టంచేసారు. ఈకేసులో ఎన్ఐఎతో కలిసి దరానయప్తు జరుపు తున్నట్లు తెలిపారు.

ఇటీవలి రెండుచోట్ల జరిగిన పేలుళ్లపైప న్ఐఎ, కేంద్ర ఇంటెలిజెన్స్ ఏజెన్సీలతో తరచూ సంప్ర దింపులు జరుపుతున్నామని, తదుపరి చర్యలుంటా యన్నారు. ఉల్ఫా వేర్పాటువాదులను ఉగ్రవాద చర్యలకు పాల్పడితే సహించేదిలేదన్నారు.

## కేరళలో మళ్లీ పెరుగుతున్న మహమ్మారి కరోనా

### ఒక్క రోజులోనే 19 వరకూ కొత్తకేసులు, ఇద్దరు మృతి

**తిరువనంతపురం, డిసెంబరు 16:** కేరళలో మరోసారి మహమ్మారి ఉధృతం అవుతోంది. కనుమరుగయిందనిభావిస్తున్న తరుణంలో కరోనా వైరస్‌కేసులు రాష్ట్రంలో పెరుగుతున్నాయి. కేరళలో ఒక్కసారిగా కరోనా కేసులు తాజాగా 19వరకూ నమోదయ్యాయి. కొవిడ్‌కారణంగా ఇద్దరు మృతి చెందినట్లు అధికారికంగానే ప్రకటించారు. ప్రభుత్వ లెక్కలప్రకారం రాష్ట్రంలో నవంబరునెలలో 470 కేసులు నమోదుకాగా డిసెంబరు మొదటి పదిరోజుల్లోనే 825 కొతనతకేసులు నమోదు కావడం గమనార్హం. శ్వాస సంబంధిత లక్షణాలతో ఆసుపత్రిలో చేరిన రోగుల్లో కొవిడ్‌కేసులు గుర్తించినట్లు వైద్యులు వెల్లడించారు. ఒమిక్రాన్ జెఎన్1 సబ్‌వేరియంట్‌ను కేరళ గుర్తించినట్లు నివేదికలు ఉన్నప్పటికీ వైరస్‌పై నిరంతర పర్యవేక్షణ అవసరమని అధికారులు స్పష్టంచేసారు. కరోనా కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ప్రభావితప్రాంతాల్లో కేరళ ప్రభుత్వం ఆంక్షలు, నివారణ చర్యలుచేపట్టేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం.

# నిధుల సేకరణకోసం కాంగ్రెస్ క్రౌడ్ ఫండింగ్!



**న్యూఢిల్లీ, డిసెంబరు 16:** దేశంలో అతిపురాతన రాజకీయ పార్టీగా పేరున్న కాంగ్రెస్ పార్టీ ఇపుడు నిధుల కొరతతో అల్లాడుతోంది. ముఖ్యంగా పదేళ్లపాటు అధికారంలో లేకపోవడం వచ్చే ఎన్నికల్లోను కచ్చితంగా అధికారంలోకి వస్తుందన్న గ్యారంటీ లేకపోవడంతో నిధుల రాక బాగా తగ్గింది. దీనితో వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో పోటీకి నిధులలేమితో ఇబ్బందులు పడుతోంది. ఈనేపథ్యంలో పార్టీ 18వ తేదీ 138వ వ్యవస్థాపక దినోత్సవాన్ని నిర్వహిస్తోంది. అదే సమయంలో నిధుల సేకరణను కూడా చేపట్టనున్నట్లు పార్టీనేతలు చెపుతున్నారు. డొనేట్‌ఫర్‌దేశ్ పేరుతో ఆన్‌లౌఇన్‌లో ఒక్రౌడ్‌ఫండింగ్ అంటే బహిరంగ నిధులసేకరణ చేపట్టేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధం అవుతోంది. పార్టీ వార్షికోత్సవం రోజునుంచే రూ.138ల వంతున విరాళాలను సేకరించాలని నిర్ణయించినట్లు సమాచారం. 138 గణాంకాలను మల్టిపుల్స్‌లో విరాళాలు అందించాలనికోరుతోంది. ఈమేరకు ఎఐసిసి కోశాధికారి అజయ్ మాకెన్ ఒక ప్రకటన కూడాచేసారు. 1920-21లో మహాత్మాగాంధీ జాతీయోద్యమానికి ఇలాగే నిధుల సేకరణకోసం చరిత్రాత్మకమైన తిలక్‌స్వరాజ్‌ఫండ్ కార్యక్రమం చేపట్టారు. దాని స్ఫూర్తితోనే ఇపుడు కాంగ్రెస్ పార్టీ ఆన్‌లైన్ నిధుల సేకరణ జాతాను చేపడుతున్నట్లు పార్టీ నేతలు చెపుతున్నారు సమాన వనరుల పంపిణీ, అవకాశాలతో సమృద్ధిగా ఉన్న భారత దేశాన్ని సృష్టించడంలో తమ పార్టీని బలోపేతం చేయడం లక్ష్యంగాపెట్టుకుందని పార్టీప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ తెలిపారు. పార్టీఆవిర్భవించి 138 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా పార్టీ బలోపేతానికి కాంగ్రెస్ ఖాతాలో 1389, 1380, 13800 చొప్పున విరాళాలు అందించాలని దేశ ప్రజలకు విజ్ఞప్తిచేస్తున్నట్లు అజయ్‌మాకెన్ తెలిపారు. ఈ నిధుల సేకరణద్వారా మెరుగైన భారత్‌కోసం కాంగ్రెస్ పార్టీకి తోడ్పాటు అందించాలని ఆయన సూచించారు.

# నిరుద్యోగం నిస్పృహాలతోనే పార్లమెంటులోకి చొరబాట్లు: రాహుల్



**న్యూఢిల్లీ,డిసెంబరు16:** లోక్‌సభ కార్యకలాపాలు కొనసాగుతోన్న వేళ.. విజిటర్స్ గ్యాలరీ నుంచి ఇద్దరు వ్యక్తులు సభలో దూకి అలజడి సృష్టించిన సంగతి తెలిసిందే. దీనిపై తాజాగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. నిరుద్యోగం వల్లే ఈ ఘటన జరిగిందని మీడియాతో వ్యాఖ్యానించారు. 'పార్లమెంట్‌లో భద్రతా వైఫల్యం నిజంగానే జరిగింది. కానీ అది ఎందుకు జరిగిందనేది ముఖ్యం అందుకు కారణం నిరుద్యోగం. మోడీ విధానాల వల్ల దేశ ప్రజలకు ఉపాధి దొరకడంలేదు. ప్రస్తుతం దేశపౌరులు ఎదుర్కొంటున్న అతి పెద్ద సమస్య నిరుద్యోగం' అని రాహుల్ కేంద్ర ప్రభుత్వ విధానాలను ఎండగట్టారు. ద్రవ్యోల్బణంతోనూ ప్రజలు సతమతమవుతున్నారని వెల్లడించారు. లోక్‌సభ కార్యకలాపాలు కొనసాగుతున్న వేళ .. విజిటర్స్ గ్యాలరీ నుంచి ఇద్దరు వ్యక్తులు సభలోకి దూకి అలజడి సృష్టించన సంగతి తెలిసిందే. ఈ ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఆ సమయంలో సభలో రాహుల్ కూడా ఉన్నారు. ఈ ఘటనకు సంబంధించి కీలక విషయాలు బయటకు వస్తున్నాయి. దేశంలో అరాచం సృష్టించేందుకు నిందితులు కుట్రలు పన్నారని తద్వారా తమ డిమాండ్లు నెరవేర్చేలా ప్రభుత్వాన్ని ఒత్తిడి చేయాలనుకున్నారని పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనలో కీలక నిందితుడైన లలిత్ ఝాకు కోర్టు ఏడు రోజుల పోలీసు కస్టడీ విధించింది. అతడ్ని విచారించేందుకు వీలుగా 15రోజుల పాటు కస్టడీకి అప్పగించాలని పోలీసులు కోరగా 7రోజలకే అనుమతి లభించింది. ఈ కేసులో నిందితులు సాగర్, మనోరంజన్ నీలం, శిందేలకు కూడా కోర్టు 7రోజుల పోలీసు కస్టడి విధించింది.

# నడిసముద్రంలో విదేశీ నౌక హైజాక్

## రంగంలోకి భారత్ నేవీ




**వాల్లెట్టా(మాల్టా),డిసెంబరు16:** ఐరోపా ద్వీపం దేశం మాల్టాకు చెందిన ఓ వాణిజ్యనౌక అరేబియా సముద్రంలో హైజాక్‌కు గురైంది. సోమాలియా వెళ్తున్న ఎంవీ రుయెన్ నౌకలోకి కొందరు సముద్రపు దొంగలు చొరబడ్డారు. ఈ నౌక నుంచిమేడే కాల్ రావడంతో భారత్ నౌకాదళం అప్రమత్తమైంది. దాన్ని కాపాడేందుకు ఎయిర్‌క్రాఫ్ట్, యుద్ధ నౌకను రంగంలోకి దించింది. ఈ మేరకు భారత నేవీ శనివారం అధికారిక ప్రకటనలో వెల్లడించింది. 'డిసెంబర్ 14 రాత్రి సమయంలో ఎంపీ రుయెన్ నౌక యూకే మెరైన్ ట్రేడ్ ఆపరేషన్స్ పోర్టల్‌లో మేడే సందేశం పంపింది. నౌకలోకి ఆరుగురు గుర్తుతెలియని వ్యక్తులు ప్రవేశించారని ఆ మెసేజ్ సారాంశం. దీంతో భారత నేవీ వేగంగా స్పందించింది. అరేబియా సముద్రంపై గస్తీ కాస్తున్న నావల్ మార్టైం పెట్రోల్ ఎయిర్‌క్రాఫ్ట్, గల్ఫ్ ఆఫ్ ఎడెన్‌లో విధుల్లో ఉన్న యాంటీ పైరసీ పెట్రోల్ యుద్ధ నౌకను అప్రమత్తం చేసింది అనినేవీ తెలిపింది. హైజాక్ గురైన ఆ నౌకలో 18 మంది సిబ్బంది ఉన్నారు.

నౌకపై వారు నియంత్రణ కోల్పోయినట్లు యూకే మెరైన్ ట్రేడ్ ఆపరేషన్స్ వెల్లడించింది. రుయెన్‌నౌకకు సాయం చేసేందుకు భారత నేవీ విమానం, యుద్ధ నౌక అక్కడకు చేరుకున్నాయి. ప్రస్తుతం అది సోమాలియాతీరం దిశగా ప్రయా ణిస్తోంది. దీనిపైనుంచే నేవీ ఎయిర్‌క్రాఫ్ట్ ప్రయాణిస్తోంది. మరోవైపు శనివారం తెల్లవారు జామున భారత యుద్ధనౌక విజయవంతంగా రుయెన్ నౌకను అడ్డగించినట్లునేవీ తెలిపింది. పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నట్లు పేర్కొంది. 2017 తర్వాత సోమాలియా పైరెట్లు నౌకలపై జరిపిన తొలి అతిపెద్ద దాడి ఇదే, ఈ నేపథ్యంలో అరేబియా సముద్రంలో ప్రయాణిస్తున్న నౌకలకు యూకే నౌకాదళం హెచ్చరికలు పంపింది. సోమాలియా తీరం సమీపంలో అప్రమత్తంగా ఉండాలని సూచించింది. పరిస్థితులు అనుమానస్పదంగా ఉంటే తక్షణమే రిపోర్ట్ చేయాలని తెలిపింది.

# జనాభా గణన తర్వాతే మహిళా రిజర్వేషన్


## నిర్మాలా సీతారామన్ వెల్లడి



**న్యూఢిల్లీ,డిసెంబరు16:** మహిళా రిజర్వేషన్ బిల్లు ఎప్పటి నుంచి అమల్లోకి వస్తుందో కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. 2024 జనాభా లెక్కల తర్వాత మహిళ రిజర్వేషన్ బిల్లు అమలుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. మహిళా రిజర్వేషన్ బిల్లు కోసం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చేసిన కృషి ప్రశంసనీయమని అన్నారు. దక్షిణ కన్నడ జిల్లాలో రాణి అబ్బక్క స్మారక తపాలబిళ్లను కేంద్రమంతి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మహిళా రిజర్వేషన్ బిల్లులకోసం ప్రధాని మోడీ చేసిన కృసి ప్రశంసనీయమని, జాతి నిర్మాణంలో మహిళల పాత్ర గణనీయమైనదని ప్రధాని భావిస్తుంటారని మహిళా రిజర్వేషన్ బిల్లు ద్వారా దానికి వాస్తవ రూపం కల్పించారని అన్నారు.

మహిళా రిజర్వేషన్ బిల్లు ద్వారా లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలలో మహిళలకు 33శాతం రిజర్వేషన్‌ను కల్పించను న్నారు. గత సెప్టెంబర్‌లో ఈ బిల్లును పార్లమెంటు ఉభయ సభలు ఆమోదించగా సెప్టెంబర్ 29 దీనికి రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము ఆమోదముద్ర వేశారు. పోర్చుగీసువారికి ఎదురొడ్డిన వీరవతని రాణి అబ్బక్క అని, 16శతాబ్దానికి చెందిన ధీరవనిత అని నిర్మలా సీతారామన్ ప్రశంసించారు. సామ్రాజ్యవాద శక్తులలో పోరాడిన ఎందరో వెలుగులోని రాని వీరుల చరిత్రను డాక్యు మెంటేషన్ చేసేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని అన్నారు. మహిళా స్వాతంత్ర్య సమరయోధుల చరిత్రపై మూడు పుస్తకాలను తెచ్చేందుకు 'అమర్ చిత్ర కథ'తో కేంద్ర సాంస్కృతిక సంస్థ ఒప్పందం చేసు కుందని తెలిపారు. కోస్టర్ కర్ణాటకలో రాణి అబ్బక్కపేరుతో సైనిక స్కూల్ ఏర్పాటు జరుగుతుందన్న ఆశాభా వాన్ని నిర్మలా సీతారామన్ వ్యక్తం చేశారు.

## కువైట్ పాలకుడు షేక్ నవాఫ్ కన్నుమూత



**కువైట్ సిటీ,డిసెంబరు16:** కువైట్ పాలకుడు షేక్ నవాఫ్ అల్ అహ్మద్ అల్ సబా శనివారం కన్ను మూశారని రాజభవన్ వర్గాలు వెల్లడించాయి. 2020 నుంచి కేవలం మూడేళ్ల పాటు కువైట్‌ను పాలించారు. 'కువైట్ పాలకుడి మృతిపట్ల తీవ్రమైన బాధతో సంతాపం తెలియజేస్తున్నాం అని ప్రభుత్వ మీడియా సంస్థ వెల్లడించింది. ఆయన వయసు 86 సంవత్సరాలు. మునుపటి పాలకుడు 'షేక్ సభ అల్ అహ్మద్' అలా సబా.. షేక్ నవాఫ్‌ను 2006లో యువరాజుగా ప్రకటించారు. 2020లో 91 ఏళ్ల వయసులో షేక్ సబా కన్నుమూ యడంతో.. కువైట్ పాలకుడిగా నవాబ్ బాధ్యతలు స్వీకరించారు. కరోనా సమయంలో 2020లో చముల ధరల పతనంతో సంక్షోభంలో చిక్కుకు పోయిన దేశ ఆర్థిక వ్యవస్థను గట్టెక్కించే దిశగా పలు చర్యలు తీసుకున్నారు. కాగా, అత్యవసర ఆరోగ్య సంబంధింత సమస్యలతో ఈ నవంబర్‌లో షేక్ నవాబ్ ఆసుపత్రిలో చేరారు. ఆయన ఆరోగ్య సమస్య మాత్రం వెల్లడి కాలేదు. ఈ క్రమంలోనే ఆయన శనివారం తుదిశ్వాస విడిచారు. 1937లో జన్మించిన ఆయన 2020 సెప్టెంబర్‌లో పాలన పగ్గాలు చేపట్టి మూడేళ్లు అధికారంలో ఉన్నారు. ప్రస్తుత యువరాజు, నవాప్ సవితి సోదరుడు షేక్ మిషల్ అల్ అహ్మద్ అల్ సబా వయసు 83 అయితే వారసత్వ ప్రకారం ఆయనే అధికారం చేపడతారా..?లేక యువరక్తానికి అవకాశం ఇస్తారా అనేది తెలియాల్సి ఉంది.

# అయోధ్య రామ మందిర ప్రారంభోత్సవానికి 1000 రైళ్లు



**అయోధ్య,డిసెంబరు16:** రామ మందిర ప్రారంభాన్ని పురస్కరించుకుని అయోధ్యకు వెయ్యికిపైగా రైళ్లను నడపాలని రైల్వే శాఖ నిర్ణయించినట్లు సమాచారం. దేశవ్యాప్తంగా పలు నగరాల నుంచి ఈ రైళ్లను నడపనున్నట్లు తెలుస్తోంది. ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో నిర్మిస్తోన్న రామమందిర ప్రారంభోత్సవానికి శరవేగంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. వచ్చే ఏడాది జనవరి 22న పవిత్ర ప్రాణప్రతిష్ట కార్యక్రమం పూర్తయిన తర్వాత జనవరి 23 నుంచి సాధారణ ప్రజలకు శ్రీరాముడి దర్శనం కల్పించనున్నారు. దీంతో దేశ విదేశాల నుంచి భక్తులు అయోధ్యకు పోటేత్తే అవకాశాలు ఉండడంతో రైల్వేశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. రద్దీ దృష్టిలో ఉంచుకుని ఆలయ ప్రారంభం నాటి నుంచి తొలి వందరోజుల పాటు అయోధ్యకు 1000కి పైగా రైళ్లను నడిపేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు రైల్వేశాఖ వర్గాలు ప్రకటించాయి. మందిర ప్రారంభోత్సవానికి కొన్ని రోజుల ముందే అంటే జనవరి 19 నుంచి ఈ రైళ్లను నడపాలని రైల్వేశాఖ భావిస్తోంది.

వందరోజుల పాటు ఢిల్లీ, ముంబయి, చెన్నై,బెంగళూరు, పుణె, కోల్‌కతా, నాగ్‌పూర్,లక్నో,జమ్మూ సహా దేశవ్యాప్తంగా పలు నగరాల నుంచి అయోధ్యకు రైళ్లు నడపనున్నట్లు ఈ వర్గాలు పేర్కొన్నాయి. డిమాండ్‌కు అనుగుణంగా ఈ సంఖ్య మరింత పెరగొచ్చని తెలుస్తోంది. దీంతోపాటు, కొన్ని రైళ్లను ప్రత్యేకంగా భక్తుల కోసం రిజర్వ్ చేసి చార్టెర్డ్‌సర్వీసులు అందించనున్నట్లు సదరు వర్గాల సమాచారం. ఇక ఈ రైళ్లలో ప్రయాణించే భక్తులకు ఆహారం అందించేందుకు ఐఆర్‌సీటీసీ ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు,భక్తుల రద్దీ దృష్టా అయోధ్య స్టేషన్‌లో ఆధునీకరణ పనులు చేపడుతున్నారు. రోజుకు 50 వేల మంది ప్రయాణికులు రాకపోకలు సాగించేలా సదుపాయాలను అందుబాటులోకి తెస్తున్నారు. వచ్చే ఏడాది జనవరి 15 నాటికి అయోధ్య స్టేషన్ పనులు పూర్తికానున్నాయి.

అయోధ్య రామమందిరం ప్రారంభోత్సవానికి ముహూర్తం సమీపిస్తోంది. 2024 జనవరి 22న గర్భగుడిలో శ్రీరాముడి విగ్రహాన్ని ప్రతిష్ఠంచనున్నారు. వచ్చే ఏడాది జనవరి 14 మకర సంక్రాంతి తర్వాత రామ్‌లల్లా ప్రతిష్ఠాపన ప్రక్రియను ప్రారంభించి, 10రోజుల పాటు 'ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని నిర్వహంచాలని ఆలయ ట్రస్టు నిర్ణయించింది. ఈ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమానికి ప్రధాని మోడీతోపాటు నాలుగువేలమంది సాధువులు, 2500 మంది ప్రముఖులు హాజరు కానున్నారు.

# పట్టుబడిన సొమ్ముపై తొలిసారి పెదవి విప్పిన ధీరజ్ సాహు



**భువనేశ్వర్,డిసెంబరు16:** పది రోజులుగా తన మద్యం డిస్టిలరీ, దానికి అనుబంధ సంస్థలపై కొనసాగిన తనిఖీల్లో లెక్కల్లో చూపని 351కోట్ల నగదు కనుగొన్నట్టు ఆదాయం పన్ను అధికారులు ప్రకటించడంపై ఒడిశా కాంగ్రెస్ రాజ్యసభ సభ్యుడు ధీరజ్ ప్రసాద్ శనివారం నాడు తొలిసారిగా పెదవి విప్పారు. పట్టుబడిన సొమ్ము తనది కాదని, వందేళ్లకు పైగా తమ కుటుంబ సభ్యులు వ్యాపా రంలో ఉన్నారని, అదంతా మద్యం అమ్మకాల ద్వారా వచ్చిందనేనని చెప్పారు. ఈ డబ్బుతో కాంగ్రెస్ పార్టీకి కానీ, మరే పార్టీకి కాదని సంబంధం లేదని స్పష్టం చేశారు. తన కుటుంబ వ్యాపారాలను మరింత విస్తరిస్తూ, వందేళ్లకు పైగా తన కుటుంబం మద్యం వ్యాపారంలో ఉందని, పాఠశాలలు, కాలేజీలు ఏర్పాటు చేయడం వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని చెప్పారు. లిక్కర్ వ్యాపారం అంతా నగదులోనే జరుగుతుందనే విషయం అందిరికి తెలిసిందేని, ఆ డబ్బాంతా తనది కాదని, తన కుటుంబానికి, ఇతర కంపెనీలకు చెందినదని వివరించారు. పట్టుబడిన సొమ్ము నల్లధనమూ, చట్టబద్ధమైన ధనమా అనేది ఐటీశాఖ చెబుతుందన్నారు.

ఈ వ్యాపారంలో తన ప్రత్యక్ష ప్రమేయం ఏదీ లేదని చెప్పారు. దీనికి సంబంధించిన ఏ ప్రశ్నకైనా తన కుటుంబ సభ్యులు సమాధానం చెబుతారని అన్నారు. సాహుకు చెందిన బౌద్ధ్ డిస్టిలరీ ప్రైవేటు లిమిటెడ్, దాని అనుబంధ సంస్థల్లో ఈ నెల 6న ప్రారంభమైన ఐడీ దాడులు శనివారం ముగిశాయి. ఒడిశా, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్‌లోని పలు ప్రాంతాల్లో జరిపిన ఈ దాడుల్లో రూ. 351కోట్ల నగదు, మూడు కిలోల బంగారం పట్టుబడింది.



మాట్లాడుతున్న రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణారావు

## పార్టీ అధిష్ఠానం నిర్ణయానికి కట్టుబడి పనిచేయాలి: మోపిదేవి

**రేపల్లె (బాపట్ల జిల్లా), డిసెంబర్ 16, ప్రభాతవార్త :** వైయస్ ఆర్ కాంగ్రెస్‌పార్టీ అధిష్టానం నిర్ణయానికి ప్రతి ఒక్క వైయస్ఆర్‌సిపి నాయకుడు కట్టుబడి పనిచేయాలని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు అన్నారు. శనివారం ఆయన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని వైయస్ఆర్‌సిపి పార్టీలో వివిధ పదవులలో ఉన్న నాయకులంతా అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి 2024 ఎన్నికల్లో అభ్యర్థిగా ఎవరిని ప్రకటించినా వారికి మనందరం సహకరించాలన్నారు. విభేదాలు మరచి పార్టీ గెలుపుకోసం ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని మీకు అండగా నేను ఉంటానని ఆయన హామినిచ్చారు. ఇటీవల కాలంలో రేపల్లె నియోజకవర్గానికి సంబంధించి ఇన్‌చార్జిగా ఈవూరు గణేష్‌ను నిర్ణయించిందని గణేష్‌కు సహాయ, సహకారాలందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ వైసిపి అధ్యక్షులు గడ్డ రాధా కృష్ణమూర్తి, మండల కన్వీనర్ గాదె వెంకయ్య బాబు, మున్సిపల్ చైర్‌పర్సన్ కట్టామంగా, వైస్ చైర్మన్లు ప్రశాంత్‌కుమార్, టికెవి గుప్తా, కౌన్సిలర్లు, వివిధ పదవులలో ఉన్న నాయకులు పాల్గొన్నారు.



డిజిపి నుంచి అవార్డును అందుకుంటున్న ఎస్పీ అన్బురాజన్,గోల్డ్ డిస్క్ అవార్డును అందుకుంటున్న డిఐజి అమ్మిరెడ్డి

## అనంతపురం రేంజ్ డిఐజి ఆర్.ఎన్ అమ్మిరెడ్డికి గోల్డ్ డిస్క్ అవార్డు

**అనంతపురం, డిసెంబరు 16, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రతిష్టాత్మకమైన అనంతపురం రేంజ్ డిఐజి ఆర్.ఎన్. అమ్మిరెడ్డికి డిజిపి కమాండేషన్ గోల్డ్ డిస్క్ అవార్డును రాష్ట్ర డిజిపి కె.వి.రాజేంద్రనాథ్‌రెడ్డి శనివారం మంగళగిరిలో ప్రదానం చేశారు. అనంతపురం రేంజ్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ, తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాల ప్రశాంత నిర్వహణ, కన్విక్షన్ బేస్డ్ పోలీసింగ్, తదితర విభాగాలలో డిఐజి ఉత్తమ ప్రనతిభ కనబరిచినట్టు గుర్తించి పతకం అందజేశారు. కన్విక్షన్ బేస్ పోలీసింగ్ విధానాన్ని డిఐజి ఆర్.ఎన్.అమ్మిరెడ్డి రేంజ్ పరిధిలోని అనంతపురం, శ్రీసత్యసాయి, చిత్తూరు, తిరుపతి జిల్లాలలో సమర్థవంతంగా నిర్వహించారు. కీలక కేసుల్లోని నిందితులకు 100 శాతం శిక్షలు పడేలా పర్యవేక్షించారు.

## ఎస్పీ అన్బురాజన్‌కు డిజిపి డిస్క్ అవార్డు

### మంగళగిరిలో అవార్డును ప్రదానం చేసిన రాష్ట్ర డిజిపి

**అనంతపురం, డిసెంబరు 16, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రతిష్టాత్మకమైన డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు డిస్క్ అవార్డు జిల్లా ఎస్పీ కెకెఎన్ అన్బురాజన్‌కు దక్కింది. రాష్ట్ర డిజిపి కె.వి.రాజేంద్రనాథ్‌రెడ్డి శనివారం మంగళగిరిలో ప్రదానం చేశారు. 2022 సంవత్సరంలో శాంతిభ్రదతల పరిరక్షణ, కన్విక్షన్ బేస్టు పోలీసింగ్, దిశ కేసుల్లో వేగంగా స్పందించి పరిష్కారం చూపడం, తదితర విభాగాల్లో ఎస్పీ ఉత్తమ ప్రతనిభ కనబరిచినట్టు గుర్తించి పతకం కూడా అందజేశారు. కన్విక్షన్ బేస్ పోలీసింగ్ విధానాన్ని ఎస్పీ అన్బురాజన్ సమర్థవంతంగా నిర్వహించి కీలక కేసుల్లో నిందితులకు 100 శాతం శిక్షలు పడేలా కృషి చేశారు.

## మా కొడుకు అమాయకుడు.. అవసరమైతే కోర్టుకెళ్తాం

### మాస్టర్‌మైండ్ లలిత్‌ఝా తల్లిదండ్రులు



**న్యూఢిల్లీ, డిసెంబరు 16:** పార్లమెంటులో భద్రతా వైఫల్యం ఘటనపై ఢిల్లీలోపోలీసుల విచారణ కొనసాగుతోంది. మాస్టర్‌మైండ్ లలిత్‌ఝా ఈ పథకానికి సూత్రధాని అని పోలీసులు తేల్చారు. అయితే ఝా కుటుంబం మాత్రం ఆతడిప్రమేయం లేదని అవసరమైతే కోర్టును ఆశ్రయించేందుకు సిద్ధమని తేల్చి చెప్పింది. తమ కుమారుడు నిర్దోషి అని నా కొడుకు బాధ్యతాయుతమైన పౌరుడని లలిత్ తండ్రి దేవానంద్ ఝా అన్నారు. ఈ సంఘటన గురించి ఇప్పుడే తెలిసిందని, ఇందులో నాకొడుకు ప్రమేయం లేదని, డిగ్రీపూర్తిచేసి కళాశాలలోప్రశంసలు అందుకున్నాడన్నారు. బాధ్యతాయుతమైన పౌరుడు అని అన్నారు. ప్రాథమిక విచారణ తర్వాత పోలీసులుప్రకటనపై మాట్లాడుతూ లలిత్‌కు ఎల్లప్పుడూ మా శ్రేయస్సు గురించే ఆందోళన. నా కొడుకు నేరస్థుడు కాదు. మేం కోర్టుకువెళతాం. మీరు నాకొడుకు గురించి గ్రామస్థులను అడిగితే ఎలాంటి వాడో చెపుతారని అన్నాడు. లలిత్‌ఝా తల్లి తన కుమారుడిని చాలా మంచివాడని, అమాయకుడని పేర్కొన్నారు. మరోవైపు ఈ ఘటనలో నిందితులు తొలుత తమకు తాము నిప్పంటించుకోవడం, కరపత్రాలను విసిరేయడం వంటి ప్రణాళికలురూపొందించినట్లుపోలీసులు తెలిపారు. చివరకు ఆప్రయత్నాలను విరమించి లోక్‌సభలో ఎంట్రీ ప్లాన్‌తో ముందుకువెళ్లారని పోలీసులు తెలిపారు. నిందితులకు విజిటర్‌పాస్‌లు జారీచేసిన బిజెపి ఎంపి ప్రతాప్‌సింహ వాంగ్మూలం కూడా నమోదుచేసేందుకు పోలీసులు సిద్ధం అవుతున్నారు.

## సిపిఎస్ రద్దు చేస్తామని ప్రకటించడం హర్షణీయం

### సిఎం రేవంత్‌రెడ్డికి ఉద్యోగులమంతా రుణపడి ఉంటాం

### తెలంగాణ సిపిఎస్ ఎంప్లాయీస్ అసోసియేషన్

**హైదరాబాద్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** అసెంబ్లీ సాక్షిగా కాంగ్రెస్ ప్రభుత్వం సిపిఎస్‌ను రద్దుచేసి పాతపెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని ప్రకటించడం హర్షణీయమని సిపిఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పుప్పాల కృష్ణకుమార్, ప్రధాన కార్యదర్శి హన్మండ్ల భాస్కర్ ఒప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.

కాంగ్రెస్‌పార్టీ మెనిఫెస్టోలో సిపిఎస్ రద్దు అంశాన్నిచేర్చి రద్దుచేస్తామని చెప్పినప్పుడు రాష్ట్రంలోఉన్న 1లక్షా 70వేలమంది సిపిఎస్ ఉద్యోగులకు ఆనందం వ్యక్తం చేశారన్నారన్నారు. కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రస్తుత మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అనేక సార్లు సిపిఎస్ అంశాన్ని ప్రస్తావించినా బిఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు.

2004 తర్వాత నియామకమైన ఉద్యోగులకు సిపిఎస్ విధానం అమలవుతుందని కొంతమంది ఉద్యోగులు పదవీవిరమణ పొందారని వారిని పెన్షన్ సౌకర్యం లేక కుటుంబాలు రోడ్డును పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తమడిమాండ్‌ను అమలు చేస్తే ఉద్యోగులంతా ప్రభుత్వానికి అండగా ఉంటారని..సిపిఎస్ రద్దుకు కృషి చేస్తున్న సిఎం రేవంత్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# రాప్తాడు నియోజకవర్గ అభివృద్ధికి శక్తివంచనలేకుండా కృషి

### ఎమ్మెల్యే దోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

**అనంతపురం, డిసెంబర్ 16 ప్రభాతవార్త బ్యూరో**

తమపై నమ్మకంతో 2019 ఎన్నికల్లో తమను గెలిపించిన రాప్తాడు నియోజకవర్గ ప్రజలకు అభివృద్ధి, సంక్షేమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో తమ శక్తి వంచన లేకుండా అందిస్తూ రిటర్న్‌గిఫ్ట్‌ను అందిస్తున్నామని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి పేర్కొన్నారు. అనంతపురం నగరంలోని ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో శనివారం రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిటాల కుటుంబానికి చెందిన హెచ్‌ఎల్‌సి కంపెనీ రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాల్లో 52 రోడ్లను 2018లో దక్కించుకుందన్నారు. 52 రోడ్లలో ధర్మ వరం నియోజకవర్గంలో 19, రాప్తాడు నియోజ కవర్గంలో 33 రోడ్డు పనులు ఉన్నాయన్నారు. 2019 ఎన్నికల్లో పరిటాల కుటుంబం ఓడిపోగానే ఆయా పనుల పురోగతిని పరిశీలిస్తే ధర్మవరం నియోజకవర్గంలోని 19 రోడ్లకుగాను 16 పనులను పూర్తి చేశారని, రాప్తాడు నియోజకవర్గంలో 33 రోడ్లకుగాను 3రోడ్లను మాత్రమే చేపట్టారని ఇందులో ఒక రోడ్డుకి ఇంకా బిటి కూడా వేయలేదన్నారు. రానున్న ఎన్నికల్లో ధర్మవరం నియోజకవర్గం నుంచి పోటీ చేయాలన్న ఆలోచనతో ధర్మవరం నియోజకవర్గ పరిధిలోని రోడ్లను పూర్తి చేశారని, రాప్తాడు నియోజకవర్గ పనులను మాత్రం విస్మరించారని ఆయన విమర్శించారు. 25 ఏళ్ల పాటు రాజకీయ బిక్ష పెట్టిన రాప్తాడు నియోజకవర్గ ప్రజలకు మీరు చూపించే విశ్వాసం ఇదేనా అని ఆయన ప్రశ్నించారు. ధర్మవరంపై ఉన్న ప్రేమ రాప్తాడు నియోకవర్గం ప్రజలపై ఎందుకు లేదని ఆయన ప్రశ్నించారు. చంద్రబాబునాయుడు షూరిటీల మీద బయటికి వచ్చిన తర్వాత బాబుషూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ టీడీపీ నేతలు ప్రజల వద్దకు వస్తున్నారని, రాప్తాడు నియోజకవర్గంలో పరిటాల సునీత కానీ, వారి కుటుంబీకులు కానీ ఆ పార్టీ నేతలు కానీ ప్రజల ముంగిటకు వచ్చినప్పుడు 33 రోడ్ల పరిధిలోని ప్రజలు తమ ఊరికి ఎందుకు రోడ్లు వేయించలేకపోయారని రోడ్లు వేసిన తర్వాతనే రావాలని ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధి చేపట్టకుండా అడ్డుకుంటూ ప్రజలకు ఇబ్బందులకు గురి చేస్తున్న పరిటాల కుటుంబానికి ఓటు అనే ఆయుధంతో ప్రజలకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. 2019 ఓటమి తర్వాత బాధతో అన్నింటికీ దూరంగా పరిటాల కుటుంబం ఉంటుందన్న భావన ప్రజల్లో ఉందని వాస్తవానికి పరిటాల కుటుంబం ఓటమి తర్వాత వారి కుటుంబానికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారం కానీ, వ్యాపార లావాదేవీలు, ఆగని పరిస్థితి లేదని జగనన్న ప్రభుత్వంలో ప్రజలు ఏ విధంగా సంతోషంగా ఉన్నారో పరిటాల కుటుంబం కూడా ఆర్థికంగా అంతే ఆనందంగా ఉన్నారని ఇందుకు వీరికి మద్దతు ఉందో తెలియడం లేదన్నారు. తమ కుటుంబానికి రాప్తాడు నియోజకవర్గ ప్రజలు ఆశీస్సులు అందించి గెలిపించారని ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా తమను గెలిపించిన ప్రజలకు తమ శక్తి వంచన లేకుండా వ్యక్తిగత నిధులు వెచ్చించి, ఇది మా బాధ్యత అని తాను చనిపోయే దాకా ఈ సేవలు కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు. జగనన్న ఆశీస్సులతో నియోజకవర్గంలో 17వేల ఇళ్లను మంజూరు చేయించుకున్నామని, మరో 8వేల ఇళ్ల నిర్మాణం కోసం ప్రతిపాదనలు పంపామన్నారు. జలజీవన్‌మిషన్ కింద ప్రతి ఇంటికీ కొళాయిలు ఏర్పాటు చేసేందుకు రూ.150 కోట్లు మంజూరు చేయించామని, ఎన్నికల్లోపు అనంతపురం తగరకుంట రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయడమే కాకుండా తోపుదుర్తి రిజర్వాయర్ నిర్మాణం పనుల పురోగతిని సాధిస్తామన్నారు. ఇదే అంశాలను శుక్రవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో తాము స్పష్టం చేసినప్పటికీ కొన్ని మీడియాలలో వాటిని వక్రీకరిస్తూ ప్రచారం చేయడం బాధాకరమన్నారు. తమ రాజకీయ ఎదుగుదలతో పాటు తమకు అండగా నిలుస్తున్న రాప్తాడు నియోజకవర్గ ప్రజలకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో చిత్తశుద్ధితో పని చేస్తామని ఆయన స్పష్టం చేశారు. విలేకర్ల సమావేశంలో అనంతపురం రూరల్ జడ్పిటిసి చంద్ర, వైసీపీ నేత ధనుం జయయాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# నెల్లూరు కార్పొరేషన్ కమిషనర్‌తో జనసేన నేతల వాగ్వాదం

### అకారణంగా తమ పార్టీ ప్లెక్సీలు తొలగిస్తున్నారంటూ ఆందోళన



**నెల్లూరు,డిసెంబరు16 ప్రభాతవార్త-విద్య:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కేంద్రంలో జనసేన నాయకులు,కార్పొరేషన్ కమిషనర్ వికాస్ మర్మత్‌ల మద్య శనివారం తీవ్ర వాగ్వాదం జరిగింది. జనసేన పార్టీ నాయకులు ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలను తక్షణం తొలగించాలని కమిషనర్ ఆదేశించగా జనసేన నాయకులు ఫెక్లీల తొలగింపును అడ్డుకున్నారు. అధికార పార్టీ ఫ్లెక్సీలు ఏర్పాటు చేసినప్పుడు లేని అనుమతుల తంతు తాము ఒక్క రోజు ఫెక్లీలు ఏర్పాటుచేస్తే వచ్చాయా అంటూ జనసేన నాయకులు ఆందోళన బాట పట్టారు. వివరాల్లోకి వెళ్లితే.. జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదిర్శ కొణిదల నాగబాబు రెండు రోజుల పర్యటన నిమిత్తం నెల్లూరు నగరానికి విచ్చేయగా ఆయన సమీక్షలు నిర్వహిస్తున్న కెవిఆర్ సెంటర్ రవీధ్రనాద్‌ఠాకూర్ వేదిక వద్ద జనసేన నాయకులు ఫెక్లీలను ఏర్పాటుచేశారు. ఈ సంగతి తెలుగుకున్న కార్పోరేషన్ కమిషనర్ వికాస్ మర్మత్, హెల్త్ అధికారి వెంకటరమణలు అక్కడి చేరుకుని ఫెక్సీలను తొలగించాలని కార్పొరేషణ్ సిబ్బందికి హుకుం జారీ చేశారు. దీంతో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, అధికార ప్రతినిధి కారంపూడి కృష్ణారెడ్డిలు అక్కడకి చేరుకుని ఫ్లెక్సీల తొలగింపును అడ్డుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ నేరుగా జనసేన నాయకులతో ఫ్లెక్సీల ఏర్పాటుకు అనుమతులులేవని , వెంటనే వాటిని తొలగించాలని దీనిని అట్టుకుంటే అరెస్టులు సైతం చేయిస్తామని హెచ్చరించారు. దీనిని ఖండించిన జనసేన నాయకులు గునుకుల తమ ప్రియతమ నేత పర్యటన సందర్భంగా ఫ్లెక్సీల ఏర్పాటుకు అనేకమార్లు అనుమతుల కోసం అధికారులు వద్దకు వచ్చామని అయితా వారు ఇవ్వలేదన్నారు. కేవలం ఒక్కరోజు మాత్రమే వాటిని ఉంచేందుకు అనుమతి ఇవ్వాలని కోరినా అధికారులు ఒప్పుకోకపోయ్యేపట్టికి అధికారులకు, జనసేన నాయకులకు తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. చివరికి దగ్గామిట్టి పోలీసులు సిఐ సుబ్బారావు తన్న సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని జనసేన నాయకులను అక్కడనుండి పంపించేశారు. ఈ సందర్భంగా గునుకుల మాట్లాడుతు వైకాపా నాయకుల ఒత్తిడితోనే కారో ్పరేషన్ అధికారులు తమఫ్లెక్సీలను తీసివేసేందుకు పూనుకున్నారని, అనేక మార్లు అధికారుల చుట్టూ తిరిగినా అనుమతులు ఇవ్వకుండా ఇప్పుడు కార్యక్రమం జరుగుతుంటే వచ్చివాటిని తొలగిస్తామనటం దారుణమన్నారు. అధికార వైకాపా నాయకులు పెళ్లిల్లు, పుట్టిన రోజులు, జరిగినప్పుడు నగరం మెత్తం ఫ్లెక్సీలు ఏర్పాటుచేస్తుంటే పట్టిపంచుకోని కార్పో రేషన్ అధికారులు ఒక క్రోజు తమ ఫ్లెక్సీలు ఏర్పాటుచేస్తే వెంటనే తీసేందుకు రావటం సరైన పద్ధతి కాదన్నారు. అధికారులు నిస్వార్థంగా విధులు నిర్వహించాలి కానీ ఇలా అధికార పార్టీ చెప్పుచేత ల్లో పనిచేయకూడదన్నారు. దీనిని తమ పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని ఫ్లెక్సీల జోలికి వస్తే సహిం చబోమన్నారు. అనంతరం కార్పొరేషన్ వాహనాన్ని అడ్డుకుని ధర్నా చేపట్టారు.

# 18 కోట్లకు సెనగల వ్యాపారులు టోకరా

### రాయదుర్గంలో శనిగల రాజకీయం

### టిడిపి, వైసీపీ నేతల మాటల యుద్ధం

**అనంతపురం, డిసెంబర్ 16 ప్రభాతవార్త బ్యూరో**

.రైతులు కష్టపడి పండించిన శనిగలను కొనుగోలు చేసి వాటికి డబ్బులు కట్టించకుండా వ్యాపారులు తప్పించుకు తీరుగుతున్నారు. కోట్లాది రూపాయలను ఎగరగొట్టిన వ్యాపారస్తులపై కఠిన చర్యలు తీసుకోకుండా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ఇది ఎక్కడో కాదండి అనంతపురం జిల్లా రాయదుర్గం నియోజకవర్గంలోని కణేకల్ మండలం మాల్యం అనకనహాల్ గ్రామాలకు చెందిన ఇద్దరు సెనగల వ్యాపారస్తులు 18 కోట్లకు ఐపి పెట్టి రైతులను నట్టేట ముంచారు. ముఖ్యంగా దాదాపు ఐదు ఆరు ఏళ్ల నుంచి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతుల నుంచి పప్పు సెనగ కొను గోలు చేస్తూ నమ్మకంగా డబ్బులు ఇస్తూ వస్తున్న క్రమంలో ఇటీవల రైతుల నుంచి 18 కోట్ల మేరకు సెనగల కొనుగోలు చేసి మొహం చాటేయడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మాల్యం గ్రామానికి చెందిన తిప్పారెడ్డి దాదాపు 100 మంది రైతుల నుంచి మూడు కోట్ల వేరు శనగల కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. అనకల హాలు గ్రామానికి చెందిన వ్యాపారి కురుబ కృష్ణారెడ్డి దాదాపు 250 మంది రైతుల నుంచి 15 కోట్ల మేరకు సెనగలు కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. తీవ్ర అనావృష్టితో పొలాల్లో పంటలు లేని పరిస్థితి నెలకొనడంతో విత్తనం కోసం తెచ్చిన శనగలతో పాటు పొలాల్లో పండిన శనగలను కూడా రైతులు వ్యాపారులకు విక్రయించినట్లు తెలుస్తోంది. క్వింటాలు శనిగలను 5500 కొనుగోలు చేసి రైతులకు వారం పది రోజుల్లో డబ్బులు ఇస్తామని చెప్పినట్లు రైతులు పేర్కొంటున్నారు. పంటలు బాగా పండినప్పటికీ ఆయా వ్యాపారులు గద్దలా తన్నుకుపోయారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చాలా మంది రైతులకు కుటుంబం గడపడమే భారంగా మారిందని ఇలాంటి పరిస్థితుల్లో ఏదో కొంత వరకైనా చేతికి అందుతుందని ఆశించిన అధి కాస్త ఆవిరైపోతుందని ఆవేదన చెందుతున్నారు. దాదాపు ఆరు నెలలుగా వ్యాపారం చుట్టూ తిరుగుతున్న వారు మొహం చాటేసి పరారీలో ఉన్నా రని తెలుస్తోంది. 20 రోజుల క్రితం అనకనహాల్‌కు చెందిన శనగల వ్యాపారి రాత్రిపూట గ్రామానికి చేరుకున్నాడని అది గమనించిన బాధిత రైతులు వారి ఇంటిని చుట్టుముట్టి డబ్బుల కోసం డిమాండ్ చేయగా తాను తీవ్రంగా నష్టపోయానని తన వద్ద డబ్బులు లేవని పేర్కొన్నట్టు తెలుస్తోంది. అయితే డబ్బులు ఇవ్వాల్సిందేనని రైతుల డిమాండ్ చేయడంతో కృష్ణారెడ్డి పోలీసులను ఆశ్రయించినట్లు, తనను రైతులు చంపేస్తారని తమకు రక్షణ కల్పించాలని కోరినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో వ్యాపారి కురుబ కృష్ణారెడ్డి, పోలీస్‌ల రచనలో ఉన్నాడా లేక పరారీలో ఉన్నారా తెలియ రావడం లేదు. మరో వ్యాపారి తిప్పారెడ్డి కూడా ఎక్కడా ఉన్నాడో కూడా తెలియడం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎవరైనా రాజకీయ నాయకులు అండతో తలదాచుకుంటున్నారా అనేది ప్రశ్నార్థకంగా మారింది. ఈ నేపథ్యంలోనే రైతుల ఒత్తిడిని భరించలేక క ఒంత మంది రాజకీయ నాయకులను శనిగల రైతులు, వారి ప్రతినిధులు ఆశ్రయించేందుకు చూస్తున్నట్టు తెలుస్తోంది. ఈ విషయంలో తమకు న్యాయం చేయాలని కొంత మంది వైసీపీ, టిడిపి ప్రతినిధులను రైతులు సంప్రదించినట్లు కూడా అర్థమవుతుంది. ఈ విషయంలో టిడిపి, వైసీపీ నేతల మధ్య మాటల యుద్ధం చోటు చేసుకోవడం, తమకు అనుకూలంగా శనిగల వివాదాన్ని అనుకూలంగా మార్చుకునేందుకు యత్నించారు. వాస్తవాలు ఏమిటన్నది కణేకల్ ప్రాంత వాసులకే ఎరుక.. ఈ విషయంలో మాజీ మంత్రి రాయదుర్గం టిడిపి ఇన్‌చార్జ్ కాలవ శ్రీనివాసులు మీడియాతో మాట్లాడుతూ రైతులకు కుచ్చుటోపిప పెట్టిన వ్యాపారులను వైసీపీ నాయకులు కాపాడుకుంటూ వస్తున్నారని, పోలీసు అధికారులు వ్యాపారస్తులపై చర్యలు తీసుకోకుండా ఒత్తిడి చేస్తున్నారని తీవ్రమైన ఆరోపణలు చేశారు. వైసీపీ నాయకులు ఎర్రిస్వామిరెడ్డి తన స్వగ్రామమైన అనగన హాల్ వ్యాపారి కృష్ణారెడ్డి చర్యలు తీసుకోకుండా చూస్తున్నారని మాజీ మంత్రి కాలవ ఆరోపించారు.



ఎరి స్వామిరెడ్డి



కాల్వ శ్రీనివాసులు

దీనిపై వైసీపీ నాయకుడు ఎర్రిస్వామిరెడ్డి కూడా స్పందిస్తూ తాము వ్యాపారాలను రక్షించడం లేదని తాము రైతులకు న్యాయం చేసేందుకే ఉ న్నామని, వ్యాపారి కురువ కృష్ణారెడ్డి నుంచి రైతులకు డబ్బులు ఇప్పించేందుకు మాట్లాడిన మాట వాస్తవమే అన్నారు. మా కుటుంబం ఎట్లాంటిదో అని తెలుసుకోకుండా మాజీ మంత్రి కాలవ ఆరోపణలు చేయడం తగదని, కాణిపాకంలోని వినాయ కుని గుడిలో ప్రమాణం చేసేందుకు రావాలని ఎర్రిస్వామిరెడ్డి సవాల్ విసిరారు. ఈ విధంగా టిడిపి, వైసీపీ నేతల మధ్య సవాళ్ల ప్రతి సవాళ్ల చోటు చేసుకున్నాయి.

అయితే శనిగల వివాదాన్ని రాజకీయాలకు వాడుకోకుండా తమ కష్ట నష్టాలను గమనించిన కుచ్చుటోపి పెడుతున్న వ్యాపా రులను దండించి తమకు రావలసిన డబ్బులు ఇప్పించేందుకు కృషి చేయాలని రైతులు కోరుతున్నారు.

# పార్లమెంట్ ఎన్నికలు ఎప్పుడైనా రావొచ్చు

### దేశమంతా మోడీ గాలి వీస్తోంది.. తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీ మద్యే పోటీ

### బిఆర్ఎస్ అడ్రస్ గల్లంతే : బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపి బండి సంజయ్ కుమార్



**కరీంనగర్ ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ గత ప్రభుత్వమైనా బీఆర్ఎస్ పార్టీ హయాంలో జరిగిన అవినీతి, అక్రమాలను బయట పెట్టి వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు. అవినీతి, అరాచకాలతో చెలరేగిపోయి ప్రజల సొమ్మును దోచుకుతిన్న కేసీఆర్ కుటుంబ సభ్యులతో సహా మంత్రులు, ఎమ్మెల్యేలుగా పనిచేసిన బీఆర్ఎస్ నేతల పాస్ పోర్టులను సీజ్ చేయాలని ఆయన సంచలన వ్యాఖ్యలను చేశారు. లేకపోతే వారంతా విదేశాలకు పారిపోయే ప్రమాదం ఉందని, వారిపై చర్యలు తీసుకునే అవకాశం ఉండదదని చెప్పారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో పదవీ విరమణ చేసినప్పటికీ సీఎంఓలో పనిచేస్తూ అడ్డగోలుగా దోచుకుంటూ, కేసీఆర్ కుటుంబానికి దోచిపెట్టిన అధికారుల పాస్ పోర్టులను సైతం సీజ్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న కేసీఆర్‌ను ఈ విషయంలో మినహాయించాలని కోరారు. శనివారం కరీంనగర్‌లోని ఈఎన్ గార్డెన్‌లో బీజేపీ పార్టీ పార్లమెంటరీ నియోజకవర్గ పదాధికారుల సమావేశం నిర్వహించారు. కరీంనగర్, వేములవాడ జిల్లాల అధ్యక్షులతోపాటు రాష్ట్ర అధికార ప్రతినిధి రాణిరుద్రమదేవి సహా మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు ఆ పైస్థాయి నాయకులంతా సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ రాబోయే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పార్టీ పరంగా చేపట్టాల్సిన కార్యక్రమాలను, వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ఉద్దేశాలను వివరించారు. కేసీఆర్ మినహా ఓడిపోయిన ఆయన కుటుంబ సభ్యులు, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మంత్రులంతా అవినీతి, అరాచకాలకు పాల్పడ్డారని ఆరోపించారు. ప్రజల సొమ్మును దోచుకుతిన్నారని, వెంటనే వాళ్ల అవినీతిని బయటపెట్టి వాళ్లపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అరాచకాలకు కారకులైన కేసీఆర్ సీఎంగా ఉండగా, సీఎంఓలో పదవీ విరమణ చేసిన అధికారులు అడ్డగోలుగా సంపాదించి ప్రజల ఆస్తులను దోచుకుని తెలంగాణను సర్వనాశనం చేశారన్నారు. కేసీఆర్ అనారోగ్యంతో ఉన్నందున ఆరోగ్యం కుదటపడే వరకు ఈ విషయంలో ఆయనను మినహాయించాలి అని డిమాండ్ చేశారు. బంగారు పళ్లెంలో పెట్టి కాంగ్రెస్ చేతిలో తెలంగాణను పెట్టామంటూ మాజీ ఎంపీ వినోద్ కుమార్ సహా బీఆర్ఎస్ నేతలు చెబుతుండటాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. తెలంగాణ బంగారు పళ్లెమే అయితే ఫస్ట్ నాడే జీతాలెందుకివ్వలేకపోయారని, రూ.6 లక్షల కోట్ల అప్పు చేసి తెలంగాణను సర్వనాశనం ఎందుకు చేశారని, ప్రభుత్వ భూములను ఎందుకు అమ్ముకున్నారని ఆయన ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగాలెందుకు ఇయ్యలేదు, నిరుద్యోగ భృతి ఎందుకివ్వలేదని ప్రశ్నించారు. పార్లమెంట్ ఎన్నికలు ఎప్పుడైనా రావొచ్చని, దేశమంతా మోడీ ఆధ్వర్యంలో బీజేపీ గాలి వీస్తోందన్నారు. 350 ఎంపీ స్థానాలతో మూడోసారి మోడీ ప్రభుత్వము కేంద్రంలో అధికారంలోకి వస్తుందని సర్వే సంస్థలు చెబుతున్నాయన్నారు. తెలంగాణలోనూ మోడీగాలి వీస్తోందని, బీజేపీకి పోటీ రాష్ట్రంలో కాంగ్రెస్ మాత్రమేనన్నారు. బీఆర్ఎస్ ఈ ఎన్నికల్లో ప్రభావం చూపించదాన్నారు. బీజేపీ చేయాల్సిందల్లా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలన్నింటిని ఇంటికి తీసుకెళ్లడమేనని స్పష్టం చేశారు. ఇకపై ప్రతి ఒక్కరూ బీజేపీ గెలుపే లక్ష్యంగా కష్టపడి పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఇనుప కంచెల తొలగింపుతో పదేళ్ల నిర్బంధాలకు తెర



**గాడితప్పిన ఆర్థిక వ్యవస్థపై శ్వేతపత్రం విడుదల చేస్తాం**

**కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపిస్తాం**

**గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు ప్రతిపాదించిన పరిగి ఎమ్మెల్యే రాంమోహన్‌రెడ్డి**

**హైదరాబాద్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** ఇనుప కంచెల తొలగింపుతో పదేళ్ల నిర్బంధాలకు తెరపడింది ఇపుడు తెలంగాణలో ప్రజాస్వామిక పాలన కొనసాగుతోందని గవర్నర్ తమిళసై తన ప్రభుత్వ పాలనరీతిని చక్కాగా వివరించారని పరిగి ఎమ్మెల్యే రాంమోహన్‌రెడ్డి అన్నారు. శనివారం అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదాల తీర్మానంను పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి ప్రతిపాదించారు. చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ బలపరిచారు. ఈ సందర్భంగా పరిగి ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటు చేసిన సోనియాగాంధీకి, ఆనాటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్‌కు ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటులో పదేళ్ల నిర్భందాలకు తెరపడిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కాంగ్రెస్ పాలన రాష్ట్రంలో తెచ్చినందుకు ధన్యవాదాలు అని అన్నారు. తెలంగాణలో గత పదేళ్ళలలో ధర్నాచౌక్‌ను ఎత్తివేశారు,ప్రజల ఇబ్బందుల పరిష్కారం కోసం నిరసనల కోసం పిలుపు ఇస్తే ఇంటి ముందు పోలీసులు ఉండేవారని ఇపుడు ధర్నాచౌక్ పునరుద్ధరనకు కాంగ్రెస్ కట్టుబడి వుందని తెలిపారు. రేవంత్ రెడ్డి సిఎం అయిన 24 గంటల్లోనే ప్రగతిభవన్ కంచెలు తొలగించారు అని తెలిపారు. గాడితప్పిన ఆర్థిక పరిస్థితిపై శ్వేతప్రతం విడుదల చేస్తామని, కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులోని అక్రమాలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపిస్తామని గవర్నర్ ప్రకటించడం హర్షణీయమని అన్నారు. ధరణిని రద్దుచేసి లాండ్ కమిషన్ వేసి భూముల సమగ్ర సమాచారంతో రిజిస్ట్రేషన్‌లను భూమాత ఏర్పాటుతో సరళీకరిస్తామని తెలిపారు.( పాణహిత చేవెళ్లను రీడిజైన్ చేసి స్వలాభం కోసం కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మించారని దీని వల్ల చేవెళ్ళ,పరిగి ప్రాంతాలకు అన్యాయం జరిగిదని రామ్మోహన్‌రెడ్డి ఆవేదన చెందారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అప్పులు దుబారాచేసి తెలంగాణ ప్రాంతంకు తీవ్ర అన్యాయం చేసిందని ఆరోపించారు. ఫార్మాసిటిని రద్దుచేయాలనే ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నారని ఆయన తెలిపారు. బాసర ట్రిపుల్ ఐటి టైప్ మరో నాలుగు ఏర్పాటు చేస్తాం.బిసి కుల గణన చేస్తాం, ప్రతి జిల్లాకు జయశంకర్ బిసి భవన్ ఏర్పాటు చేస్తాం అని తెలిపారు. గత ప్రభుత్వంలో ఇంటికి ఒక్కరికే పెన్షన్ ఇచ్చేవారని మాహాలక్ష్మీ పథకం కింద కోడలుకు కూడా నెలకు 2500 రూపాయలు ఆర్థిక ప్రయోజనం కల్పించే బాధ్యత కూడా ప్రభుత్వం తీసుకొంది. వందరోజుల్లో ఆరుగ్యారెంటీలు అమలు తప్పకుండా చేస్తాం. మేనిఫెస్టోలో చెప్పిన ప్రతి హామి అమలుకు ప్రభుత్వం కట్టుబడి వుంది ఆయన వాటిని వివరించారు. సోనియాగాంధీఇచ్చిన ఆరు గ్యారెంటీలను తొందర్లోనే అమలు చేస్తామని ప్రకటించారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో రెండింటిని ఇప్పటికే నా ప్రభుత్వం అమలు చేసిందని గుర్తుచేశారు. వైద్యఖర్చులు పెరగడంతో ఆరోగ్యశ్రీని రూ. 10లక్షలకు పెంచాం. మిగిలిన వాటిని 100 రోజుల్లో అమలులోకి తీసుకువస్తామని చెప్పారు. మహాలక్ష్మీ స్కీమ్‌లో మిగిలిన హామిల అమలుకు కసరత్తు ప్రారంభించామన్నారు. ప్రతి ఆడబిడ్డను మహాలక్ష్మీగా చేయాలనేదే మా ప్రభుత్వ ఆలోచనఅని రామోహన్‌రెడ్డి చెప్పారు.

గత ప్రభుత్వనిర్వాకంతో విద్యుత్‌సంస్థలు 81,516కోట్ల అప్పుల్లో ఉందని గవర్నర్ సభకు తెలిపారు. విద్యుత్ సంస్థ 50,275కోట్ల నష్టంలో ఉందని వివరించారు. వ్యవసాయానికి 24 గంటలు విద్యుత్ ఉచితంగా ఇవ్వడానికి మా ప్రభుత్వం కట్టుబడి వుంది అని రామ్మోహన్‌రెడ్డి ప్రకటించారు. ప్రతి పంటకు మద్దతు ధర చెల్లిస్తాం. రూ.2లక్షల రుణమాఫి కూడా అమలు చేసి చూపుతామని రెడ్డి ధీమాను వ్యక్తం చేశారు. అసైన్డ్ పోడు భూములులకు త్వరలోనే పట్టాల పంపిణీ చేస్తామని తెలిపారు. గడచిన తొమ్మిదిన్నర ఏళ్ళలో చాలా వ్యవస్థలు సంస్థలు విధ్వంసానికి గురయ్యాయన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై తమ ప్రభుత్వం విచారణ జరుపుతుందని తెలిపారు.మేడిగడ్డ, అన్నారం బ్యారేజిల్లో నెలకొన్న సాంకేతిక, నాణ్యతా లోపాలను విచారణ చేసి ప్రజలకు వివరిస్తాం. తొమ్మిదేళ్లలో తెలంగాణ ఆర్థిక పరిస్థితి చిన్నాభిన్నంచేశారు. ఆర్థిక పరిస్థితిపై వాస్తవ పరిస్థితులను ప్రజల ముందు ఉంచుతాం. దివాళ తీసిన ఆర్థిక పరిస్థితి మెరుగుపరచడమే మా ప్రభుత్వ లక్ష్యం. ప్రభుత్వం వ్యవస్థలు వ్యక్తుల కోసం పనిచేశాయని ఆవేదన చెందారు. కార్యనిర్వాహక వ్యవస్థలో విలువలు పునరుద్ధరణ చేస్తామని చెప్పారు. ఏ పార్టీ ఎమ్మెల్యే అయినా తమ ప్రభుత్వంసమాన దృష్టితో చూస్తుందన్నారు. అణిచివేతకు ,వివక్షకు గురైన ప్రతి వర్గానికి తమ ప్రభుత్వంలో స్థానం వుంటుందన్నారు. గ్రామీణ అభివృద్దిలో గత ప్రభుత్వం ప్రచారానికి పరిమితమైందన్నారు. ప్రతి గ్రామం అభివృద్ధికి కట్టుబడి ఉంటాం అని గవర్నర్ స్పష్టం చేశారు. ధరణి పోర్టల్ స్థానంలో భూమాత పేరుతో పోర్టల్ తెస్తామని హామిఇచ్చారు. భూమాత కార్యచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును త్వరలో పూర్తిచేస్తాం అని రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. మా ప్రభుత్వం మాటల కంటే చేతలను ఎక్కువగా నమ్ముకుంది భవిష్యత్‌లో ఆ మార్పు చూస్తారు అని రెడ్డి అన్నారు.

# శాసనమండలిలో అధికారపక్ష సభ్యుడు ఒక్కడే

**గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాల తీర్మానం ప్రవేశపెట్టిన జీవన్‌రెడ్డి**

**సమర్థించిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి**

**హైదరాబాద్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** రాష్ట్ర శాసనమండలిలో శనివారం గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరిగింది. ఉదయం 10 గంటలకు సభ ప్రారంభం కాగానే గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చించినట్టు ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ప్రకటించారు. దీంతో సభలో కాంగ్రెస్ సభ్యుడిగా ఉన్న జీవన్‌రెడ్డి గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని ప్రవేశ పెట్టారు. దీనిని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి మద్ధతు ప్రకటించారు. దీంతో జీవన్ రెడ్డి సభమలో మాట్లాడారు. సుమారు గంటన్నర పాటు జీవన్‌రెడ్డి మాట్లాడారు. ఆయన మాట్లాడేది అధికారపక్షం తరపున అయినప్పటికీ.. గత ప్రభుత్వం చేసిన తప్పులనే ఎత్తి చూపారు. టీఎస్‌పీఎస్‌సీ అవకతవకలపై, కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై మాట్లాడారు. విద్యను గత ప్రభుత్వం పట్టించు కోలేదన్నారు. తరువాత ఎమ్మెల్సీ నర్సిరెడ్డి మాట్లాడారు. గతంలో ఉన్న ప్రభుత్వం ప్రజాప్రతినిధులతోపాటు.. ప్రజలకు సరైన గౌరవం ఇవ్వలేదన్నారు. ఎమ్మెల్యేలను సైతం ముఖ్యమంత్రి కలవలేని పరిస్థితి ఉందన్నారు. అలాగే సచివాలయానికి వెళ్లడానికి సైతం తమలాంటి ప్రజా ప్రతినిధులను రానివ్వలేదన్నారు. విద్య శాఖను గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు. ఉపాధ్యాయులకు పదోన్నతులు ఇవ్వలేకపోయారని విమర్శించారు. ఇక బీఆర్ఎస్ తరపున మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ మధుసూదనాచారి, దేశపతి శ్రీనివాస్, తాతా మధు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తమ్‌రెడ్డి, బీజేపీ ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి, ఎంఐఎం నుంచి సభ్యులు మాట్లాడారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తీర్మానంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమాధానం ఇచ్చారు.

# పరీక్షల వైఫల్యంపై బిఆర్ఎస్ క్షమాపణ చెప్పాల్సిందే: సిఎం

**హైదరాబాద్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పరీక్షలు నిర్వహించడంలో విఫలం అయ్యారని, ఈవిషయంలో ప్రజలకు బిఆర్ఎస్ క్షమాపణ చెప్పాలన్నారు. పదోవ తరగతి పరీక్షలు సరిగా నిర్వహించని, వారు, ఇంటర్ పరీఓల జవాబు పత్రాల మూల్యాకనం చేసిన తరువాత సాంకేతిక సమస్యతో 25 మంది విద్యార్థులు ఆత్మహత్యలకు కారణమైన వారు, టిఎస్‌పిఎస్‌సి ద్వారా ఉద్యోగ నియామకాలు చేపట్టలేక ప్రశ్నాపత్రాలు అమ్ముకున్న వారు సిగ్గుతో తలదించుకోవాలన్నారు. మేనేజ్‌మెంట్ కోటాలో పదవి పొందాలను కుంటే కెసిఆర్ కెటిఆర్‌కు నిరాశ ఎదుదైందన్నారు. పదవి దక్కలేదనే నిరాశతో కెటిఆర్ అక్కసు వెళ్లగక్కుతున్నారన్నారు.

# శాసనమండలిలో మారిన సభ్యుల సీట్లు!

**హైదరాబాద్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** రాష్ట్ర అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఓడిపోయి.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. దీంతో శనివారం జరిగిన శాసనమండలి సమావేశాల్లో సభ్యుల సీట్ల మార్పు జరిగింది. గత సమావేశాల వరకు అధికార పక్షంలో కూర్చున బీఆర్ఎస్ సభ్యులు కాస్త ప్రతిపక్షంలో కూర్చోగా.. కాంగ్రెస్‌కు చెందిన జీవన్ రెడ్డి ఒక్కరే అధికారపక్షం వైపు కూర్చువాల్సి వచ్చింది. అయితే శాసనమండలి సమావేశాల్లో ఇప్పటి వరకు మండలి ఛైర్మన్‌గా ఉన్న గుత్తా సుఖేందర్‌రెడ్డి ఛైర్మన్‌గా కొనసాగుతూ సభను నిర్వహించారు. సీపీఎం, సీపీఐ కాంగ్రెస్‌కు మద్ధతు ప్రకటించిన నేపథ్యంలో యూటీఎఫ్ సహకారంతో ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా గెలిచిన అలుగుబెల్లి నర్సిరెడ్డి అధికారపక్షం వైపు కూర్చున్నారు. ఇక ఎంఐఎం సభ్యులు కూడా ప్రతిపక్షం వైపు కూర్చున్నారు. బీజేపీ ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి ప్రతిపక్షంవైపు ఉన్నారు. దీంతో శాసనమండలిలో అధికార పక్షంవైపు కేవలం ఒక్క సభ్యుడే ఉన్నారు.

సభ ప్రారంభం అయిన తరువాత కొందరు మంత్రులు వచ్చి శాసన మండలికి హాజరయ్యారు. ఇరిగేషన్, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ పాల్గొన్నారు.

# ఎఇఇ వరుణ్‌కుమార్‌పై దాడికి ఇంజినీర్స్ సంఘాల ఖండన

**సర్కిల్ కార్యాలయాల వద్ద నిరసన కార్యక్రమాలు**

**హైదరాబాద్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** గత రెండురోజుల జోగులాంబ గద్వాల జిల్లా మానపాడు శివారులోని ఆర్డీఎస్ మెయిన్ కాలువ వద్ద నీటిపారుదలశాఖ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వరుణ్‌కుమార్‌పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏఈఈ అసోసియేషన్ ప్రెసిడెంట్ బండి శ్రీనివాస్, హైదరాబాద్ ఇంజినీర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కె.చక్రధర్, ఇరిగేషన్ గ్రాడ్యూయేట్ ఇంజనీర్స్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నూనె శ్రీధర్‌లు ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ఇరిగేషన్ ఇంజనీర్‌పై దాడిని ఖండిస్తూ శనివారం రాష్ట్రవ్యాప్తంగా భోజన విరామ సమయంలో నిరసన కార్యక్ర మాలు చేపట్టినట్లు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టీఎస్ మెయిన్ కాలువపై మానపాడుకు చెందిన ఒక వ్యక్తి అక్రమంగా మోటారు వాడుతూ సర్వీస్ రోడ్డున తవ్వి రాళ్లు అడ్డంపెట్టి రాకపోకలకు అంతరాయం కలిగించగా సదరు వ్యక్తిని ఇంజనీర్ వరుణ్‌కుమార్ విధినిర్వహాణలో భాగంగా ప్రశ్నిస్తే ఆయనపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచారన్నారు.

తాను అధికారినని చెప్పినా వినకుండా దాడికి పాల్పడటం హేమమైన చర్య అన్నారు. స్థానిక నాయకుల సహకారంతో దాడికి పాల్పడినట్లు తమకు తెలిసిందన్నారు. కావున ప్రభుత్వ ఉద్యోగిపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని దోషులను అరెస్ట్ చేసేంతవరకు దశలవారిగా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామన్నారు. ఈ ఘటనపై సిఎం రేవంత్‌రెడ్డి, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పందించి చర్యలు తీసుకునేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# రేవంత్ అదృష్టవంతుడు.. ఒక స్థానంలో ఓడినా సిఎం అయ్యాడు!

**● గవర్నర్ ప్రసంగంలో సుష్మాస్వరాజ్ ప్రస్తావన లేకపోవడం బాధాకరం: శాసనసభలో మహేశ్వర్‌రెడ్డి**

**హైదరాబాద్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** సిఎం రేవంత్‌రెడ్డి అదృష్టవం తుడని, ఒక నియోజక వర్గంలో ఓడిపోయినప్పటికీ ముఖ్యమంత్రి అయ్యారని బిజెపి సభ్యుడు మహేశ్వరరెడ్డి వ్యాఖ్యానించారు. గవర్నర్ తమిళిసై ప్రసంగంలో తమ పార్టీ నాయకురాలు సుష్మాస్వరాజ్ పేరు ప్రస్తావించక పోవడం బాధాకరమన్నారు. బిజెపి సహకారంతోనే తెలంగాణ రాష్ట్రం సాకారమైందన్నారు. శనివారం శాసనసభలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మాణంపై జరిగిన చర్చలో మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. అధికారంలోని వచ్చిన కాంగ్రెస్ పార్టీ 412 హామీలను ఎన్నికల ప్రణాళికలో చేర్చిందని, కానీ, ప్రస్తుతం 6 గ్యారంటీల విషయమే మాట్లాడు తోందని విమర్శించారు. మాటమారిస్తే సహించమని, గ్యారం టీలతో పాటు మిగతా 406 హామీలు కూడా అమలు చేయాల్సిందేనని తెలిపారు.

కొత్తగా ఏర్పడిన ప్రభుత్వమని కొంతకాలం గడువిస్తున్నామని, ఆ తర్వాత తమ సత్తా చాటుతామని చెప్పారు. పాలమూరు-రంగా రెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా విషయంలో కేంద్రం నుంచి నిధులను రాబట్టేందుకు కాంగ్రెస్‌కు పూర్తి మద్దతు ఇస్తామని బిఆర్ఎస్ సభ్యులు చెబుతున్నారని, దీన్నిబట్టే కాంగ్రెస్, బిఆర్ఎస్ రెండు ఒక్కటేనని తేలిపోయిందని ఆరోపించారు. కేసిఆర్ సర్కార్ మాదిరిగానే హామీలను విస్మరించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. రైతు రుణమాఫీ రూ. 2 లక్షలు, నిరుద్యోగ భృతి ఇతర హామీలను అమలు చేయాల్సిందేనని హెచ్చరించారు. శాసనసభలలో నిర్మాణాత్మక ప్రతిపక్షంగా వ్యవహరిస్తామని వెల్లడించారు. భారత్ మాతాకీ జై అంటూ మహేశ్వరరెడ్డి చర్చను ముగించారు.

# సిఎం రేవంత్‌రెడ్డితో ఒఆర్‌జి రవిశేఖర్‌రెడ్డి భేటీ



సిఎం రేవంత్‌రెడ్డిని కలిసిన ఒఆర్‌జి రవిశేఖర్‌రెడ్డి

**కొడంగల్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** సిఎం రేవంత్‌రెడ్డిని కన్జ్యూమర్ రైట్ ప్రొటెక్షన్ ఫోరం నేషనల్ సెక్రటరీ రవిశేఖర్‌రెడ్డి హైద్రాబాద్‌లోని సీఎం రేవంత్‌రెడ్డిని కలిశారు.శనివారం సీఎం స్వగృహంలో రేవంత్‌రెడ్డిని కలిశారు.ఇటీవలే జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రేవంత్‌రెడ్డి తరపున కొడంగల్‌లో ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా కొడంగల్ రాజకీయ పరిస్థితులను సీఎం రేవంత్‌రెడ్డికి వివరించినట్లు రవిశేఖర్‌రెడ్డి తెలిపారు.

# నరసింహావతారంలో భక్తులను దీవించిన భద్రాద్రి రామయ్య

**● నేడు వామనవతారంలో దర్శనమివ్వనున్న రాముడు**



**భద్రాచలం కల్చరల్, ప్రభాతవార్త :** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవ స్థానంలో ఈ నెల 13న ప్రారంభమైన శ్రీవైకుంఠ ఏకాదశి అధ్యయనోత్స వాలు అంగరంగవైభవంగా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో శ్రీసీతారామ చంద్రమూర్తి శనివారం దశవతారాలలోని నాలుగవ అవతారమైన నరసింహావతారంలో భక్తులకు దర్శనమిచ్చి దీవించారు. రామయ్యను మొదటగా అర్చకస్వాములు నరసింహావతారంలో అలంకరించి ప్రత్యేక పల్లకీలో బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. ప్రత్యేక పూజల అనంతరం శ్రీస్వామి వారిని ఊరేగింపుగా దేవస్థాన దక్షిణ ద్వారం గుండా మెట్ల నుండి బయటకు తీసుకుని వచ్చి దేవస్థాన పురవీధులలో మేళతాళాలు మంగళవాయిద్యాలు వేదమంత్రాలు నడుమ ఊరేగించారు. ఊరేగింపుగా బయలుదేరిన శ్రీస్వామి వారి పల్లకీ ముందు దేవస్థాన అధికారులు కొబ్బరికాయపై హారతి కర్పూరం పెట్టి హారతి ఇచ్చి కొబ్బరి కాయ కొట్టి ఊరేగింపును ప్రారంభించారు. అదేవిధంగా భక్తజనం శ్రీస్వామి వారికి హారతులు పట్టి, పుష్పఫలాలు నివేదించి కొబ్బరి కాయలు కొట్టి నీరాజనం పలికారు. స్వామి వారి ముందు భద్రాచలంకు చెందిన కృష్ణప్రేమ కోలాట భజన మండలి కోలాటం ఆకట్టుకుంది. ఊరేగింపు అనంతరం శ్రీస్వామి వారిని మిథిలాస్టేడియంలో భక్తుల సందర్శనార్థం ఆశీనులను చేశారు. అర్చకస్వాములు పొడిచేటి రామభద్రాచార్యులు శ్రీస్వామి వారి నరసింహావతార విశిష్టతను భక్తులకు వివరించారు. కాగా శ్రీస్వామి వారు ఆదివారం వామనవతారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు.

### వామనావతారం విశిష్టత

దేవతల సర్వ సంపదలను తన స్వాధీనం చేసుకున్న రాక్షస రాజైన బలిచక్రవర్తి దగ్గరికి శ్రీహరి వామన రూపంలో వెళ్ళి మూడు అడుగులు దానంగా స్వీకరించి, ఒక అడుగుతో భూమిని, రెండవ అడుగుతో ఆకాశాన్ని, మూడువ అడుగుతో త్రివిక్రముడై బలి తలపై మోపాడు. ఈ అవతారాన్ని దర్శించడం వలన గురుగ్రహ బాధలు తొలగుతాయని వేదపండితుల ఉవాచ.

### దుమ్ముగూడెంలో..

ప్రముఖ పుణ్యక్షేత్రమైన దుమ్ముగూడెం మండలంలోని పర్ణశాల శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో ఈ నెల 13వ తేదీ నుండి వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో శ్రీసీతారామచంద్రస్వామి వారు శనివారం నరసింహావతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ముందుగా శ్రీస్వామి వారికి అంతరాలయంలో ప్రత్యేక పూజలు అనంతరం ఉత్సవమూర్తిని ప్రత్యేకంగా అలంకరించిన పల్లకీల్లో ఊరేగింపుగా తీసుకుని వచ్చి మండపంలో ఆశీనులను చేశారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు నరసింహావ తారం విశిష్టతను వివరించారు.

# మా గొంతు నొక్కుతున్నారు: మాజీ మంత్రి హరీశ్‌రావు

**కాంగ్రెస్‌పై మండిపాటు**

**15 నిమిషాలు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలంటూ పట్టుబట్టిన హరీశ్**

**హైదరాబాద్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** అసెంబ్లీ సమావేశాల్లో వాడీవేడిగా జరిగాయి. అసెంబ్లీ సమావేశాల్లో గవర్నర్ ప్రసంగానికి దన్యవాదాలు తెలిపే క్రమంలో సిఎం రేవంత్ ప్రసంగం పూర్తయిన తరువాత బిఆర్ఎస్‌కు అవకాశం వచ్చింది. ఈ క్రమంలో హరీష్‌రావు మాట్లాడారు. ఈక్రమంలో హరీష్‌రావు మాట్లాడుతూ అధికార కాంగ్రెస్ పార్టీపై విరుచుకుపడ్డారు. మాటలు కోటలు దాటుతున్నాయన్నారు. ఇప్పుడే గొంతు నొక్కుతున్నారని ఆరోపించారు. పాయింట్ ఆఫ్ ఆర్డర్ అడిగితే మైక్ ఇవ్వలేదన్నారు. సిఎం స్లీపింగ్ రిమార్కు ఇవ్వలేదన్నారు. సిఎం మాదిరిగా స్లీపింగ్ రిమార్డు చేయనున్నారు. ఇంకా రేవంత్ సిఎం అయినట్లు భావించడం లేదని, ఇంకా పిసిసి చీఫ్ అనుకుంటున్నారా అంటూ ఎద్దేవా చేశారు. కుటుంబ పాలన గురించి మాట్లాడుతున్న నేతు గొంగట్లో అన్నం తింటూ వెంట్రుకలు వెతికినట్లు ఉందన్నారు. రాజీవ్ చనిపోతే ఇటలీ నుంచి సోనియాగాంధీని తెచ్చుకున్నారన్నారు. అదేవిధంగా పివి నర్సింహారావు విషయాన్ని సైతం ప్రస్తావించారు. ఈక్రమంలో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క జోక్యం చేసుకుని మాట్లాడారు. ఎన్నిరోజులు ఈ అంశంపై మాట్లాడాతారన్నారు. మీరు క్లారిఫికేషన్‌లు మాత్రమే అడగాలన్నారు. మా గొంతు ఎందుకు నొక్కు తున్నారన్నారు. గుమ్మడికాయ దొంగలు అంటే భుజాలు తడుముకుంటున్నారు ఎందుకని ప్రశ్నించారు. పివి చనిపోతే చూడటానికి వెళ్లని పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. వెంటనే హరీష్‌రావు మైక్ కట్ చేశారు. మళ్లీ డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ క్లారిఫికేషన్ అడగమని చెప్తే, ఇలాంటి ఆరోపణలుచేస్తారన్నారు. మైక్ ఇస్తే ఇలా వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. మరోసారి హరీష్‌రావు మాట్లాడుతూ 15నిమిషాలు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలన్నారు. అలా అయితే తాను మాట్లాడతానని, లేకపోతే సభ నుంచి వాకౌట్ చేయనున్నట్లు తెలిపారు. ఈక్రమంలో మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ 2019లో సభలో మాకు ఒక్కరికి మాత్రమే అవకాశం ఇచ్చారన్నారు. ప్రతిపక్ష పార్టీలకు ఒక్కరికే సమయం ఇచ్చారన్నారు. సీనియర్ నేత ఇలా తప్పుదోవ పట్టించవద్దన్నారు.

# సిఎం రేవంత్‌రెడ్డితో ఎంపి ఆర్.కృష్ణయ్య భేటీ

**మేనిఫెస్టోలోని బిసి డిమాండ్లను నెరవేర్చాలని వినతి**



శనివారం అసెంబ్లీలోని సిఎం కార్యాలయంలో రేవంత్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షుడు ఎంపి. ఆర్.కృష్ణయ్య భేటీ అయ్యారు. శనివారం అసెంబ్లీలోని సిఎం కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పలు డిమాండ్లపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బిసిలకు మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని సిఎంను కోరామన్నారు. ముఖ్యంగా పంచాయతీరాజ్ రిజర్వే షన్లను 20నుంచి 42శాతంకు పెంచాలని, విద్యా, ఉద్యోగాల రిజర్వేషన్లను 25శాతం నుంచి 50శాతంకు పెంచడం, జనగణనలో కుల గణన, ప్రతి కులానికి ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరామని మొత్తం 17 డిమాండ్లతో కూడిన వినతిపత్రం సిఎంకు అందజేసినట్లు కృష్ణయ్య పేర్కొన్నారు. ఈ ప్రతినిధి బృందంలో జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, రాజేందర్, నీల వెంకటేష్, అనంతయ్య, భూపేష్ సాగర్, సుధాకర్, వేముల రామకృష్ణ, పృథ్వీగౌడ్, తదితరులు ఉన్నారు.

# బిఆర్ఎస్ పాలనలోని అవకతవకలపై విచారణ జరపాలి

**● అసెంబ్లీలో ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి**

**హైదరాబాద్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పాలనలో జరిగిన విధ్వంసంపై అక్రమాలపై విచారణ జరపాలని కాంగ్రెస్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి అన్నారు. తెలంగాణ అసెంబ్లీలో ఆయన తొలిసారి గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం బలపరుస్తూ మాట్లాడుతూ ఉద్యమ సమయంలో ఇచ్చిన హామి మేరకు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సోనియాగాంధీ ఇచ్చారని ఆయన తెలిపారు. సకలజనులు తెలంగాణ కోసం పోరాటం చేశారని చెప్పారు. తాము ఎంపిలుగా ఉన్న సమయంలో నినా దాలు, ధర్నాలు చేశామన్నారు. కాంగ్రెస్ ఎంపి లుగా ఉన్న సమయంలో పార్లమెంట్‌లో నినాదాలు, ధర్నా చేశామన్నారు.

కాంగ్రెస్ ఎంపిలుగా తాము నిరసనలు చేపడుతున్న సమయంలో కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఉన్న సోనియాగాంధీ ఏనాడు తమను విమర్శించలేదని వద్దని చెప్పలేదని అన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఎందుకు ఇవ్వాలో ఆనాడు ఉమ్మడి ఎపి రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జీగా ఉన్న గులాం నబి ఆజాద్‌కు చాలాసార్లు ప్రజెంటేషన్ ఇచ్చామన్నారు. తెలంగాణ వస్తే నీళ్లు, నిధులు, నియమాకాలు వస్తాయని ప్రజలం దరు ఎంతో ఆశతో ఎదరు చూశారని అయితే ప్రత్యేక రాష్ట్రం వచ్చిన తరువాత ఏర్పడిన బిఆర్ఎస్ పాలనలో చాలా లోపాలు జరిగాయని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం వల్ల బ్యాక్ వాటర్‌తో పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో సుమారు లక్ష ఎకరాలు మునిగిపోతున్నాయని గుర్తు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై సిఎం రేవంత్‌రెడ్డి విచారణ కమిటి ఏర్పాటు చేయడం మంచి నిర్ణయం అని అభిప్రాయపడ్డారు.

బిఆర్ఎస్ హయాంలో నిర్మించిన ప్రాజెక్టులపై విచారణ జరగాలని డిమాండ్ చేశారు. తెలంగాణ విద్యుత్‌శాఖ సమీక్ష జరిపినప్పుడు ఆశ్చర్యకరమైన విషయం బయటపడిందని దాదాపు 81వేల కోట్ల రుణాలు ఉన్నాయని తేలిందన్నారు. అంతేకాకుండా రూ.50వేల కోట్ల నష్టాల్లో ఉందని తెలిందన్నారు. పది ఏళ్ళ బిఆర్ఎస్ పాలనలో నియంతృత్వ పాలన ఉండేదన్నారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించే వారి నిర్బంధాలకు గురి చేశారని గుర్తుచేశారు. అక్రమకేసులతో చాలా మందిని ఇబ్బందులకు గురి చేశారని తెలిపారు. నియంతృత్వ పాలన పోవాలనే రాష్ట్ర ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీని అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపించారని చెప్పారు. రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత ప్రగతిభవన్‌ను ప్రజాభవన్‌గా మార్చారని, ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు ప్రజావాణి కార్యక్రమం కూడా అమలు చేయడం మంచి పరిమాణం అని హర్షం వ్యక్తం చేశారు. పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గంలోని 90శాతం ప్రాంతాల్లో మిషన్ భగీరథ నీళ్లు రావడం లేదన్నారు.

చాలా జిల్లాల్లోనూ బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన మిషన్ భగీరథ కార్యక్రమం ఫెయిల్ అయ్యిందన్నారు. మిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని సుమారు ఆరు లక్షల కోట్ల అప్పుపాల్జేశారని చెప్పారు. జిల్లాల్లో అర్హులకు డబుల్ బెడ్రూమ్ ఇండ్లు కట్టించి ఇవ్వలేదని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు రూ.5లక్షల సాయం అందిస్తామని తెలిపారు. ఇందిరాగాంధీ హయాంలలో జరిగిన పరిపాలన మాదిరిగా తెలంగాణ రాష్ట్రంలోనూ పాలన ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. తెలంగాణ వచ్చిన సమయంలో సింగరేణి సంస్థలో 62వేల ఉద్యోగాలు ఉండేవని చెప్పారు. తమ తండ్రి కాక వెంకటస్వామి కేంద్ర ప్రభ్వుతంతో ఆనాడు కోట్లాడి లక్ష ఉద్యోగాలు కాపాడారని గుర్తు చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడ్డ తరువాత కేవలం 39 వేల ఉద్యోగాలు మాత్రమే ఉన్నాయన్నారు. ఇంటింటికి ఉద్యోగం కల్పిస్తామని చెప్పిన బిఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణి సంస్థలో చేపట్టిన కారుణ్య నియమాకాల్లో చాలా అవకతవకలు జరిగాయని చెప్పారు.

బిఆర్ఎస్ పరిపాలనలో సింగరేణి సంస్థకు కూడా అప్పుఉందని గుర్తు చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులపై సిఎం రేవంత్‌రెడ్డి శ్వేతపత్రం విడుదల చేసి రాష్ట్ర ప్రజలకు వివరించాలని కోరారు. బిఆర్ఎస్ ప్రభుత్వం హయంలో జరిగిన అవకతకలపై విచారణ చేపట్టిన బాధ్యలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# 'సలార్' తొలి టిక్కెట్ కొనుగోలు చేసిన రాజమౌళి

ప్రభాస్ మోస్ట్ అవైటెడ్ పాన్‌ఇండియా మూవీ సలార్–సీజ్‌ఫైర్.. విడుదల తేదీ సమీపిస్తున్న కొద్దీ అంచనాలు పెరిగిపోతున్నాయి.. ప్రశాంత్‌నీల్ దర్శకత్వం వహించారు.. డొమస్టిక్, ఓవర్సీస్ ప్రాంతాల్లో గ్రౌండ్‌బ్రేకింగ్ కలెక్షన్లు సాధించటానికి సిద్ధంగా ఉంది.. ప్రభాస్‌తో బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్




బాహుబలిని అందించిన దర్శకుడు రాజమౌళి ఈచిత్రం ఫస్ట్ టిక్కెట్‌ను కొనుగోలు చేశారు. నైజాంలో సినిమాను విడుదల చేస్తున్న మైత్రీ మూవీ మేకర్స్ ఈ ఫొటోను షేర్ చేసింది..ఫొటోలో రాజమౌళితోపాటు ప్రభాస్, పృధ్వీరాజ్ సుకుమారన్,ప్రశాంత్ నీల్, మైత్రీ నవీన్, హోంబలే ఫిలిమ్స్ విజయ్ కిరంగదూర్ ఉన్నారు.. హైదరాబాద్ సంధ్య 70ఎంఎం ఉదయం 7 గంటల ఆట టిక్కెట్‌ను రాజమౌళి కొనుగోలు చేశారు. శ్రుతిహాసన్, జగపతిబాబు ముఖ్యపాత్రల్లో నటిస్తున్నారు.


# మాస్ మహారాజా మూవీలోకి క్లాస్ మహారాణి ...



మాస్ మహారాజా రవితేజ, బ్లాక్‌బస్టర్ దర్శకుడు హరీష్‌శంకర్ అప్‌కమింగ్ సినిమాలోకి క్లాస్ మహారాణి వచ్చారు.. ఈ మ్యూజికల్ మాస్ కాంబోలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు.. ఈచిత్రానికి వివేక్ కూచిభొట్ల సహనిర్మాత.. ఈచిత్రం లో భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈచిత్రంలో ఆమె టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇవ్వబోతోంది.. మేకర్స్ రిలీజ్ చేసిన క్యారెక్టర్ ఇంట్రడక్షన్ పోస్టర్‌లో భాగ్యశ్రీ చాలా గ్లామరస్‌గా కన్పించింది.. చీరలో చాలా క్లాసీగా అందంగా కన్పించింది.. హరీష్ శంకర్ హీరోయిన్స్‌ను అద్భుతంగా చూపిస్తారు.. రవితేజ భాగ్యశ్రీల క్లాస్, మాస్ కాంబినేసన్ ప్రేక్షకులను అలరించబోతోంది.. రవితేజ హరీష్ శంకర్ ముచ్చటగా మూడోసారి కలిసి చేస్తున్న చిత్రం కావటంతో అభిమానుల్లో ట్రేడ్‌లోనూ క్రేజ్ ఉంది.. మరిన్ని వివరాలు త్వరలో తెలియజేస్తామన్నారు.

# 'ఫైటర్' మూవీ నుంచి 'షేర్ కుల్ గయ' సాంగ్

బాలీవుడ్ స్టార్ యాక్టర్ హృతిక్ రోషన్ హీరోగా దీపికాపదుకొనే హీరోయిన్‌గా దర్శకుడు సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రంఫైటర్. ఏరియల్ యాక్షన్ డ్రామాగా రూపొందుతోంది.. ప్రారంభం నాటి నుంచి అందరిలో భారీ అంచనాలు ఏర్పడ్డాయి.. వయాకామ్ 18



స్టూడియోస్, మార్‌ఫ్లిక్స్ సంస్థలపై మమతా ఆనంద్, రామనన చిట్, అంకు పాండే గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. విశాల్‌శేఖర్ సంగీతం అందిస్తునాననరు. ఈమూవీలో అనిల్‌కపూర్, అక్షయ్ ఒబెరాయ్, సంజీదా షేక్ నటిస్తున్నారు.. ఈచిత్రం వచ్చే ఏడాది జనవరి 25న విడుదల కానుంది.. ఈచిత్రం షేర్ కుల్ గయ.. సాంగ్‌ను విడుదల చేశారు.. హృతిక్ రోషన్, దీపిక డాన్స్ మూమెంట్స్ అభిమానులను ఫిదా చేస్తున్నాయి.. భారీ అంచనాల మధ్య ఈచిత్రం వచ్చేఏడాదిలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# పాన్‌ఇండియా యాక్షన్‌డ్రామా నుంచి శ్రుతిహాసన్ క్యారెక్టర్ పోస్టర్

వరుస హిట్‌లతో పాన్‌ఇండియా ఫేమ్ సంపాదించిన అడివిశేష్, తన అప్‌కమింగ్ పాన్‌ఇండియా యాక్షన్‌డ్రామా శేష్ ఎక్స్ శ్రుతి కోసం హీరోయిన్‌శ్రుతిహాసన్‌తో జతకట్టనున్నారు. హిందీ, తెలుగు భాషల్లో తెరకెక్కుతోంది.. అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో సుప్రియ యార్లగడ్డ నిర్మిస్తున్నారు. అమెరికాలో పుట్టిపెరిగిన షానీల్ డియో దర్శకత్వం వహిస్తున్నారు.. ఈచిత్రం నుంచి శ్రుతిహాసన్ ఫస్ట్ గ్లింప్స్‌ను శనివారం విడుదల చేశారు.. ఆ క్యారెక్టర్‌ను స్వయంగా పరిచయం చేసిన అడివి శేష్ క్యారెక్టర్ పోస్టర్ తర్వాత ఈ కొత్త పోస్టర్ మూవీ రెండో విజువల్ ఎస్సెట్‌గా నిలిచింది.. తాజా పోస్టర్‌లో శ్రుతిహాసన్ తన కళ్లలో కోపం, ఆవేశాన్ని వ్యక్తంచేస్తూ కన్పించింది. ఇంటెన్స్, ఎమోషన్స్‌తో ప్రేక్షకులను ఆకర్షిస్తోంది.. టైటిల్‌ను డిసెంబర్ 18న అనౌన్స్‌చేస్తాని మేకర్స్ తెలిపారు. అడివి శేష్ తన ఇన్‌స్టాగ్రామ్‌లో పేజీలో శ్రుతిహాసన్ పోస్టర్‌ను పంచుకున్నారు. ఆమె కళ్లల్లో కోపాన్ని చూడండి... అంటూ కామెంట్ పెట్టారు. సునీల్ నారంగ్ సహనిర్మాత.. మరిన్ని వివరాలను త్వరలో తెలియజేస్తామని అన్నారు.






లేటెస్ట్ ఫొటో షూట్: కోమలీ ప్రసాద్

హీరో అడివి శేష్ తాజాగా గూఢచారి2. అన్నపూర్ణ స్టూడియోస్ నిర్మిస్తున్న శేష్ఎక్స్ శ్రుతి లాంటి మరో రెండు బిగ్గెస్ట్ పాన్‌ఇండియా చిత్రాలతో ప్రేక్షకులను అలరించటానికి సిద్ధమవుతున్నారు.. ఆదివారం అడివి శేష్ పుట్టినరోజు, ఈసందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు.

# అలాంటి .. పట్టింపులు లేవు

**2023 ఎలా గడిచింది?**

2023 మొత్తం ప్రిపరేషన్‌లోనే గడిచింది.. గూఢచారి 2తోపాటు నేను, శ్రుతిభాసన్ కలిసి చేసునతన్న సినిమాకు రైటింగ్, ప్రిపరేషన్ చాలా వర్క్‌చేశాం.

**మీ నుంచి ఈ ఏడాదిలో ఒక్క సినిమా కూడ రాలేదనే ఫీలింగ్ ఉందా?**

అలాంటి పట్టింపులేమీ లేవు.. ఫేస్ బౌలర్స్ అందరికీ ఒకే స్పీడ్ ఉండదు..కదా.. (నవ్వుతూ) . ప్రతిమనిషి వాళ్లకి వాళ్ల స్పీడ్ ఉంటుంది..చేసింది బాగుండాలి... అదే ముఖ్యం.. అయితే మేజర్, హిట్2 బ్యాక్‌టు బ్యాక్ వచ్చినట్టు నెక్ట్స్ ఇయర్ ఇపుడు చేస్తున్నరెండు సినిమాలు బ్యాక్‌టు బ్యాక్ వస్తాయి.

**మీ ప్రయాణం ఎక్కడి వరకూ వచ్చిందనేది ఆలోచిస్తుంటారా?**

జర్నీ ఎక్కడి వరకూ వచినచందనే దానిక కంటే ఆ జర్నీని ఎంత ఆనందిస్తున్నామనేది ముఖ్యం.. చాలా కాలలం ఇది చేయాలి... అది చేయాలనే పరుగులోనే ఉండిపోయాను... దీంతో జ్ఞాపకాలు ఉండేవి కాదు.. దీన్ని ఆస్వాదించే సమయం ఉండేది కాదు.. ఇపుడు అనుభూతి చెందాలని కోరుకుంటున్నాను. అందుకే దీనిపై ఎక్కువ ఒత్తిడి తీసుకోను.



**ఇకపై మీ సినిమాలన్నీ హిందీలో కచ్చితంగా ఉంటాయా?**

అది సినిమా కథను బట్టి ఉంటుంది. జి2 చాలా మ్యాసివ్ ఫిల్మ్.. ఐదుదేశాల్లో జరిగే కథ.. ఆ స్కేల్ స్పాన్‌కి హిందీ ఆడియెన్స్‌కు కచ్చితంగా నచ్చుతుందనే నమ్మకం ఉంది.. శ్రుతిహాసన్‌తో చేసునతన్న సినిమా ప్రోపర్‌గా హిందీ, తెలుగు రెండు భాషల్లో సెపరేట్‌గా షూట్ చేస్తున్నాం.. కల్చర్ ప్రకారం ప్రతి సీన్ ట్రీట్‌మెంట్ కూడ డిఫరెంట్‌గా ఉంటుంది.. నటీనటుల ఎంపికలో కూడ చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నాం.

**దర్శకత్వంలో మీ ఇన్‌వాల్వ్‌మెంట్ ఏ మేరకు ఉంటుంది?**

నేను గుడ్ యాక్టర్, గ్రేట్ రైటర్,, బ్యాడ్ డైరెక్టర్ అని ఫీలవుతా(నవ్వుతూ)... దర్శకుడికి చాలా ఓర్పు కావాలి... నేను ప్రతిది మనసుతో ఆలోచిసానతను. అది నటుడిగా చేయాల్సిన పని.. కానీ దర్శకుడు మెదడుతో ఆలోచించారు. అదొక డిఫరెంట్ స్కిల్ సెట్.. నేను యాక్టింగ్ రైటింగ్ ప్రిపేర్ చేస్తాను.. నేను రాసే కథలు కూడ కేవలం నా కోసమే.. ఇపుడు చేస్తున్న రెండు సినిమాల తర్వాత కేవలం నటుడిగానే మరో రెండు చిత్రాలు చేయబోతున్నాను.

**శ్రుతిహాసన్‌తో చేస్తున్న సినిమా ఎలా ఉండబోతుంది?**

వెరీ ఇంటెన్స్ యాక్షన్ లవ్‌స్టోరీ... హైలీ ఎమోషనల్ యాంగ్రీ ఫిల్మ్.. చాలా న్యూ జోనర్ ఫిల్మ్

**ఈచిత్రంలో షానీల్ ఇయో దర్శకుడిగా పరిచయం చేయాలనే ఆలోచన మీదేనా?**

క్షణం షూటింగ్ జరుగుతున్నపుడు ఒక షార్ట్‌ఫిల్మ్ చూపించాడు.. అది ఆల్‌రెడీ కేన్స్ ఫిల్మ్‌ఫెస్టివల్‌లో ఎంపికైందని కూల్‌గా చెప్పాడు.. తనలో అంత ప్రతిభ ఉందా అని సర్‌ప్రైజ్ అయ్యాను.. తన లక్ష్యమే దర్శకత్వమని చెప్పాడు.. అప్పటి నుంచే తనని దర్శకుడిగా పరిచయం చేయాలని ఫిక్స్ అయ్యాను.

# వసంత్ రవి ద్విభాషా చిత్రం టైటిల్ 'ఇంద్ర'




వసంత్ రవి హీరోగా జెఎస్ఎం పిక్చర్స్ , ఎంపరర్ ఎంటర్‌టైన్‌మెంట్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రానికి ఇంద్ర టైటిల్‌ను ఖారారు చేశారు. తెలుగు, తమిళ, భాషల్లో రూపొందుతోంది.. సస్పెన్స్ థ్రిల్లర్‌గా రూపొందుతోంది.. ఈ చిత్రాన్ని జెఎస్ఎం పిక్చర్స్ ఏఆర్ జాఫర్ సాదిక్, ఎంపరర్ ఎంటర్‌టైన్‌మెంట్ ఇర్ఫాన్ మాలిక్‌తో కలిసి నిర్మిస్తున్నారు.. శబరీష్ నందా ఈచిత్రం ద్వారా దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. మెహ్రీన్ ఫిర్జాదా హీరోయిన్. అవి కా సురేంద్రన్, సునీల్, కల్యాణ్ మాస్టర్ ముఖ్యపాత్రల్లో కన్పించబోతున్నారు.

# 'కింగ్' నాగార్జునచే 'హనీమూన్ ఎక్స్‌ప్రెస్' పోస్టర్ రిలీజ్

ఎన్ఆర్ఐ ఎంటర్‌టైన్‌మెంట్స్ సమర్పణలో న్యూరీల్ ఇండియా ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రై.లి. పతాకంపై చైతన్యరావు, హెబ్బాపటేల్ హీరోహీరోయిన్లుగ నటించిన చిత్రం హనీమూన్ ఎక్స్‌ప్రెస్... తనికెళ్ల భరణి, సుహాసిని ముఖ్యపాత్రల్లో నటిస్తున్నారు. కళ్యాణి మాలిక్ సంగీతం అందించారు.. కెకెఆర్, బాలరాజ్ సంయుక్తంగా నిర్మించారు.. బిగ్‌బాస్ సెట్‌లో కింగ్ రూమ్‌లో





ఈచిత్రం మొదటి పోస్టర్‌ను నాగార్జున చేతులమీదుగా విడుదల చేశారు. నాగార్జున మాట్లాడుతూ, దర్శకుడు బాల నాకు సుపరిచితుడు అని అన్నారు. మా విద్యార్థులకు ఈచిత్రంలో అవకాశాలు ఇచ్చాడన్నారు. ఈచిత్ర కథ వినోదాత్మకంగా సమాజానికి చక్కటి సందేశం కలిగి ఉందన్నారు.. కళ్యాణి మాలిక్ సంగీతం బాగుందన్నారు. తప్పకుండా విజయం సాధించాలని అన్నారు. దర్శకుడు మాట్లాడుతూ, నేను లాస్‌ఏంజిల్స్‌లో ఉంటూ,, హాలీవుడ్ చిత్రాలకు పనిచేశానని తెలిపారు. కానీ తెలుగుసినిమా చేయాలని అనేది నా కల అన్నారు.. అక్కినేని అమల గారి ప్రోద్భలంతో ఇండియాకు వచ్చి నాగార్జున, అమలగారి ప్రోత్సాహంతోనే టాలీవుడ్‌లోకి రావటం జరిగిందాన్నరు.. ఈచిత్రం రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోందని తెలిపారు. హెబ్బాపటేల్ అద్భుతంగా నటించారని అన్నారు. యూత్‌కు నచ్చేఅంశాలన్నీ ఉంటాయన్నారు.త్వరలో రిలీజ్ వివరాలను తెలియజేస్తామన్నారు.

# 'మాయవన్'లో నీల్ నితిష్ ముఖేష్

హీరో సందీప్‌కిషన్, దర్శకుడు సివి కుమార్ కాంబినేషన్‌లో వచ్చిన సెన్సేషనల్ హిట్ ప్రాజెక్ట్జెడ్,మాయవన్‌లో తర్వాత రెండో భాగం కోసం రెండోసారి చేతులు కలిపారు.. మాయవన్ అనే టైటిల్‌తో రూపొందుతోది.. ఈ సీక్వెల్‌ను ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు.. సైన్స్‌ఫిక్షన్ యాక్షన్ థ్రిల్లర్ నేపథ్యంలో రూపొందే ఈచిత్రాన్ని ప్యాక్డ్ పాత్రలను



పోషించటానికి కొత్తగా మేకోవర్ అవుతున్నారు.. నీల్ తన పాత్ర కోసం తన డిక్షన్‌పై వర్క్‌చేస్తున్నారు. బరువు కూడ తగ్గుతారు. మాయావన్‌లో సందీప్ కిషన్ సరసన ఆకాంక్ష రంజన్ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది.. పలు ఓటిటి సిరీస్‌లో నటించిన ఆమె మాయావన్‌తో వెండితెరకు పరిచయం కాబోతోంది.. సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్నారు

# నెలాఖరుకు 'ఉమాపతి' ట్రైలర్

గ్రామీణ ప్రేమ కథా చిత్రాలకు ఆడియెన్స్ సపోర్ట్ ఎపుడూ ఉంటుంది.. ఇపుడు అలాంటి ఓ కథతో ఉమాపతి అనే చిత్రంరాబోతోంది.. ఈసినిమాలో అనురాగ్ హీరోగా నటిస్తున్నారు.. చిన్నారి పెళ్లికూతురు ఫేమ్ అవికాగోర్ హీరోయిన్‌గా నటిస్తోంది.. క్రిషి క్రియేషన్స్ బ్యానర్‌పై కే.కోటేశ్వరరావు నిర్మిస్తున్నారు. సత్య ద్వారంపూడి దర్శకత్వం వహిస్తునాననరు. ఇప్పటిప ఈ చిత్రం నుంచి విడుదలైన పోస్టర్లు, పాటలకు, టీజర్‌కు మంచి స్పందన వచ్చింది.. తాజాగా



ట్రైలర్‌ను విడుదల చేశారు. అందమైన గ్రామీణ వాతావరణం, ఊళ్లో రకరకాల మనస్థత్వాలున్న మనుషులు, అల్లరి చిల్లరగా తిరిగే హీరో, రెండు ఊళ్లమధ్య గొడవలు ఉన్నట్టు ..ఆ గొడవలే హీరో, హీరోయిన్ల ప్రేమకు అడ్డంకిగా మారేట్టు చూపించినసీన్లు బాగున్నాయి.. ట్రైలర్‌లోసహజత్వం కన్పిస్తోంది.. విజువల్స్ ఎంతో అద్భుతంగా ఉన్నాయి. ఆర్‌ఆర్ చక్కగాఉంది.. కుటుంబ సమేతంగా చూడదగ్గ వినోదాత్మక చిత్రంగా తెరకెక్కిస్తున్నట్టు ట్రైలర్‌ను చూస్తే తెలుస్తోంది.. శక్తికాంత్ కార్తీక్ సంగీతం అందిస్తునాననరు.. ఈచిత్రం డిసెంబర్ 29న విడుదల కానుంది.

# 'మంగళప్రదమైన ధనుర్మాసం'



నీళాదేవి వక్షః స్థలం మీద నిద్రించుచున్న శ్రీకృష్ణపరమాత్మను శ్రీగోదాదేవి (ఆండాళ్ తల్లి) నిదుర లేపింది. అనగా మేల్కొల్పిందన్నమాట! పారమార్థిక సంపదతో (108) ఉపనిషత్తుల సారాన్ని తిరుప్పావై పాశు రాలతో నేర్పింది. రోజుకొక్క పాశురం చొప్పున 30 రోజులు 30 పాశురాలను గానం చేసింది. తాను ధరించి భరింపచేసిన పుష్పమాలికతో ఆనందకిశోరుణ్ణి కట్టివేసి భక్తి తత్వాన్ని అనుభవింపచేసింది. అటువంటి ఆండాళ్ తల్లికి (గోదాదేవి) నమస్కారములు!

మన భారతీయ సంప్రదాయంలో పండుగలకు చాలా పెద్దపీట వేశారనే చెప్పాలి. మనమంతా తరచూ ఏదో ఒక పండుగని చేసుకుంటూ ఇల్లు వాకిళ్లు, ఊరు వాడా పండుగ వాతావరణంతో కళకళలాడుతుంటుంది. ఈ పండుగలు మానవ జీవితానికి ఆనందాన్ని, సంతోషాన్ని పంచుతూ అందరూ వసుధైక కుటుంబంలోని వ్యక్తుల లాగా ఒకచోట చేరి మధురమైన తీపి జ్ఞాపకాన్ని పంచుకుంటాము. ఈ పండుగల సందర్భంగా స్నేహానికి, ప్రేమ, ఆప్యాయతలకి ప్రతీకలుగా చెప్పుకోవచ్చు.

మనం జరుపుకునే ఈ పండుగలు అన్నింటిని అలాగే కొన్ని మాసాల్లో వచ్చే పండుగలకు భక్తులు ఎంతో నిష్ఠతో భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తారు. అలాంటి విశిష్టమైన మాసాలు శ్రావణమాసం కార్తీక మాసం, మాఘమాసం చాలామంది ఈ మాసాలకే ఎక్కువ ప్రాధాన్యత ఉంది అనుకుంటారు. కానీ కార్తీక మాసం తర్వాత వచ్చే మార్గశిర మాసంలో ప్రారంభమయ్యే ధనుర్మాసానికి కూడా ఆధ్యాత్మిక ప్రాధాన్యత ఉంది. ఈ మాసం శ్రీమహావిష్ణువుకు ఎంతో ప్రీతికరమైన మాసం. 12 మాసాల్లో కనిపించని మాసం విశిష్టమైన మాసం ధనుర్మాసం. మార్గశిరం పుష్యమాసాలతో కలిసి అంతర్లీనమై వచ్చే ఈ ధనుర్మాసానికి ఎంతో ప్రాశస్త్యం ఉంది. లక్ష్మీదేవికి - శ్రీ మహావిష్ణువుకి అత్యంత ప్రీతికరం ఈ మాసం. ఈ మాసంలో ఏ పుణ్యకార్యం చేసిన అధికమైన ఫలం లభిస్తుంది. ధనుర్మాసంప్రారంభం కాగానే సంక్రాంతి పండగ నెల కూడా ప్రారంభమవుతుంది. ఈ మాసం నుంచి రకరకాల రంగవల్లులు తీర్చిదిద్దుతాము. గొబ్బిళ్ళు పెడతాము. గోపూజ చేస్తాము. హరిదాసులు రావడం మొదలుపెడతారు. ఆపై గంగిరెద్దులు ఆడించే వాళ్ళు కూడా వస్తారు. ఇంకా ఈ నెలరోజులు విష్ణు కథా గానం చేస్తారు. ఈ ధనుసంక్రమణంలో ధనస్సుకి సంబంధించిన ప్రత్యేక కార్యక్రమాలు మాత్రమే చేస్తారు. భూప్రీత్యర్థం, బలిప్రీత్యర్థం, విష్ణు ప్రీత్యర్థం, సూర్యునికి ప్రీత్యర్థం.. ఇలా భగవంతుని ప్రీతకరమైనవన్నీ చేస్తాము. కానీ సాధారణ శుభ కార్యలైన వివాహ శుభకార్యాలు, గృహప్రవేశాలు, కొత్తపనులు, కొత్త వస్తువులు కొనడం, వాడడం లాంటివి చెయ్యరు.

సాధారణంగా ధనుర్మాసం చాంద్రమానాన్ని అనుసరించి డిసెంబరు 16లేదా 17వ తేదీన వస్తుంది. ధనుర్మాసం అనగానే ప్రాత కాలంలోనే ఆలయాలన్ని తెరుచుకుంటాయి. అంటే బ్రహ్మీ ముహూర్తంలో ఆలయాలు అన్నింటి ముందు రకరకాల రంగవల్లులతో తీర్చి దిద్దుతారు. సూర్యోదయానికి ముందే అర్చనలు కూడా పూర్తి చేస్తారు. దీనికి ప్రత్యేకత రావడానికి గల కారణాలు తెలుసుకుందాం. గోదాదేవి సీతాదేవిలాగా 'అయోనిజ' ఆమె తులసి వనంలో దొరికింది. శ్రీరంగానికి దగ్గరలో ఉన్న శ్రీ విల్లిపుత్తూర్ అనే గ్రామంలో వటపత్ర సాయికి ఒక దేవాలయం ఉంది. ఆ దేవాలయానికి దగ్గరలో ఒక పెద్ద తులసి వనం ఉంది. విష్ణు చిత్తులనే ఒక అళ్వారు ఉండేవారు. ఇక్కడ 12 మంది



ఆళ్వారులు విష్ణు సేవకులు. ఈ 12 మందిలో ప్రథములు విష్ణు చిత్తులవారు వీరికి పిల్లలు లేరు. వీరు స్వామి వారికి పూజ చేసే క్రమంలో ప్రతినిత్యం తులసి వనం నుంచి పూలు కోసి తీసుకువెళ్లేవారు. ఇలా తీసుకువెళ్లే క్రమంలో తులసిచెట్టు మొదట్లో ఒక పాప దొరికింది. ఆమె సంపంగి పువ్వుల దండలాగా ఉంది. తండ్రి ఆమెకు 'కోదై' అని పేరు పెట్టారు. తమిళంలో కోదై అంటే 'దండ' అని అర్థం. ఆ 'కోదై' కాస్త కాలక్రమంలో 'గోదా' అయింది. ఈ పాపని తీసుకుని అల్లారు ముద్దుగా పెంచుకుంటూనే నిత్యం విష్ణు సేవ, విష్ణు ప్రార్థన, విష్ణు కథామృత శ్రవణం చేసేవారు. నిత్య తండ్రి చేసే పూజా విధానం వింటూ మనసుకి ఆకళింపు చేసుకుని కృష్ణ రూపాన్ని ధ్యానిస్తూ ఉండేది. ఆమె పెరిగి పెద్దయ్యాక తానే స్వయంగా దండలు కట్టేది. ఈమె ఒకరోజు మా కట్టి ఆ మాలని ఆసక్తితో తన మెడలో వేసుకుని బావి దగ్గరికి వెళ్లి బావిలో తన ప్రతిబింబాన్ని చూసుకునేది ఆమె ఇలా వేసుకున్నదండనే స్వామి వారికి సమర్పించేవారు తండ్రి. ఇది అర్చకులు చూసి ఇలాంటి దండలు తేవద్దని హెచ్చరించారు. కూతురు చేస్తున్న పనికి తండ్రి బాధపడ్డారు ఒకరోజు స్వామి వారు విష్ణు చిత్తుల వారికి కలలో కనబడి ఆమె మెడలో వేసుకున్న దండే కావాలని చెప్పారు. ఈ క్రమంలో కూతురికి వివాహం చేయాలని అనుకొని కూతురికి చెప్పారు. కానీ గోదాదేవిని శ్రీరంగంలో ఉండే రంగనాథ స్వరూపం బాగా ఆకర్షించింది. ఆస్వామినే వివాహం చేసుకుంటానని తండ్రికి చెప్పింది.

తండ్రి కాదనేటప్పుడు గోపికలు చేసిన కాత్యాయిని వ్రతాన్ని ఆచరించింది. ఈమె ఈ ధనుర్మాసం నెలరోజులు ప్రాతఃకాలానికి ముందే నిద్రలేచి స్నామాచరించి శ్రీ రంగానథుణ్ణి మేలుకొలపడానికి అనేక భక్తి గీతాలను ఎంత శ్రావ్యంగా గానం చేసింది. ఇలా గానం చేసిన వాటినే తమిళ మరియు ద్రవిడ భాషలో 'పాశురము' అంటారు. ఇలా 30 రోజులు 30 పాశురాలు గానం చేస్తుంది. నెలరోజులు తిరుప్పావై వ్రతం చేసింది. ఇలా ఆమె పాసురాల్ని గానం చేస్తు ఆమె అర్పించిన ఆకు కుసుమాలనే ప్రతిరోజు ఒక్కొక్క పువ్వు చొప్పున మళ్లీ విష్ణుమూర్తికి సమర్పించే విధానమే తిరుప్పావై, అంటే తిరువ్రతం అంటారు. దీనిని శ్రీ వ్రతం, ధనుర్మాస వ్రతం, కాత్యాయని వ్రతం, మార్గాళి వ్రతం అని ఇలా ఎన్నో పేర్లతో పిలుస్తారు.

ఇలా ఆమె గానామృతంకి భక్తికి మెచ్చి శ్రీమహావిష్ణువు శ్రీరంగనాథుని రూపంలో వచ్చి గోదాదేవిని వివాహం చేసుకున్నారు. ఆపై గోదాదేవిని తనలో ఐక్యం చేసుకున్నారు కావున ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో ధనుర్మాసం నెల రోజులు లేదా మనికి కుదిరినన్ని రోజు సూర్యోదయానికి ముందే గోదాదేవి వ్రతమాచరించి కట్టె పొంగలి, పరమాన్నం, దద్దోజనం, అప్పాలు, చక్కెరపొంగలి, గుగ్గిళ్ళు, పులిహోర పప్పుల పరమాన్నం ఇలా వీటిలో ఏదో ఒక వంటకాన్ని నివేదన చేసి ప్రతినిత్యం తులసి దళాలు లేదా బిల్వ పత్రాలతో అమ్మవారిని స్వామి వారిని పూజిస్తే భగవదనుగ్రహం కలిగి చక్కని ఫలితాలు లభిస్తాయి ఫ్రెండ్స్ అందరికీ ధనుర్మాస ప్రారంభ శుభాకాంక్షలు.

- పింగళి భాగ్యలక్ష్మి..

# 1వ పాశురం



## తిరుప్పావై

**మార్గళి త్తింగళ్ మదినిరైన్ద నన్నాళాల్**
**నీరాడప్పోదువీర్, పోదుమినోనేరిళైయీర్**
**శీర్‌మల్‌గుం ఆయ్‌ప్పాడి శెల్వచ్చిఱుమీర్‌గాళ్**
**కూర్వేల్ కొడున్దొళిలన్ నన్దగోపన్ కుమరన్**
**ఏరార్న్దకణ్ణి, యశోదై యిళఙ్జమ్**
**కార్‌మేనిచ్చెఙ్గణ్, కదిర్ మదియంపోల్ ముగత్తాన్**
**నారాయణనే,నమక్కేపఱై తరువాన్**
**పారోర్ పుగర్త్తి, ప్పడిన్దేలో రెమ్బావాయ్॥**

మార్గశిరమాసమిది, మంచి ముహూర్తమిది. శుక్లపక్షమి చంద్రుడుదయించే శుభముగాను, బల్లెమును చేబూని బహుజాగరూకుడై రక్షించునందుడు, నందగోపాలుని, అందాల కనులున్న అమ్మ యశోదకు, సింహము పిల్లంటి శ్రీకృష్ణుని, సూర్యచంద్రుల వంటి చూపున్న వాని నీలిమేఘము బోలు మేనున్న వాని, దేదీప్యమానమై వెలుగు మోము వాని, "నమో నారాయణా"నీవే మా దిక్కంచు, దీక్షతో సేవించి దీవెనలను పొంద సిరులొలుకు రేపల్లె శ్రీలక్ష్ములారా! జ్ఞానమనెడు జలముతో స్నానమాడ రండి లోకులందరు మెచ్చ, లోకములు మెచ్చ.

**భావము:** మార్గశిరమాసము. వెన్నెలతో నిండిన మంచిరోజు. మార్గశిరస్నానము చేయుగోరు అందమైన ఆభరణములు గల, ఐశ్వర్యము నిండిన వ్రేపల్లెలో నివసించు, సకల సంపదలుగల బాలికలారా, రండు ఎవరిని అర్థించని మనము నారాయణుని అర్థించి 'పర'యను సాధనమును పొందుదము. అదియే మన వ్రతము. ఈ వ్రతము శ్రద్ధతో చేయుదము. అందరు మనలను పొగడుదురు. మన ఇష్టదైవము కృష్ణుడు, నందగోపాలుడు, వేలాయుధముతో యశోదాదేవి బాలసింహము అయిన కృష్ణుడిని కాపాడు తున్నాడు. నల్లని శరీరముగల, సౌందర్యముతో నిండిన కన్నులు గల, సూర్యచంద్రుని ముఖము గల, ఎర్రని నేత్రములు గల, తాపమును పోగొట్టగల, మన ఇష్టదైవము అయిన కృష్ణుడిని ప్రార్థించి 'పర'యను సాధనమును అడుగుదాం రండు అని అండాళ్ తల్లి గోపికలను ఆహ్వానిస్తున్నది.

**ఫలం:** కాలం కలిసిరావటానికి. ❐

# చలికాలం చిక్కులా !

**కాలాన్ని బట్టి చర్మం తీరూ మారుతుంది. ఈ కాలంలో పొడారడం, పగుళ్లు రావడం వంటి ఇబ్బందులెన్నో! వీటి నుంచి ఈ చిట్కాలతో ఉపశమనం పొందొచ్చు. అదెలాగంటే...**



ఈ కాలంలో మాయిశ్చరైజర్ ఆధారిత ఉత్పత్తులనే వాడాలి. ముఖ్యంగా అవి చర్మంలోకి త్వరగా ఇంకి, పోషకాలందించేవై ఉండాలి. స్నానం చేశాక తేమ ఉన్న ప్పుడే ఈ క్రీము రాసు కోవాలి. ముఖం కడిగి ప్రతిసారీ, ముఖ్యంగా రాత్రి నిద్రపోయే ముందూ తప్పనిసరిగా రాయడం అలవరుచుకుంటేనే తాజాగా, తేమగా కనిపించొచ్చు.

**బ్యాక్టీరియాకు దూరం...** రోజులో ఒక్కసారి మాత్రమే సన్‌స్క్రీన్ రాస్తే సరిపోతుందనుకోవద్దు. కనీసం రెండు మూడు సార్లైనా దీన్ని రాసుకోవాలి. హైపర్ పిగ్మెంటేషన్ సమస్య ఉన్నవారు అస్సలు అశ్రద్ధ చేకూడదు. ఈ సీజన్‌లో హైలురోనిక్ యాసిడ్ ఉన్న మాయిశ్చరైజర్‌ను వినియోగిస్తే చర్మం పగుళ్లు రాకుండా మృదువుగా ఉంటుంది. ఉదయం ఈ యాసిడ్ బేస్డ్ క్రీంను తేలికనదాన్ని ఎంచుకొని, రాత్రి నిద్రకు ముందు చిక్కని (హెవియర్) మాయిశ్చరైజర్‌ను వినియోగిస్తే మంచిది. అలాగే క్రీం లేదా మాయిశ్చరైజర్లను గాజుసీసాల నుంచి వేళ్లతో తీయకుండా చెక్క చెంచా వినియోగించాలి. లేదా మాయిశ్చరైజర్లను గాజుసీసాల నుంచి వేళ్లతో తీయకుండా చెక్క చెంచా వినియోగించాలి. లేదా చేతులను శుభ్రపరుచుకొని క్రీం తీసుకోవాలి. లేదంటే వేళ్లకున్న బ్యాక్టీరియా.. క్రీం లోపలికి చేరే ప్రమాదం ఉంది. తర్వాత దీన్ని వాడినప్పుడు అది చర్మంపైకి చేరి అనారోగ్యాలకు కారణం కావొచ్చు.

**డీహైడ్రేషన్ రానివ్వొద్దు...** శీతాకాలంలో చాలామంది చలిగా ఉందనో, దాహం వేయడం లేదనో నీళ్లను తాగరు. మీరూ ఇలా చేస్తున్నారా? వద్దు. ఇది డీహైడ్రేషన్‌కు దారితీసి చర్మం పెళుసుబారేలా చేస్తుంది. పగుళ్లూ వస్తాయి. దీంతోపాటు రోజు నిద్రపోయే ముందు మేకప్ తొలగించి ముఖం శుభ్రపరచాలి. లేదంటే చర్మకణాల పనితీరు మందగిస్తుంది. అందులోని రసాయనాలు ముఖంపై ముడతల్లోకి ఇంకి చర్మం సంబంధిత సమస్యలను తెస్తాయి. ❐

# పెళ్లికి లేటాయెనా?

పై చదువులూ, ఉద్యోగంలో స్థిరత్వం అంటూ కొందరమ్మాయిలు పెళ్లిని వాయిదా వేస్తున్నారు. కుటుంబ జీవితం చాలని ఉద్యోగాన్ని పక్కన పెట్టేయడం ఎలా సరి కాదో, కెరియరే ముఖ్యమనుకుని పెళ్లిని నిర్లక్ష్యం చేయడమూ అంతే పొరపాటని మానసిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. రెంటికీ ప్రాధాన్యత ఇవ్వాలి. తగిన వయసులోనే పెళ్లీ చేసుకోవాలి. లేదంటే అనర్థాలు తప్పవు అంటున్నారు. ఎందుకో కారణాలు కూడా చెబుతున్నారు.

- డిగ్రీ కాకుండానే సంబంధాలు వచ్చాయి కదాని తొందరపడి ఏదో ఒకటి ఎంచుకోవద్దు. కానీ భవిష్యత్తులో ఎలా ఉండాలి. ఏం చేయాలని కలలు కంటున్నారో, ఎలాంటి వ్యక్తి అయితే జీవితం సజావుగా, సంతోషంగా సాగుతుందో నిశితంగా ఆలోచించండి. అలాంటి వ్యక్తి మీకు తారసపడితే సరే లేదంటే మీ భావాలను అమ్మా నాన్నలకు చెప్పండి.
- పెళ్లికి ముందే ఇల్లూ, కెరియర్ గురించి చర్చించి, తగిన నిర్ణయం తీసుకోండి.
- పెళ్లికి పరిపక్వత అవసరమే. కానీ వయసు పెరిగేకొద్దీ అభిప్రాయాలు స్థిర పడతాయి. సర్దుబాటు గుణం సన్న గిల్లుతుంది. 'నేనింతే, నాకు తగ్గట్టుగా అవతలి వారు ఉండాలే కానీ నేను రాజీపడేది లేదు' అనిపిస్తుంది. అప్పుడిక పెళ్లి ఆనందానికి బదులు ఆందోళన మిగులుస్తుంది.
- స్వేచ్ఛ, స్వతంత్ర భావాలూ అలవాటయ్యాక భాగస్వామి కంటే కెరియరు, సొంత వ్యాపకాలు ముఖ్యమనిపిస్తాయి. దాంతో విభేదాలు తలెత్తే అవకాశముంది. సర్దుబాట్లు బానిసత్వంలా అనిపించి, తనకు నచ్చినట్లు యథేచ్ఛగా జీవించడం మేలనిపిస్తుంది. కానీ తాత్కాలికంగా ఆహా అనిపించే ఆ ఏకాంతం కొన్నాళ్లకి కారడవిలో చీకటిలా మారి ఒంటరితనంతో తల్లడిల్లేట్లు చేస్తుంది.
- సాధారణంగా స్త్రీలకు 40 తర్వాత శారీరక వాంఛలు తగ్గుముఖం పడతాయని అధ్యయనాలు చెబుతున్నాయి. అలాంటప్పుడు లేట్ మ్యారేజెస్ లో ఆలుమగల మధ్య సత్సంబంధాలు కొరవడి, అనురాగం బలపడదు.
- వయసుతోబాటు బాధ్యతలు, ప్రాధాన్యతలు మారి ఆలుమగల మధ్య అంతరాలు చోటుచేసుకుంటాయి. అప్పుడిక ప్రేమకి చోటెక్కడిది? ద్వేషం బయల్దేరుతుంది.



- మూడు పదులు దాటాక సంతానోత్పత్తి సామర్థ్యం తగ్గి పిల్లలు పుట్టే అవకాశాలు తక్కువవుతాయి. గర్భం ధరించినా ప్రసవం కష్టమవుతుంది. అన్నిటినీ మించి తగిన వయసులో పిల్లలు పుడితే వాళ్ల అల్లరిచేష్టలను భరించే ఓర్పు సహనం ఆందోళన తప్పవు. ❐

# మొటిమలు తగ్గించే బొప్పాయి..



**తియ్యతియ్యగా నోరూరించే బొప్పాయిలోని పోషకాలు ఆరోగ్యానికే కాదు అందానికీ మేలు చేస్తాయి. అదెలాగంటే..**

- కప్పు బొప్పాయి గుజ్జుకి పాలల్లో నానబెట్టిన ఓట్స్‌ని జతచేసి కొద్ది తేనె కలపాలి. ఈ మిశ్రమాన్ని చర్మానికి రాసి మృదువుగా రుద్దాలి. రోజూ ఇలా చేస్తే చర్మానికి తేమ అంది నిగారింపు వస్తుంది.
- పావుకప్పు బొప్పాయి గుజ్జుకి కోడిగుడ్డులోని తెల్లసొన, టేబుల్ స్పూన్ నిమ్మరసం కలపాలి ఈ మిశ్రమాన్ని కుదుళ్లకు పట్టించి ఓ పావుగంట ఆరనివ్వాలి. ఆపై గోరు వెచ్చని నీళ్లతో డిగేయాలి. ఇలా వారానికోసారి చేసి చూడండి. జుట్టు పట్టుకుచ్చులా మెరిసిపోతుంది.
- మొటిమల మచ్చలతో ముఖం కాంతి విహీనంగా మారినప్పుడు టేబుల్ స్పూన్ బొప్పాయి గుజ్జులో చెంచా చొప్పున తులసిపొడి, తేనె కలిపి రోజూ ఉదయాన్నే ముఖానికి రాయాలి. ఇందులో ఉండే పపైన్ అనే ఎంజైమ్ వాపుని తగ్గించి చర్మాన్ని కాంతి మంతంగా మారుస్తుంది. ❐

# క్రిస్మస్ కేకులు

## క్యారెట్ కేక్



**కావలసినవి:** మైదా-225గ్రా., వంటసోడా-ఏడు గ్రా. పంచదార-325గ్రా., దాల్చినచెక్క-రెండు గ్రా.కోడిగుడ్లు-నాలుగు, నూనె-235గ్రా. వాల్‌నట్లు-120గ్రా.క్యారెట్లు-250గ్రా, చీజ్ ఐసింగ్ కోసం చీజ్-200గ్రా, ఐసింగ్ షుగర్, గిలక్కొట్టిన క్రీం -100గ్రా చొప్పున, నిమ్మకాయ పొట్టు-కొద్దిగా

**తయారుచేసే విధానం:**

**కేక్ తయారీ:** వెడల్పాటి గిన్నెలో నూనె పంచదార, కోడిగుడ్ల సొన తీసుకుని నురగ వచ్చే దాకా బాగా గిలక్కొట్టాలి. ఇప్పుడు క్యారెట్ తప్ప మిగిలిన పదార్థాలన్నీ అందులో వేసి బాగా కలపాలి. చివరగా తురిమిన క్యారెట్ చేర్చాలి. ఈ మిశ్రమాన్ని టిష్యూ పరిచిన ఓవెన్ పాత్రలోకి తీసుకుని 170డిగ్రీల ఉష్ణోగ్రతలో అరగంట సేపు బేక్ చేయాలి. ఆ తరువాత బయటకు తీసి మరికాసేపు ఫ్రిజ్‌లో ఉంచి కేక్‌ముక్కల్లా కోస్తే చాలు. కమ్మని క్యారెట్ కేక్ సిద్ధం.

**ఐసింగ్ తయారీ:** పైన పేర్కొన్న పదార్థాలన్నింటినీ బాగా కలిపితే ఐసింగ్ తయారవుతుంది. ఈ మిశ్రమాన్ని కేక్‌పై పూతలా రాయాలి.

## పైనాపిల్ అప్‌సైడ్ కేక్




**కావలసినవి:** బ్రౌన్‌షుగర్(ముడి పంచదార)-పావు కప్పుమైదా- ఒకటిన్నర కప్పులు, బేకింగ్ పౌడర్-టీస్పూన్‌బేకింగ్‌సోడా- టీస్పూన్, తేనె-ముప్పావుకప్పుచీజ్-ముప్పావు కప్పు, పైనాపిల్‌జ్యూస్-పావు కప్పు వెనీలా ఎసెన్స్-టేబుల్ స్పూన్, నెయ్యి-ముప్పావు కప్పు నిమ్మరసం-2టేబుల్‌స్పూన్లు, ఆరెంజ్ తొక్కల తురుము-టీస్పూన్ పైనాపిల్ ముక్కలు-20

**తయారుచేసే విధానం:** ఓవెన్‌ను ముందుగానే 180 డిగ్రీల దగ్గర వేడిచేసి ఉంచుకోవాలి. కేకు టిన్నుకి నెయ్యి రాసి బ్రౌన్ షుగర్ చల్లాలి. ఓ గిన్నెలో మైదా, బేకింగ్ పౌడర్, బేకింగ్ సోడా, ఉప్పువేసి కలపాలి. మరో గిన్నెలో నెయ్యి, తేనె, చీజ్, పైనాపిల్ జ్యూస్, వెనీలాఎసెన్స్, నిమ్మరసం, ఆరెంజ్‌తొక్కల తురుము వేసి గిలకొట్టాలి. ఇప్పుడు ఈ మిశ్రమాన్ని మైదా మిశ్రమంలో వేసి బాగా కలపాలి. కేకు టిన్నులో అడుగున పైనాపిల్ ముక్కలు పేర్చాలి. దానిమీద జాగ్రత్తగా కేకు మిశ్రమాన్ని వేసి సుమారు 25 నుంచి 30 నిమిషాలు బేక్ చేయాలి. కేకు గోధుమరంగులోకి మారాక బయటకు తీసి అరగంట సేపు చల్లారనివ్వాలి. తరువాత జాగ్రత్తగా టిన్నును ప్లేటులోకి బోర్లించి ముక్కలుగా కోసి అందించాలి.

## బాదం కేక్‌కు కావలసినవి

**కావలసిన పదార్థాలు :** బాదం- ఒక కప్పు, మొక్కజొన్నపిండి-అరకప్పు మైదా-అరకప్పు, వంటసోడా-చెంచా, వెన్న-వంద గ్రా, పంచదార-పొడి కప్పున్నర, వెనిల్లా ఎసెన్సు-అరచెంచా, గుడ్లసొన-రెండు కప్పులు (ఆరుగుడ్లు), క్రీం-పావుకప్పు

**తయారుచేసే విధానం:** బాదంను ముందురోజు నానబెట్టి మర్నాడు మిక్సీలో వేసి మెత్తగా రుబ్బాలి. ఒక పాత్రకు కొద్దిగా వెన్నరాసి పైన రెండుచెంచాల మైదా చల్లి పక్కన పెట్టుకోవాలి. మొక్కజొన్న పిండిలో మిగిలిన మైదా, వంటసోడా కలిపి ఉంచుకోవాలి. బాదం ముద్దలో వెన్న వేసి బాగా కలియతిప్పాలి. వెన్న రాసి పక్కన పెట్టిన పాత్రలో వేసి బేక్ చేయాలి. అరగంట య్యాక బయటకు తీసి పంచదార పొడి చల్లితే బాదం కేక్‌సిద్ధ మయినట్టే.



## బనానా-కాఫీ కేక్

**కావలసిన పదార్థాలు :** అరటిపండ్లు - 2 గుండ్రంగా కట్ చేసుకోవాలి) బ్రౌన్ సుగర్-1 కప్పు, నూనె- అరకప్పు, మైదాపిండి- 1 కప్పు, బేకింగ్ పౌడర్, బేకింగ్ సోడా- 1 టేబుల్ స్పూన్ చొప్పున, పాలు-అరకప్పు, చాక్లెట్ చిప్స్-1 టేబుల్ స్పూన్

**తయారీ :** ముం దుగా అరటి పండు ముక్కలు, నూనె, బ్రౌన్ సుగర్ మిక్సీ బౌల్‌లో వేసుకుని మిక్సీ పట్టుకోవాలి.అనంతరం ఆ మిశ్రమంలో మైదాపిండి, బేకింగ్ పౌడర్, బేకింగ్ సోడా వేసుకోవాలి. ఇందులో కొద్దికొద్దిగా పాలు పోసు కుంటూ క్రీమ్‌లా బాగా కలుపుకోవాలి. తర్వాత నచ్చిన షేప్‌లో ఉండే బేకింగ్ బౌల్ తీసుకుని.. దానిలోపల నూనె పూయాలి.

5. ఈ మిశ్రమాన్ని బౌల్‌లో మేసుకుని.. చాక్లెట్ చిప్స్ జల్లుకుని.. ఓవెన్‌లో బేక్ చేసుకోవాలి. కాస్త చల్లారిన తర్వాత నచ్చి విధంగా గార్నిష్ చేసుకుని.. సర్వ్ చేసుకోవాలి.



# ముగ్గులకు ఆహ్వానం



ముగ్గుల సీజన్ వచ్చేసింది. న్యూఇయర్, సంక్రాంతి పండుగలకు ముగ్గులతో స్వాగతం పలికేందుకు మహిళలు సిద్ధపడు తున్నారు. ఈ సందర్భంగా వార్త 'చెలి' కూడా మీ ముగ్గులను ఆహ్వానిస్తోంది...

**సూచనలు**

- ☛ మీరు పంపే ముగ్గులను ఎ4 పేజీలోనే పంపాలి.
- ☛ పేపర్‌కు ఒకసైడు మాత్రమే మీ ముగ్గులు ఉండాలి.
- ☛ ముగ్గులు ఎన్ని చుక్కలో స్పష్టంగా రాయాలి. ముగ్గుల కలర్ క్వాలిటీ కూడా బాగా వుండాలి.
- ☛ ముగ్గులతో పాటు మీ పాస్‌ఫొటోలను పంపాలి.
- ☛ మీ అడ్రసును స్పష్టంగా రాయాలి.
- ☛ ఈమెయిల్‌లో ముగ్గులను పంపేవారు దయచేసి ఇంటర్నెట్ ముగ్గులనుకాపీచేసి పంపితే వాటిని ప్రచురించం.
- ☛ కొత్త ముగ్గులకు ప్రాధాన్యత ఇవ్వబడును.
- ☛ గత సంవత్సరం పంపిన ముగ్గులను మళ్లీ పంపవద్దు.

**మా చిరునామా:**
**ఎడిటర్, వార్త (చెలిడెస్క్), 396, డిబిఆర్ మిల్స్‌రోడ్, లోయర్‌ట్యాంక్‌బండ్, హైదరాబాద్- 500080.**
**మెయిల్ : cheli@vaartha.com**

# ఒకే ఇన్నింగ్స్‌లో విజయం సాధించిన ఉమన్ ఇండియా



## ఇంగ్లండ్‌పై 347 పరుగుల భారీ తేడాతో విక్టరీ

**న్యూఢిల్లీ:** మహిళల క్రికెట్‌లో టీమిండియా తన పట్టుకొనసాగిస్తోంది. 17 ఏళ్లగా ఓటమిలేని జట్టుగా కొనసాగుతోంది. ఇంగ్లండ్‌జట్టుపై సొంతగడ్డపై జరిగిన ఏకైక టెస్ట్‌లోకూడా భారీ విజయం సాధించింది. ముంబై వేదికగా శనివారం ముగిసిన ఈ మ్యాచ్‌లో సమిష్టిగా చెలరేగిన టీమిండియా 347 పరుగుల భారీ తేడాతో గెలిచింది. మహిళల క్రికెట్ చరిత్రలోనే భారీ పరుగుల తేడాతో గెలిచిన జట్టుగా భారత్ నిలిచింది. ఈ విజయాన్ని భారత్ ఆటగాళ్లు వినూత్న రీతిలోసంబరాలు చేసుకున్నారు.

ట్రోఫీతో ఫోటోలు దిగే సమయంలో విభిన్నంగా సెల్ఫీలు తీసుకుని ట్రెండింగ్‌లోనిలిచారు. జెమీమా రోడ్రిగ్స్ నేలపై పడుకుని సెల్ఫీ తీయడం సోషల్‌మీడియాలో వైరల్ అయింది. ఏకైక మ్యాచ్ విజయానంతరం ట్రోఫీ అందుకుని నేరుగా జట్టులోకి కొత్తగా వచ్చిన అరంగేట్ర ప్లేయర్‌కు అందించింది. 2007 టి20 ప్రపంచకప్ విజయానంతరం టైటిల్ అందుకున్న అప్పటి కెప్టెన్ మహేంద్రసింగ్‌ధోనీ తీసుకెళ్లినేరుగా యువ ఆటగాళ్లకు ఇచ్చాడు.

అప్పటినుంచి ప్రతి కెప్టెన్ టైటిల్ తీసుకెళ్లి టీమ్‌లోనియువ ఆటగాళ్లకు అందిస్తోన్నారు. 479 పరుగుల లక్ష్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఇంగ్లండ్ జట్టును దీప్తిశర్మ 32/4, పూజావస్త్రాకర్ 23/3, రాజేశ్వరి గైక్వాడ్ 20/3 వికెట్లు తీయడంతో 131 పరుగులకే కుప్పకూలింది. ఒక్కసెషన్‌లోనే ఇంగ్లండ్ ఆలౌట్ కావడం గమనార్హం. ఒకే ఒక్క సెక్షన్‌లోప్రత్యర్థిని ఆలౌట్‌చేసిన జట్టుగా భారత్ రికార్డు సాధించింది. ఇంగ్లండ్ బ్యాటర్లలో చార్లీడీన్ 33 బంతుల్లో 3 ఫోర్లతో 20 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచింది. మొదట బానయటింగ్‌చేసిన హర్మన్‌సేన తొలి ఇన్నింగ్స్‌లోనే 428 పరుగుల భారీస్కోరు చేసింది. అరంగేట్రప్లేయర్ సతీశ్‌శుభా 69, జెమీమా రోడ్రిగ్స్ 68, యస్తికా భాటియా 66చ, దీప్తిశ్మ 67 అర్థసెంచరీలతో చెలరేగిపోయారు.




# సన్‌రైజర్స్ జట్టులోకి రోహిత్‌శర్మ?

**ముంబయి:** ఐపిఎల్ 2024 సీజన్‌నేపథ్యంలోకెప్టెన్‌ను మారుస్తూ ముంబై ఇండియన్స్ తీసుకున్న నిర్ణయం తీవ్ర చర్చనీయాంవం అయింది. రోహిత్‌శర్మను తప్పించి పాండ్యాను కొతనతకెప్టెన్‌గా ముంబయి ఇండియన్స్‌నుప్రకటించడంతో రోహిత్‌ఫ్యాన్స్ సుమారు నాలుగు లక్షలమందివరకూ ముంబయి ఇండియన్స్ సోషల్‌మీడియా హ్యాండిల్‌ను అన్‌ఫాలోచేసారు. కొందరయితే జట్టు జెర్సీ, క్యాప్‌లను తగులబెడుతున్నారు. రోహిత్‌శర్మ ముంబయి జట్టునుంచి తప్పుకోవాలని డిమాండ్‌చేస్తున్నారు. తెలుగు రాష్ట్రాల అభిమానులు కొతనతప్రతిపాదనను తెరపైకి తెచ్చారు. రోహిత్ ముంబయి జట్టును వీడి సన్‌రైజర్స్ హైదరాబాద్‌లోకి వచ్చేయాలని కోరుతున్నారు.

ఆరంభంలో రోహిత్ హైదరాబాద్ జట్టు డెక్కన్ ఛార్జర్స్‌తోనే ఆడాడని, 2009లో టైటిల్ గెలవడంలోకూడా రోహిత్‌కీలకపాత్రపోషించాడనిగుర్తుచేస్తున్నారు. ప్రస్తుతం ఆరెంజ్ ఆర్మీకి కెప్టెన్ అవసరం ఉందని, రోహిత్ జట్టులోకి వస్తే తిరుగుండదని పోస్టులు వెల్లువెత్తిస్తున్నారు. సన్‌రైజర్స్‌మేనేజ్‌మెంట్‌కూడా రోహిత్‌తో సంప్రదింపులు జరపాలనికోరుతున్నారు. సన్‌రైజర్స్‌ను రోహిత్ అంగీకరిస్తాడా అంటే అవునని చెప్పలేం. రోహిత్‌ను సంప్రదించాకేహార్ధిక్‌కు కెప్టెన్సీ ఇచ్చినట్లు ముంబయి మేనేజ్‌మెంట్ తెలిపింది. పాండ్యా ట్రేడింగ్‌దగ్గర్నుంచి కెప్టెన్‌గాప్రకటించేవరకూ ప్రతి విషయం రోహిత్‌కు తెలుసునని ఆతడితో మాట్లాడామని చెపుతోంది. అందువల్ల ముంబయి జట్టును వీడి సన్‌రైజర్స్‌కు రోహిత్ ప్రాధాన్యత ఇస్తాడనికూడా భావించలేమని కొందరు రోహిత్ ఫ్యాన్స్ పేర్కొంటున్నారు. తన చివరిమ్యాచ్ ముంబయి ఇండియన్స్‌తోనే ఆడతానని కూడా రోహిత్ గతంలో చెప్పాడు. అవసరమైతే ఐపిఎల్‌నుంచి తప్పుకుంటాడేమోకానీ ఫ్రాంచైజీ మారడని రోహిత్ వీరాభిమానులు నెట్టింట కామెంట్లు హోరెత్తించారు.

# ఆసీస్ తొలిటెస్ట్ మ్యాచ్‌లోనే బాబర్ ఘోర వైఫల్యం



**పెర్త్:** ఆస్ట్రేలియాతో తొలిటెస్టు సందర్భంగా పాకిస్థాన్ జట్టు మాజీ కెప్టెన్ బాబర్ ఆజమ్ విఫలం అయ్యాడు. స్థాయికి తగినట్లు రాణించలేక విమర్శలు ఎదుర్కొంటున్నాడుఏ. భారత్ వేదికగా వన్డే ప్రపంచకప్ 2023లో పాక్ ఘోర ఓటమి నేపథ్యంలో బాబర్ కెప్టెన్సీనుంచి తప్పుకున్న సంగతి తెలిసిందే. మూడు ఫార్మాట్లలోను కెప్టెన్‌గా నిష్క్రమించాడు. ఆతడి స్థానంలో టెస్టుకెప్టెన్‌గా షాన్ మసూద్, టి20 నాయకుడుగా షాహీన్‌ఆఫ్రిదిలు బాధ్యతలు చేపట్టారు. ఈ నరకమంలో కెప్టెన్ మార్పు తర్వాత పాక్‌జట్టు తొలిసారి ఆసీస్ పర్యటనకువెళ్లింది. తొలిమానయచ్‌లో ఆసీస్ 113.2 ఓవర్లలో 487 పరుగులకు ఆలౌట్ అయింది. ఓవర్‌నైట్ స్కోరు 346/5తో ఇన్నింగ్స‌ కొనసాగించిన ఆసీస్ 141 పరుగులు జోడించి మిగిలిన ఐదు వికెట్లునష్టపోయింది. ఈక్రమంలో శనివారం మూడోరోజు ఆటసందర్భంగా ఐదోస్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన బాబర్ 54 బంతులతో 21పరుగులుమాత్రమే చేసి ఔట్ అయ్యాడు. మిచెల్ మార్ష్ బౌలింగ్‌లో అలెక్స్ కానయరీకి క్యాచ్ ఇచ్చి పెవిలియన్‌చేరాడు. ఈనేఉపతనయంలో ఆతడి బ్యాటింగ్ తీరుపై మరోసారి విమర్శలు వస్తున్నాయి. ఆసీస్ పాక్ మ్యాచ్‌కు కామెంట్రీ ఇస్తున్న పాక్ దిగ్గజ పేసర్ వసీం అక్రమ్ సైతం బాబర్‌ప్రదర్శనపై పెదవి విరిచాడు. ఇందుకు సంబంధించిన వీడియో ఇపుడు వైరల్ అవుతోంది.

## వన్డేవరల్డ్‌కప్‌కు ముందే కెప్టెన్సీ మార్పుపై రోహిత్ లీక్

**ముంబయి:** రోహిత్‌శర్మను కెప్టెన్‌గా మారుస్తారన్న అంశానినన ప్రపంచకప్‌కుముందే రోహిత్ శర్మ చెప్పాడు. వన్డే ప్రపంచకప్‌కు ముందే రోహిత్‌శర్మకు కెప్టెన్సీ మార్పుపై ముంబయి ఇండియన్స్ చెప్పేసిందని తెలుస్తోంది. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఫ్రాంచైజీ రోహిత్‌శర్మకు కెప్టెన్సీ మార్పు వెల్లడించిందని తెలుస్తోంది. దీనితో పాండ్యా సారథ్యంలో ఆడేందుకు రోహిత్‌కూడా అంగీకరించినట్లు తెలుస్తోంది. ముంబయి ఇండియన్స్ జట్టు తమ జట్టు మాజీ ప్లేయర్ హార్ధిక్ పాండ్యాను దక్కించుకోవాలనిభావించాకా ఆతడిని సంప్రదించింది. తనకు జట్టు పగ్గాలు ఇస్తేనే వస్తానన్న కండిషన్ పెట్టాడని సమాచారం. ముంబయి ఇండియన్స్ ఆతడిని కొనుగోలుచేసిన దానికంటే రెట్టింపు మొత్తం డిమాండ్‌చేసిందని, అయినా సిద్ధంఅయి ముంబయి మేనేజ్‌మెంట్ ఆమొత్తంటైటాన్స్‌కు ఇచ్చేందుకు ఒప్పుకుందని తెలుస్తోంది. అలాగే రోహిత్‌నుద్దేశించి ముంబయి ఇండియన్స్‌కూడా పోస్టుపెట్టింది. 2013లో జట్టుకెప్టెన్‌గా వచ్చావు. నువ్వు అప్పుడు ఒక్కటేఅడిగావు. మాపైనమ్మకం ఉంచండి అని నువ్వుమాకు చెప్పావు.నీ కెప్టెన్సీలో ఐదు ఐపిఎల్‌ట్రోఫీలు, ఒక ఛాంపియన్‌ట్రోఫీని అందించాడు. ధన్యవాదాలు కెప్టెన్ రోహిత్‌శర్మ అని ట్వీట్‌చేసింది.

# పాకిస్థాన్‌లోనే ఛాంపియన్స్ ట్రోఫీ




**న్యూఢిల్లీ:** ఆసియాకప్ 2023 నిర్వహణకు సంబంధించి భారత్‌పాక్‌లమధ్య చాలా వివాదాలే నడిచాయి. బిసిసిఐ టీమిండియాను పాక్‌కు పంపించేందుకు నిరాకరించింది. తర్వాతకొన్ని మ్యాచ్‌లు మాత్రమే పాకిస్థాన్‌లోజరిగాయి. ఇపుడు ఛాంపియన్స్‌న్స్‌ట్రోఫీ 2025పైనా నీలినీడలు కమ్ముకున్నాయి. ఎందుకంటే పాకిస్థాన్‌లోనే ఛాంపియన్స్ ట్రోఫీ జరగాల్సి ఉంది. దీనికోసం టీమిండియా పాకిస్థాన్‌కువెళుతుందా లేక గతంలో మాదిరిగానే మ్యాచ్‌లు రెండు వేదికలుగా జరుగుతాయా అన్న సందేహాలు పెరిగాయి. అయితే ఐసిసి పాకిస్థాన్ మధ్య ఒప్పందాలు జరిగాయి. ఆతిథ్యంపై పాకిస్థాన్‌క్రికెట్‌బోర్డు ప్రకటన చేసింది. దుబాయిలోని ఐసిసి ప్రధాన కార్యాలయంలో బోర్డుఛైర్మన్ జకా అష్రఫ్, ఐసిసి జనరల్ కౌన్సెల్ జోనాథన్ హాల్‌మధ్య హోస్టింగఖ్ హకునకల ఒప్పందంపైసంతకంచేసినట్లు పీసీబీ వెల్లడించింది. దీనితో ఇపుడు పాకిస్థాన్‌లోనే ఛాంపియన్స్‌ట్రోఫీ జరుగుతుందని నిర్ధారణ అయింది. అయితే టీమిండియా పాల్గొనడంపై బిసిసిఐ మల్లీకసరత్తులుచేసి స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది.




# వన్డేసిరీస్‌కు సంజూశాంసన్ ఎంట్రీ

**జోహన్స్‌బర్గ్:** దక్షిణాఫ్రికాతో జరిగే మూడు వన్డేల సిరీస్‌కు సంజూ శాంసన్ బరిలోకి దిగుతున్నాడు. ఆదివారం మధ్యాహ్నం జరిగే ఈ మానయచ్‌లో భారత ఓపెనర్లుగా రుతురాజ్ గైక్వాడ్ సంజూశాంసన్‌లు బరిలోకి దిగుతారని అంచనా. ఫస్ట్‌డౌన్‌లో తెలుగుతేజం తిలక్‌వర్మ, నాలుగో స్థానంలోశ్రేయస్ అయ్యర్ బ్యాటింగ్‌కు వస్తారు. చాలా రోజుల తర్వాత టీమిండియా పిలువు అందుకున్న వెటరన్ వికెట్‌కీపర్ సంజూశాంసన్ ఈసిరీస్‌తో మళ్లీ అంతర్జాతీయ క్రికెట్‌లోకి రీఎంట్రీ ఇస్తున్నాడు. సంజూతోపాటు యుజ్వేంద్రచాహల్, వాషింగ్టన్ సుందర్, అక్షర్‌పటేల్‌లు వన్డేసిరీస్‌కు ఎంపికయ్యారు. దక్షిణాఫ్రికా పర్యటనలో టి20 సిరీస్‌ను 1-1తో సమం చేసిన టీమిండియా వన్డే ఫార్మాట్‌కు సిద్ధం అవుతోంది. కొంతమంది ఆటగాళ్లకు రెస్ట్ ఇచ్చారు. సూర్యకుమార్‌యాదవ్, ఇషాన్‌కిషన్, శుభ్‌మన్‌గిల్‌తోపాటు రవిబిష్ణోయ్, జితేశ్‌శర్మలకు వన్డేసిరీస్‌నుంచి విశ్రాంతినిచ్చారు. దీనితో టీమ్‌ను కెఎల్‌రాహుల్ నడిపిస్తున్నాడు. హెడ్‌కోచ్ రాహుల్‌ద్రవిడ్‌కూడా ఈ సిరీస్‌కు దూరంగా ఉంటాడు. విక్రమ్‌నాథోడ్‌పర్యవేక్షణలో రాహుల్‌సేన ఈ వనేనడ సిరీస్ ఆడే అవకాశాలున్నాయి. జట్టులోకొత్త ఆటగాళ్లు ఉన్ననేపథ్యంలో తుదిజట్టుపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఇక టీమ్‌లో ఐదో ప్లేస్‌లో వికెట్‌కీపర్‌కమ్ కెప్టెన్ రాహుల్ ఉంటాడు. ఆరోస్థానంలో నయా హిట్టర్ రింకూసింగ్, స్పిన్ ఆల్‌రౌండర్‌గా అక్షర్‌పటేల్, స్పెషలిస్టు స్పిన్నర్లుగా కుల్దీప్‌యాదవ్ బరిలోకి వస్తున్నారు. యుజ్వేంద్రచాహల్‌ను ఆడించాలనుకుంటే కుల్దీప్ యాదవ్‌ను పకనకనపెట్టాల్సి ఉంటుంది. కానీచివరి టి20లో కుల్దీప్‌యాదవ్ ఐదు వికెట్లతో సత్తా చాటాడు. పేసర్లుగా ముకేశ్‌కుమార్, ఆవేశ్‌ఖాన్, అర్ష్‌దీప్‌సింగ్ ఆడతారు. తన తండ్రి అనారోగ్యం కారణంగా దీపక్‌చాహర్ ఈ సిరీస్‌నుంచి తప్పుకున్నాడు. ఇక భారత్ వన్డేజట్టులో రుతురాజ్ గైక్వాడ్, సాయి సుదర్శన్, తిలక్‌వర్మ, రజత్ పటీదార్, రింకూసింగ్, శ్రేయస్ అయ్యర్, కెఎల్‌రాహుల్, సంజూశాంసన్, అక్షర్‌పటేల్, వాషింగ్టన్‌సుందర్, కుల్దీప్‌యాదవ్, యుజ్వేంద్రచాహల్, ముకేష్‌కుమార్, ఆవేశ్‌ఖాన్, అర్ష్‌దీప్‌సింగ్ ఆకాశ్‌దీప్ తదితరులున్నారు. కొత్తకోచింగ్ స్టాఫ్‌గా సితాన్షుకోటక్, బౌలింగ్‌కోచ్ రాజీబ్‌దత్తా, పీల్డింగ్‌కోచ్ అజయ్‌రాత్రాలతోకూడిన ఇండియా ఏ కేటగిరీ కోచింగ్ స్టాఫ్ వన్డేసిరీస్‌కు అందుబాటులోకి వస్తోంది.

# కళతగ్గిన బులియన్ మార్కెట్


**ముంబై, డిసెంబరు 16:** ఈ వారం బంగారం ధరలు భారీగా తగ్గాయి. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర శనివారం రూ.450 తగ్గింది. ఈ క్రమంలో దేశంలోని ప్రధాన నగరంలో రిటైల్ విక్రయ ధరలను పరిశీలిస్తే, చెన్నైలో రూ.57,900, ముంబైలో రూ.57,300, ఢిల్లీలో రూ.57,450, కోల్‌కతాలో రూ.57,300, బెంగళూరులో రూ.57,300, కేరళలో రూ.57,300, పుణెలో రూ.57,300, వడోదరలో రూ.57,350, జైపూర్‌లో రూ.57,450, లక్నోలో రూ.57,450, కోయంబత్తూరులో రూ.57,900, నాసిక్‌లో రూ.57,330, మైసూరులో రూ.57,300, బళ్లారిలో రూ.57,300, గురుగావ్‌లో రూ.57,450, నోయిడాలో రూ.57,450గా కొనసాగుతున్నాయి. ఇదే క్రమంలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరపై రూ.490 దిగివచ్చింది. దీంతో చెన్నైలో రూ.63,160, ముంబైలో రూ.62,510, ఢిల్లీలో రూ.62,660, కోల్‌కతాలో రూ.62,510, బెంగళూరులో రూ.62,510, కేరళలోరూ.62,510, పుణెలో రూ.62,510, వడోదరలో రూ.62,560, జైపూర్‌లో రూ.62,660, లక్నోలో రూ.62,660, కోయంబత్తూరులో



రూ.63,160, నాసిక్‌లో రూ.62,540, మైసూరులో రూ.62,510, బళ్లారిలో రూ.62,510, గురుగావ్‌లో రూ.62,660, నోయిడాలో రూ.62,660 వద్ద ఉన్నాయి. అదేవిధంగా తెలుగు రాష్ట్రాల్లోని విజయవాడ, విశాఖపట్నం, హైదరాబాద్‌లలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.57,300, 24 క్యారెట్ల బంగారం ధర 62,510 రూపాయలుగా కొనసాగుతున్నాయి.

# రతన్ టాటాకు బెదిరింపు కాల్స్!

**ముంబై, డిసెంబరు 16:** ఈ మధ్యకాలంలో ప్రముఖ వ్యాపార వేత్తలకు బెదిరింపులు వస్తున్నాయి. గతంలో రిలయన్స్ అధినేత ముఖేష్ అంబానీకి కూడా బెదిరింపు మెయిల్స్ వచ్చాయి. అయితే ముంబై వేదికగా మరోసారి ఇలాంటి బెదిరింపులు కలకలం రేపుతున్నాయి. దిగ్గజ పారిశ్రామికవేత్త రతన్ టాటా ప్రాణానికి ముప్పు ఉందని కాల్స్ వచ్చిన విషయం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ఇటీవల ముంబై పోలీసు కంట్రోల్ రూమ్‌కు గుర్తు తెలియని వ్యక్తి నుంచి కాల్ వచ్చినట్లు తెలుస్తోంది. కాల్ చేసిన వ్యక్తి రతన్ టాటా ప్రాణాలకు ముప్పు ఉందని చెప్పినట్లు పోలీసులు తెలిపారు. అలాగే ఆయనకు భద్రత పెంచాలని లేకుంటే సైరస్ మిస్త్రీలాగే అవుతుందని చెప్పడం పలు అనుమానాలకు దారితీస్తోంది. సైరస్ మిస్త్రీ టాటా సన్స్‌కు మాజీ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించారు. గత యేడాది అహ్మదాబాద్ నుంచి ముంబై వస్తుండగా రోడ్డు ప్రమాదానికి గురై మరణించారు. ఈ వారం ప్రారంభంలో ఈ ఘటన చోటు చేసుకుంటే, మూడు రోజుల ఆలస్యంగా వెలుగులోకి వచ్చినట్లు తెలిపారు ముంబై పోలీసులు. దీంతో పోలీసు ఉన్నతాధికారులు అప్రమత్తమయ్యారు.



వెంటనే రతన్ టాటా భద్రతను పెంచేందుకు చర్యలు ప్రారంభించారు. ఆయన ఇంటి పరిసరాల్లో విస్తృతంగా తనిఖీలు చేపడుతున్నారు. రతన్ టాటాకు ప్రాణ హాని ఉందని పోలీసులకు వచ్చిన కాల్‌ని ట్రేస్ చేశారు క్రైం బ్రాంచ్ పోలీసులు. అయితే ఈ కాల్ కర్ణాటక నుంచి వచ్చినట్లు తెలిసింది. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు ఫోన్ చేసిన వ్యక్తిని పట్టుకుని ముంబైకి తీసుకొచ్చారు. అతనిని విచారించగా పుణెకు చెందిన వాడిగా గుర్తించారు. నిందితుడు మానసిక సమస్యతో బాధపడుతున్నట్లు తెలుసుకున్నారు.

# వాణిజ్యం

## భారీగా పెరిగిన విదేశీ కరెన్సీ నిల్వలు

**ముంబై, డిసెంబరు 16:** భారత విదేశీ నిల్వలు భారీగా పెరిగాయని భారతీయ రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) వెల్లడించింది. ఆర్‌బిఐ విడుదల చేసిన డేటా ప్రకారం, ఈ నెల 8వ తేదీ నాటికి విదేశీ నిల్వలు 2.816 బిలియన్ డాలర్లు పెరిగి 606.859 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయని పేర్కొంది. గడచిన యేడాది నుంచి అంతర్జాతీయ పరిణామాల కారణంగా భారత కరెన్సీ రూపాయిపై ఒత్తిళ్లు పెరగడంతో విదేశీ నిల్వలు క్షీణించాయి. అనంతర పరిణామాల్లో ఈ నెల మొదటి వారానికి విదేశీకరెన్సీ ఆస్తులు 3బిలియన్ డాలర్లు పెరిగి 536.699 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయని ఆర్‌బిఐ వెల్లడించింది. యూరో, యెన్, పౌండ్ వంటి ఇండెక్స్‌లలో ఒడుదుడుకుల కారణంగా భారత విదేశీ కరెన్సీ ఆస్తులపై ప్రభావం కనిపించిందని ఆర్‌బిఐ వివరించింది. కాగా 2021 అక్టోబర్‌లో విదేశీ కరెన్సీ నిల్వలు ఆల్‌టైమ్‌గరిష్టం 645బిలియన్ డాలర్లుగా నమోదైన విషయం విదితమే.



# ఆపిల్ యూజర్లకు కేంద్రం అలర్ట్!

**న్యూఢిల్లీ, డిసెంబరు 16:** ఇటీవల శాంసంగ్ స్మార్ట్‌ఫోన్ వినియోగదారులకు కేంద్రం అలర్ట్ జారీచేసిన విషయం విదితమే. తాజాగా ఆపిల్ ఉత్పత్తులకు కూడా ఇదే తరహాలో హై-రిస్క్ అలర్ట్ ఇచ్చింది. ఈ కంపెనీకి చెందిన పలు ఉత్పత్తుల్లో



సెక్యూరిటీ లోపం ఉన్నట్లు గుర్తించామని కేంద్ర ప్రభుత్వ సైబర్ సెక్యూరిటీ ఏజెన్సీ, కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ ఆఫ్ ఇండియా వెల్లడించింది. దీనివల్ల యూజర్ల వ్యక్తిగతడేటాను హ్యాకర్లు దొంగలించే ప్రమాదం ఉందని హెచ్చరించింది. యూజర్లు వెంట నే తమ ఉత్పత్తులను లేటెస్ట్ సెక్యూరిటీ అప్‌డేట్ చేసుకోవాలని సూచించింది. ఐఫోన్, ఆపిల్ వాచ్, మ్యాక్ బుక్, ఐపాడ్, ఆపిల్ టివి ఆపరేటింగ్ సిస్టమ్‌లతో పాటు సఫారీ బ్రౌజర్‌లో ఈ భద్రతా పరమైన లోపాలను గుర్తించినట్లు సెర్ట్-ఇన్ తన అడ్వైజరీలో వెల్లడించింది. 'ఆపిల్ ఉత్పత్తుల్లో పలు సెక్యూరిటీ లోపాలు బయటపడ్డాయి. దీనివల్ల హ్యాకర్లు ఆపిల్ ఉత్పత్తుల్లోని భద్రతా పరిమితులను అధిగమించి యూజర్ల వ్యక్తిగత సమాచారాన్ని తస్కరించే ప్రమాదం ఉంది' అని తెలిపింది. ఈలోపాలను హ్యాకర్లు గుర్తించి చొరబడితే వారు సెక్యూరిటీ పరిమి తులను బైపాస్ చేయగలరని, ఏకపక్షంగా కోడ్‌ను ఎగ్జిక్యూట్ చేసి సున్నితమైన సమాచారాన్ని దొంగలించగలరని సెర్ట్-ఇన్ పేర్కొంది. ఐఒఎస్, ఐప్యాడ్‌ఒఎస్ 17.2కంటే ముందు వెర్షన్లు, ఐఒఎస్, ఐప్యాడ్ ఒఎస్ 16. 7.3 కంటే ముందు వెర్షన్లు, మ్యాక్ ఒఎస్ సొనోమా 14.2, వెంట్యురా 13. 6.3, మానిటరీ 12. 7.2, ఆపిల్ టివి ఒఎస్ 17.2. ఆపిల్ వాచ్ ఒఎస్ 10.2, సఫారీ 17.2కంటే ముందు వెర్షన్లలో ఈ లోపాలను గుర్తించినట్లు సెర్ట్-ఇన్ వెల్లడించింది. కాగా ఆపిల్ ఉత్పత్తులకు కేంద్రం గతంలోనూ పలు మార్లు ఇలాంటి అలర్ట్‌లు జారీ చేసింది. ఇక రెండురోజుల క్రితం శాంసంగ్ స్మార్ట్‌ఫోన్ యూజర్లకు కూడా కేంద్రం హెచ్చరికలు జారీ చేసిన విషయం విదితమే. ఆండ్రాయిడ్ 11, 12, 13, 14 ఒఎస్‌తో పనిచేసేశాంసంగ్ ఫోన్లలో భద్రతాపరమైన లోపం ఉందని, దీనివల్ల వ్యక్తులకు తెలియకుండానే వ్యక్తిగత డేటాను హ్యాకర్లు దొంగిలించే ప్రమాదం ఉందని పేర్కొంది. కాబట్టియూజర్లు ఫోన్ సెట్టింగ్స్‌లోని అబౌట్ డివైజ్‌లోకి వెళ్లి లేటెస్ట్ సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ చేసుకోవాలని యూజర్లకు సెర్ట్-ఇన్ సూచించింది.

# మొబైల్ తయారీ రంగంలో 12 లక్షల కొలువులు..

**న్యూఢిల్లీ, డిసెంబరు 16:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మొబైల్ తయారీ రంగం 50 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని కేంద్ర ఐటి శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. ఈ రంగంలో మొత్తం ఎగుమతులు 15 బిలియన్ డాలర్లకు చేరుకుంటాయని కేంద్రమంత్రి తెలిపారు. ఇక దేశంలో మొత్తం ఎగుమతులు లక్ష కోట్ల డాలర్లకు చేరుకోనున్నాయని అశ్విని వైష్ణవ్ చెప్పుకొచ్చారు. మొబైల్ తయారీ రంగంలో రానున్న రోజుల్లో 12 లక్షల ఉద్యోగాలు రానున్నాయని మంత్రి తెలిపారు.



మీడియాతో మాట్లాడిన అశ్విని వైష్ణవ్, భారతదేశం నుంచి ఎగుమతి అవుతున్న కేటగిరీల్లో మొబైల్ ఫోన్స్ నాల్గవ అతిపెద్ద ఎగుమతి కేటగిరీగా ఉంది. వచ్చే యేడాది లేదా రెండేళ్లలో మొబైల్ ఫోన్, ఎలక్ట్రానిక్స్ ఎగుమతులు మొదటి 2 లేదా 3వ స్థానానికి చేరుకోనున్నట్లు మంత్రి తెలిపారు. ప్రస్తుతం దేశంలో ప్రాసెస్ చేసిన పెట్రోలియం, వజ్రాలు, ఇనుము, ఉక్కు, ఫార్మాస్యూటికల్స్ టాప్5 జాబితాలో ఉన్నాయి. భారతదేశం అక్టోబరు 2022 నుంచి స్మార్ట్‌ఫోన్ ఎగుమతుల్లో ఒక బిలియన్ డాలర్లకు పెరిగింది. 2023-24 ఆర్థిక సంవత్సరానికిగానూ మొదటి 6 నెలల్లో, స్మార్ట్‌ఫోన్ ఎగుమతుల్లో 6.53 బిలియన్ డాలర్లకు పెరిగింది. ఇక 2022-23లో మొత్తం 10.95 బిలియన్ల ఎగుమతులు జరిగాయి. స్మార్ట్‌ఫోన్ ఎగుమతుల్లో గణనీయమైన పెరుగుదలకు ఆపిల్ ఇండియా కీలక పాత్ర పోషించింది. మొత్తం స్మార్ట్‌ఫోన్ ఎగుమతుల్లో ఆపిల్ 62శాతంగా నమోదయ్యాయి. స్మార్ట్‌ఫోన్ ఎగుమతుల్లో భారతదేశం వేగవంతమైన వృద్ధి సాధించిందని అశ్విని వైష్ణవ్ చెప్పుకొచ్చారు. ప్రభుత్వం చేపట్టిన మేక్ ఇన్ ఇండియా కార్యక్రమం విజయవంతమైందని ఆయన అన్నారు. భారతదేశం మొత్తం ఎగుమతుల్లో 2023 యేడాదికిగాను 775.5 బిలియన్ డాలర్లుగా ఉందని, వీటిలో సరుకుల ఎగుమతులు 450.4 బిలియన్ డాలర్లు కాగా, సేవల ద్వారా 325.4 బిలియన్ డాలర్లుగా నమోదైనట్లు కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు.

# చరిత్ర సృష్టించిన అదానీ కంపెనీ..

**ముంబై, డిసెంబరు 16:** హిండెన్ బెర్గ్ నివేదిక వల్ల ఈ యేడాది ప్రారంభంలో తీవ్ర ఒడుదుడుకులు ఎదుర్కొన్న అదానీ గ్రూప్, తర్వాత మెల్ల మెల్లగా పుంజుకుంది. భారీ మొత్తంలో ఇన్వెస్ట్‌మెంట్‌ను సమీకరించిన తర్వాత టాప్ స్థానాన్ని తిరిగి దక్కించుకుంది. వాటిలో అదానీ ఎంటర్‌ప్రైజెస్ మాత్రం రాకెట్ వేగంతో దూసుకు పోతోంది. అదానీ గ్రూప్ ఫ్లాగ్‌షిప్ కంపెనీ అదానీ ఎంటర్‌ప్రైజెస్ ఓ ఘనత సాధించింది. 2018-2023కి గాను మోతీలాల్ ఓస్వాల్ రూపొందించిన టాప్ 10 వెల్త్ సృష్టికర్తలలో అసాధారణమైన ఫీట్ నెలకొల్పింది. గౌతమ్ అదానీ నేతృత్వంలోని ఈ సంస్థ వరుసగా రెండోసారి ఉత్తమ ఆల్‌రౌండ్ సంపద సృష్టికర్తగా పేరు గాంచింది. అతిపెద్ద వేగవంతమైన, స్థిరమైన ప్రమాణాల ఆధారంగా మోతీలాల్ ఓస్వాల్ ఈ ర్యాంకులను ఇచ్చింది. స్కోర్‌లు టై అయిన చోట స్టాక్ ధర కాగ్ర్ ద్వారా ఆల్ రౌండ్ ర్యాంకును నిర్ణయించింది. ఈ మేరకు తన 28వ వార్షిక సంపద సృష్టి అధ్యయనానికి సంబంధించిన వివరాలను విడుదల చేసింది. స్టాక్ ధర కనీస బెంచ్ మార్క్‌ను అధిగమించిన కంపెనీలను మోతీలాల్ ఓస్వాల్ పరిగణలోనికి తీసుకుంది. ఆయా సంస్థలు సృష్టించిన సంపద ఆధారంగా అవరోహణ క్రమంలో టాప్ 100 కంపెనీలకు ర్యాంకు ఇచ్చింది. ఈ క్రమంలో వాటి వేగాన్ని కూడా లెక్కలోకి తీసుకుంది. ఈ జాబితాలో



రిలయన్స్ ఇండస్ట్రీస్ వరుసగా ఐదవసారి అతిపెద్ద సంపద సృష్టికర్తగా అవతరించింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.